ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, జూలై 31, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము IV, నంబరు 6

విరోధినామ సంవత్సర శ్రావణ శు. 10.

**FRIDAY, THE 31st JULY, 2009**

**NINTH SESSION, VOLUME IV, NO.6**

**9 SRAVAN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి |
| | | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## శుక్ర వారం, జూలై 31, 2009

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :
   విషయము : వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. సభా సముక్షంలో ఉంచిన పత్రములు :

5. ప్రత్యేక ప్రస్తావన :

6. అర్జీల సమర్పణ :

7. 2009-2010 సంవత్సరము వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు) :


*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## 2009, జూలై 31వ తేది, శుక్ర వారము
## తొమ్మిదవ సమావేశపు ఆరవరోజు

(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మెన్ ఉన్నారు.)

<u>సభాకార్యక్రమము</u>

<u>వాయిదా తీర్మానము అనుమతి గురించి</u>

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం ..

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : సార్, మేము కూడా ఇచ్చాం. 30 సెకండ్లు టైమ్ ఇస్తే, సరిపోతుంది. మేం ఎన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చినా డిస్‌అలౌ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : లాస్ట్ టైమ్ కూడా మీరు రేయిజ్ చేశారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అందరికీ బాధాకరమైన విషయాలు మా దృష్టికి వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా వికారాబాద్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రిగారి ఫోటోలు డైరక్టుగా పెట్టుకుని 49 ఇళ్లను బినామీ పేర్ల మీద మంజూరు చేయించుకున్నారు. ఆ విధంగా పొందిన వారిలో చాలా మంది చనిపోయిన వారి తాలూకు పేర్లు ఉన్నాయి, ఆ ఊరిలో లేని వారి పేర్లు ఉన్నాయి. ఫోటోలు ఎవరు పెట్టారని తిరిగి జిల్లా కలెక్టరే ప్రశ్నిస్తున్నాడు. సి.ఎం.గారు వివిధ మహిళా సంఘాలతో మాట్లాడుతున్న ఫోటోలను పెట్టుకుని ఇళ్లను మంజూరు చేయించుకున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : అది జరిగి చాలా కాలమయింది. We will take up under rule 311.

శ్రీ దాడి వీరభద్రరావు : డైరక్టుగా సి.ఎం.గారి ఫోటోలు పెట్టుకుని ............

మిస్టర్ ఛైర్మన్ : అదంతా అవసరం లేదు. మీరు కూర్చోండి. That is an important matter. You come in a different form.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో విపరీతంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వడం వల్ల ఆ కార్యక్రమం చాలా విధ్వంసకరంగా తయారయింది. దీనివల్ల Ecological balance దెబ్బతింటోంది. ఓపెన్ మైనింగ్ అంటే ఎంపిక చేసిన ప్రదేశాల్లోనే జరగాలి. కాని ఎక్కడ పడితే అక్కడ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వడం వల్ల సేద్యపు భూములను కూడా తీసుకుంటున్నారు. నష్టపరిహారం మాత్రం ఇవ్వడం లేదు. దాని వల్ల చాలా మంది రైతులు ఆత్మహత్యలు

చేసుకుంటున్నారు. కాబట్టి దయచేసి ఈ విషయాన్ని చర్చించేందుకు మీరు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నేను అడ్మిట్ చేశాను. Short-Notice Questions are coming up in the next week. Both are disallowed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : థాంక్యూ సార్.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అప్రకటిత కరెంట్ కోత కొనసాగుతున్నది. ప్రభుత్వం ఇప్పుడేమో ఉచితంగా రైతులకు తొమ్మిది గంటలపాటు కరెంటు సరఫరా చేస్తానని చెపుతోంది. కాని ప్రస్తుతం ఇస్తున్న ఏడు గంటల కరెంట్ కూడా సక్రమంగా అందని పరిస్థితి ఉంది. కరవు తీవ్రత దృష్ట్యా, రైతులు బోర్లను విపరీతంగా ఉపయోగిస్తున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రాదో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. కరెంట్ సరఫరా లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా, గ్రామీణ ప్రాంతాల్లో అటు వ్యవసాయానికే కాకుండా, ఇళ్లకు కూడా సక్రమంగా కరెంటు సరఫరా కావడం లేదు. కాబట్టి దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి, చర్చించేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా తమరిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: We have already suggested in the B.A.C. This matter will come in the short discussion. We will take up the matter in the first week. Now, we are going to Question Hour.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఇది చాలా సీరియస్ ఇష్యూ సార్.

మిస్టర్ ఛైర్మన్ : అందుకే బి.ఎ.సి.లో డిసైడ్ చేశాము. Mr.K.R.Amos put your question.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

## పింఛన్ అదాలత్‌లు

ప్రశ్న నంబరు 41 (2396)

శ్రీ కె.ఆర్. అమోస్;

గౌ.ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) ప్రతి జిల్లాలో రెగ్యులర్ పింఛను పొందుతున్న పింఛనుదార్ల సంఖ్య ఎంత;
(ఆ) 2007, 2008 సంవత్సరాలలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన పింఛను అదాలత్‌లలో పరిష్కరించిన సమస్యల వివరాలను జిల్లాల వారీగా తెలియచేస్తారా?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :

(అ) మన రాష్ట్రంలో పింఛను పొందుతున్న పదవీ విరమణ చేసిన ఉద్యోగుల మొత్తం సంఖ్య 4,95,711. జిల్లా వారీగా పింఛనుదార్లకు సంబంధించిన వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

(ఆ) మిగిలి వున్న పింఛను కేసులను పరిష్కరించడం కోసం 25.6.2003 తేదీ గల ఆర్థిక (పిఎస్‌సి) శాఖ జి.ఓ. ఎం.ఎస్. నం. 370 ద్వారా" మిగిలి ఉన్న పింఛను కేసులను పరిష్కరించడం కోసం పింఛను కమిటీ " ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ అకౌటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ) కార్యాలయంలో గల డిప్యూటీ అకౌంటెంటు జనరల్ (పింఛన్లు) ఈ కమిటీకి ఛైర్మన్.

జిల్లా కలెక్టరు కార్యాలయాలలో ఈ కమిటీ సమావేశాలను నిర్వహించడం జరిగింది.

2007-08, 2008-09 ఆర్థిక సంవత్సరాల కాలంలో కమిటీ నిర్వహించిన సమావేశాలు, పరిష్కరించిన కేసుల వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

ప్రశ్న నెం. 2396 'ఎ' అంశానికి సమాధానంగా సభా సమక్షంలో వుంచే వివరణ

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలవారీగా పింఛనుదారుల వివరాలు

| జిల్లా | మొత్తం పింఛనుదారులు |
|---|---|
| శ్రీకాకుళం | 14791 |
| విశాఖపట్టణం | 20905 |
| తూర్పుగోదావరి | 32710 |
| పశ్చిమ గోదావరి | 23902 |
| కృష్ణా | 30830 |
| గుంటూరు | 33841 |
| ప్రకాశం | 18929 |
| నెల్లూరు | 20372 |
| కర్నూలు | 22207 |
| అనంతపురం | 19008 |
| చిత్తూరు | 22393 |
| కడప | 17536 |
| అదిలాబాదు | 7926 |
| రంగారెడ్డి | 5794 |
| కరీంనగర్ | 17512 |
| ఖమ్మం | 13412 |
| మహబూబ్ నగర్ | 16134 |
| మెదక్ | 11375 |
| నల్గొండ | 15670 |
| నిజామాబాద్ | 12075 |
| వరంగల్ | 20581 |
| విజయనగరం | 12878 |
| పింఛను చెల్లింపు అధికారి, హైదరాబాదు | 84921 |
| మొత్తం | 4,95,711 |

కె. రోశయ్య,
ఆర్థిక శాఖ మంత్రి.

-2-

ప్రశ్న నెం. 2396 లోని 'బి' ఖండానికి సమాధానంగా
సభా సమక్షంలో వుంచే వివరణ

2007-08, 2008-09 సంవత్సరాలలో పింఛను కమిటీ నిర్వహించిన
సమావేశాల వివరాలు

(2007-08)

| వరుస సంఖ్య | పింఛను కమిటీ సమావేశపు తేది | జిల్లా పేరు | పింఛను కమిటీ సమావేశంలో వుంచిన కేసుల సంఖ్య | పింఛను కమిటి సమావేశంలో పరిష్కరించిన కేసులసంఖ్య |
|---|---|---|---|---|
| 1. | 11.06.2007 | విశాఖపట్నం | 22 | 4 |
| 2. | 12.06.2007 | శ్రీకాకుళం | 17 | 5 |
| 3. | 12.06.2007 | విజయనగరం | 13 | 2 |
| 4. | 28.08.2007 | అనంతపూర్ | 17 | 4 |
| 5. | 29.08.2007 | కర్నూల్ | 52 | 5 |
| 6. | 29.11.2007 | వరంగల్ | 37 | 7 |
| 7. | 30.11.2007 | | 25 | 14 |
| 8. | 22.02.2008 | నిజామాబాద్ | 91 | 17 |
| 9. | 23.02.2008 | మహబూబ్‌నగర్ | 81 | 20 |
| 10. | 16.02.2008 | నల్గొండ | 97 | 29 |
| | | **మొత్తం** | **452** | **107** |

-3-

(2008-09)

| వరుస సంఖ్య | పింఛను కమిటీ సమావేశపు తేది | జిల్లా పేరు | పింఛను కమిటీ సమావేశంలో వుంచిన కేసుల సంఖ్య | పింఛను కమిటి సమావేశంలో పరిష్కరించిన కేసులసంఖ్య |
|---|---|---|---|---|
| 1. | 06.06.2008 | మెదక్ | 96 | 21 |
| 2. | 17.09.2008 | రంగారెడ్డి | 74 | 26 |
| 3. | 12.12.2008 | కాకినాడ | 257 | 37 |
| 4. | 20.02.2009 | కరీంనగర్ | 156 | 76 |
| | | **మొత్తం** | **583** | **160** |

**కె. రోశయ్య,**
**ఆర్థిక మంత్రి.**

శ్రీ కె.ఆర్. అమోస్ (అసెంబ్లి) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకుని వచ్చే విషయం ఏమిటంటే, ప్రధానంగా ప్రభుత్వోద్యోగులు పదవీ విరమణ చేసే తేదీకల్లా పెన్షన్ సెటిల్ చేయాలని గవర్నమెంట్ ఆర్డర్ ఉంది. కాని ఎక్కడా అది అమలు జరగడం లేదు. ఆరేడు, ఎనిమిది నెలలు, కొన్ని కేసుల్లో అయితే సంవత్సరం, సంవత్సరంన్నర కూడా పడుతోంది. కాబట్టి రెగ్యులర్ పెన్షన్ వచ్చే లోపల anticipatory pension ను పదవీ విరమణ చేసే తేదికల్లా చెల్లిస్తే పెన్షనర్లకు ఉపయోగకరంగా ఉంటుంది, కాబట్టి ఆ విధంగా anticipatory pension చెల్లించవలసిందిగా ఒక రిక్వెస్టు. రెండవ రిక్వెస్టు ఏమిటంటే, ఉద్యోగస్తుల మీద ఏవైనా కేసులుంటే, వారికి పెన్షన్ చెల్లించకుండా పెండింగులో పెడుతున్నారు. సాధారణంగా ఇటువంటి సందర్భాల్లో కేసుల్ని సెటిల్ చేయవలసింది సంబంధిత ఉద్యోగి పనిచేసిన డిపార్టుమెంటే. అది సెంట్రల్ కమిటీకి రాదు. డిపార్టుమెంట్ దగ్గరే చాలా కాలం పెండింగులో ఉంటోంది. దాంతో పెన్షన్ ఎలిజిబిలిటీ లేదని చెప్పి పెండింగులో పెట్టడం వల్ల పెన్షనర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. కాబట్టి త్వరగా అటువంటి కేసుల్ని సెటిల్ చేయాలని ఆర్డర్స్ ఇవ్వడమే కాకుండా, కనీసం ఆరు నెలల లోపు సెటిల్‌మెంట్ కాకపోతే, ముందుగా రెగ్యులర్ పెన్షన్ ఇచ్చేసి, దాని తర్వాత కేసుల్ని పరిష్కరిస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం విధానమయితే చాలా స్పష్టంగా ఉంది. ప్రభుత్వ సర్వీసు చేసి, రిటైర్ అయ్యే రోజున, అయ్యో నా భవిష్యత్తు ఎలా ఉంటుందో అనే నిరాశతో ఉద్యోగి ఉండకుండా, ముందుగానే పెన్షన్ పేపర్స్ ఇచ్చినట్లయితే, పదవీ విరమణ చేసిన రోజునే పెన్షన్ అందచేసినట్లయితే అతను సంతోషంగా రిటైర్ అవుతాడనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. అయితే కొన్ని సందర్భాల్లో కేసులు పెండింగులో ఉన్నప్పుడు, అమోస్‌గారికి కూడా తెలుసు, గౌ.సభ్యులందరికీ కూడా తెలుసు, పెన్షన్ ఫైనలైజ్ చేసి ఇవ్వడం కష్టం. అయితే కేసులు ప్రాసెస్ చేసి, ఒక ఫైనల్ స్టేజ్‌కు తీసుకుని రావలసిన వారు ఎవరు అధ్యక్షా? ప్రభుత్వ అధికారులే. ఈరోజున పెన్షన్ సెక్షన్‌లో పని చేసే ఉద్యోగి కూడా రేపో, ఎల్లుండో రిటైర్ అవకతప్పదు. కాబట్టి ఇప్పుడు రిటైర్ అయిన వారు మన సోదరులే, వారు ఇబ్బంది పడకుండా కేసుల్ని త్వరగా ప్రాసెస్ చేయాలనే భావన వారిలో మనం కల్గించినట్లయితే కేసులు త్వరగా పరిష్కారమవుతాయి.

ఉ . 10 .10

ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం గవర్నమెంట్ ఉద్యోగులకు సంబంధించిగానీ, పెన్షనర్స్ సంక్షేమానికి సంబంధించి కూడా అనేకచర్యలు తీసుకోవడం జరిగింది. డిఎ పెంచినపుడల్లా ప్రభుత్వోద్యోగులతో సమానంగా పెన్షనర్లకు కూడా ఇస్తున్నాము. పిఆర్‌సి రెకమండేషన్స్ ఆధారం చేసుకుని జీతభత్యాలు ప్రభుతోద్యోగులకు పెరిగినప్పుడల్లా వారికి కూడా పెంచుతున్నాము. రిటైరైన ఉద్యోగులకు మినిమం పెన్షన్‌ను నెలకు రూ.1925కు తక్కువ లేకుండా ఇచ్చేపద్ధతి మన రాష్ట్రంలో ఉంది. వీటిలో డిలే ఉన్న కేసులు ఉంటే చూడడానికి పెన్షన్ అదాలత్ అనే ఒక సంస్థను ఏర్పాటుచేయడం జరిగింది. దానికి కలక్టరుగారు అధ్యక్షులుగా లేరు. ఎకౌంటెంట్ జనరల్ దానికి సంబంధించి అధికారిగా ఉంటారు. ఈ అదాలత్ కలక్టరేట్‌లో జరుగుతుంది కాబట్టి కలక్టరుగారు కూడా హాజరవుతారు కాబట్టి కలక్టరు గారి ద్వారా జరుగుతుందనీ ఇంప్రెషన్ ఉండి ఉంటుంది. ఇది కరక్టు కాదు. యాంటి సిపేటరి పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఇది ఉంది. గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు పెన్షన్ ఇవ్వడంలో డిలే జరిగినపుడు కేసు సీరియస్‌నెస్‌ను బట్టి ఉంటుంది. రిటైర్ అయిన ఉద్యోగి మీద అంతకు ముందు ఉన్న చార్జెస్‌ను చూసి ఇవ్వాలి. గతంలో అయిదు విడతలుగా డిఎ రిలీజ్ చేసినదానిని మెర్జ్ చేసింది, 2001 నుండి 2003 వరకు విత్‌హెల్డ్ చేయడం జరిగింది. అది కూడా వై ఎస్ ఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాతే చేశాము. మళ్లీ ఇపుడు వారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.366 కోట్ల 38 లక్షలు విత్‌హెల్డ్ డిఏను రిలీజ్ చేశాము. వైట్ కార్డు ఉన్న లో

పెయిడ్ ఎంప్లాయీస్ ఉన్నారు. వీరికి సంవత్సరాదాయం రూరల్ ఏరియాలలో రూ.20 వేలు, అర్బన్ ఏరియాలలో రూ.24 వేలు, దానికంటే తక్కువగా ఉంది. మినిమం పెన్షన్ రూ.1925. Those who are not eligible for family pension prior to 1964 are being sanctioned with financial assistance of Rs.1500/- per month. వారి పట్ల ప్రభుత్వానికి సంపూర్ణమైన సానుభూతి ఉంది. వారు ఉద్యోగం చేసినపుడు వారినంతా ప్రభుత్వంలో కుటుంబసభ్యులుగా భావించాము. రిటైర్ అయిన తరువాత కుటుంబసభ్యులే. బయటవారు కాదు. కుటుంబంలో వున్నవారి అవసరాలు చూడాలనే ఉద్దేశ్యంతో అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు) : అధ్యక్షా, రోశయ్యగారు చెప్పినట్లు చాలా రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో పెన్షన్ల అమలువిధానం బాగుంది. అనేక రాష్ట్రాలలో చూస్తున్నాము. ఒక పాయింట్ రోశయ్యగారిని అడిగేది, ఆమోస్‌గారు చెప్పినట్లుగా ఆరోపణలు, ఆర్థిక అవకతవకలు ఉన్నపుడు చాలా డిలే జరుగుతున్నది దానికి కటాఫ్ డేట్ పెట్టి ఆరు మాసాలలో క్లియర్ చేయకపోతే పూర్తి పెన్షన్‌కు అర్హుడు అని జివో ఇవ్వడానికి అవకాశం ఉందా?

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యకా, రోశయ్యగారు ఇచ్చిన సూచన ప్రకారం, ఇపుడు సర్వీసులో ఉన్న ఉద్యోగులు రేపు రిటైర్ అవుతున్నారు కాబట్టి వారి స్థితిగతులు వారే చూసుకోవాలని అన్నారు. ఇది సాధ్యపడదు. సర్వీసులో ఉన్న ఉద్యోగులకు ప్రయారిటీలు లేవు. చివరి ప్రయారిటీ పెన్షన్. పెన్షన్ ప్రయారిటి టాప్. ప్రయారిటీ క్రింద గవర్నమెంట్ తీసుకుంటే వాళ్లు యాక్షన్ తీసుకుంటారు. రేపు రిటైర్ కాబోతున్నారు కాబట్టి వారి సంక్షేమం మీరు చూసుకోవాలి అంటే సాధ్యం కాదు. ఎంప్లాయీస్ రిటైర్ అయిన తరువాత దాదాపు మూడు సంవత్సరాల వరకు పెన్షను ఆపడం సబబు కాదు. అన్ని రోజులు వారు బేర్ చేయరు. దీనికి ఒక సంవత్సరం మినిమంగా పెట్టి డిసైడ్ కాకపోతే పూర్తి పెన్షను రిలీజ్ చేయండి. ఆ సబ్జక్టును 5 సంవత్సరాలలో క్లోజ్ చేయకపోతే వారికి 60, 70 సంవత్సరాలు వచ్చిన తరువాత అవి డిసైడ్ అయితే పెన్షన్ ఎప్పుడు ఇస్తారు? వారిపై ఎటువంటి యాక్షన్ తీసుకోడానికి అవకాశం ఉండదు. తీసుకున్నా ఫలితం ఉండదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ కరీంనగర్) : అధ్యక్షా, రోశయ్యగారు చెప్పినట్లు పెన్షనర్లు చాలా సంతోషంగా ఉన్నారు. అందుకు రాజశేఖరరెడ్డిగారికి అభినందనలు. ఇతర రాష్ట్రాలలో పెన్షనర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. మన రాష్ట్రంలో కొంతమందికి పిఆర్‌సి కూడా వర్తింపు కాక సుమారు 10 వేలమంది ఇబ్బంది పడుతున్నారు. శాఖాధికారులు కూడా కోర్టులకు వెళ్లి జాప్యం చేసేదానికి బదులు ఏదోవిధంగా కాంప్రమైజ్ చేసి, పరిష్కారం చేయాలని మీద్వారా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఇచ్చిన సమాధానంలో టైప్ మిస్టేట్ ఉన్నదానిని కరక్టు చేసుకుంటున్నాను. Minimum income for white cards రూ.60 వేలు ఉండాల్సింది రూ.20 వేలుగా పడంది, అర్బన్ ఏరియాలలో రూ.75 వేలు ఉండాల్సింది రూ.24 వేలుగా పడింది. ఈ డిలేస్ గురించి మిత్రులు అంతా ఆందోళన పడుతున్నారు. డిలే గవర్నమెంట్ ఆఫీసులో ఉంటే we can take action against those Officers who are responsible for the delay. కాని ఎపి ట్రిబ్యునల్‌లోను, హైకోర్టులోను, కొన్ని కేసులైతే సుప్రీంకోర్టులో కూడా ఉండి డిలే అవుతున్నాయి. They are not in our hands. ఇనెవిటబుల్ డిలే కావడంవలన గవర్నమెంట్ వారికి ఎంత త్వరగా పెన్షన్ ఇస్తే అంత బాగుంటుందనే మాట అన్నారు. దిలీప్‌గారు, పెన్షన్లకు ఇబ్బంది పడుతుంటే, నేను ఉద్యోగులును తప్పుపట్టడం కాదు. డిలే ఎక్కడ జరుగుతుందంటే, ప్రాసెస్‌లో జరుగుతున్నది. ఉదాహరణకు నా

దగ్గరకు అప్లికేషన్ వస్తే మేము వెంటనే క్రిందివారికి ఫార్వర్డ్ చేస్తే బాధలేదు. ఒక నెల తరువాత ఇంకా కొన్ని వస్తే అన్నింటికీ కలిపి పంపుదాము అనుకుంటే డిలే అవుతుంది. అలాంటి ఎవాయిడబుల్ డిలే కాషస్‌గా ఉండి పంపితే వెంటనే పని సక్రమంగా జరుగుతుంది. రిటైర్ అయినవారి పట్ల ఉదారంగా పై నుండి క్రింది వరకు అందరూ ఆ రకమైన భావనతో ఉంటే మెరుగు, మేలు అనే మాట చెప్పారు. డిసిప్లినరి కేసెస్ టైం తీసుకుంటున్నాయి అని దిలీప్‌కుమార్‌గారు అన్నారు. అది నేచరాఫ్ కేసులను బట్టి ఉంటుంది. అన్ని కేసులు డిలే కావు. కటాఫ్ పెట్టి చేయాలని అన్నారు, అది మా చేతులలో ఉంటే చేస్తాము. కోర్టులలో ఉన్నాయి. అటువంటిపుడు పెన్షను ఇవ్వాలంటే కోర్టులను బైండోవర్ చేయలేము. గవర్నమెంట్ ఇంటెన్షన్ పెన్షనర్లు హ్యాపీగా ఉండాలి, గవర్నమెంట్ ఎంప్లాయిస్ హ్యాపీగా ఉండాలి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉంది. ప్రయారిటీ ఉన్నపుడు, తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రయారిటీ ఇస్తున్నాము. మీరు చూస్తున్నారు.

ఉ.10.20

**SPURIOUS DRUGS AND MEDICINES IN THE STATE**

Q.No.42 (2840)

Sri Puvvada Nageswara Rao, Sri Pochim Reddy Subba Reddy and Sri Kapilavai Dileep Kumar;

Hon'ble Minister for Health & Family Welfare, Vaidya Vidhana Parishad be pleaded to state:

a) The number of cases registered with regard to sale of spurious drugs and medicines in the state together with action taken there on for the last four years; and
b) The steps being taken to provide quality medicines to the public.

MINISTER FOR HEALTH & FAMILY WELFARE, VAIDYA VIDHANA PARISHAD (SRI D.NAGENDER)

a) During the last four years, Drug Control Administration, A.P. registered 28 cases of which, in 18 cases charge sheets have been filed in the concerned courts and the remaining 10 cases are under investigation.
b) The following steps are being taken to provide quality medicines.

I. New Medicines Policy to provide quality medicines in Government Hospitals: The Department is in the process of coming up with a new medicines policy to make available quality medicines at all times at all Government health facilities through APHMHIDC by verising and institutionalizing the Essential Medicines List (EML) following WHO Guidelines. Transparent & competitive procurement system, scientific medicines warehousing and distribution system each are all elements in this policy under consideration.

II. Strengthening of regulation and enforcement system to check spurious medicines in the open market.

a) During the year 2007-08 and 2008-09 the Government have sanctioned two posts of Joint Directors, 6 posts of Deputy Directors, 21 posts of Assistant Directors & 75 posts of Drug Inspectors, for strengthening of Enforcement in the Directorate for effective enforcement of Drugs Laws in the state.

b) Assistant Directors have been made as District Licensing & Enforcement Authority for the convenience of public by de-centralizing Sales Licensing system.

c) One post of Assistant director Vigilance & Enforcement has been sanctioned to gather information & to detect spurious and other substandard drugs moving in the market.

d) Target of sample to be taken for analysis by Drugs Inspectors per month has been increased from 10 to 15.

e) Under DFIC Programme (Department for International Development, U.K), Modernization of the Drugs Control Laboratory at Vijayawada is being taken up.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 4 సంవత్సరాలలో అన్ని జిల్లాలలో కలిపి 28 కేసులను మాత్రమే డ్రగ్ కంట్రోల్ యాక్ట్ క్రింద పెట్టారు. అందులో 18 కేసులలో ఛార్జ్‌షీటు ఫైల్ చేసారు, 10 కేసులలో చేయలేదు. నేచర్ ఆఫ్ కేసెస్ ఏమిటి? ఏ జిల్లాలో ఎన్ని రకాలైన కేసులను ఫైల్ చేసారు ? దయచేసి ఈ వివరాలు మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

రెండో విషయం, నా అభిప్రాయం చెబుతున్నాను, చాలా తక్కువ సంఖ్యలో ఈ దాడులు జరుగుతున్నాయి. కొన్ని వేల డ్రగ్స్ షాపులు వున్నాయి. అందులో అనేక చోట్ల సబ్ స్టాండర్డ్ డ్రగ్స్ అమ్ముతున్నారు. అవుట్‌డేటెడ్ డ్రగ్స్, ఎక్స్‌పైర్ అయిపోయిన వాటిని అమ్ముతున్నారు. సెలైన్ బాటిల్స్ కూడా నకిలీవి కావడం వల్ల రియాక్షన్ వచ్చి రోగులు ఇబ్బంది పడుతున్నారు. అనేక ఆసుపత్రులలో గొడవలకు తార్కాణం అవుతోంది.

డిపార్ట్‌మెంట్ లేదని అనడం లేదు. డిపార్ట్‌మెంట్ వుంది, దానిని మనం ఎప్పటికప్పుడు స్ట్రెంగ్తెన్ చేసుకుంటున్నాము. ఎవరి మామూళ్లు వారికి వెళ్లిపోతూనే వున్నాయి, కేసు ఫైల్ అయ్యేది లేదు. లైసెన్సు లేకుండా వుండే షాపుల మీద ఎన్ని కేసులను ఇంత వరకూ పెట్టారు ? అట్లాగే ఎక్స్‌పైర్ అయిపోయిన మందులను అమ్మే షాపులను మీరు ఎన్ని చోట్ల పట్టుకున్నారు ? లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కూడా అందులో వున్నాయా? జిల్లాల వారీగా సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఆహారం తరువాత ఇంచుమించు కొన్ని టన్నుల కొద్దీ మెడిసిన్స్ వ్యాపారం జరుగుతోంది. కొన్ని లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. మనుషుల జీవితాలకు సంబంధించిన వ్యవహారం. నాన్ సీరియస్‌గా వున్నట్లుగా కనపడుతోంది. కొత్త పాలసీని పెడుతున్నామని అంటున్నారు. కొత్త పాలసీ పెడితే, అందువల్ల అన్నీ పరిష్కారం అయితే ఇబ్బంది లేదు. స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

డా. కె. రాజ్యలక్ష్మి (నామినేటెడ్) : సర్, మనం ఎక్కడ మందులు కొనడానికి షాపులోకి వెళ్లినా, ఎవరూ బిల్లు ఇవ్వరు. బిల్లు ఇస్తే తప్ప మనకు బ్యాచ్ నెంబరు తెలియదు, ఎక్స్‌పైరీ డేటు తెలియదు. మందులను ఒక కవరులో పెట్టేసి ఇన్ని రూపాయలని తీసుకుంటాడు. దీనిపైన సరియైన శ్రద్ధ తీసుకుని యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సర్, ఇప్పటి వరకూ రాష్ట్రంలో పెట్టిన కేసులు 28 మాత్రమేనని మంత్రి గారు సమాధానంలో చెప్పారు. నాకు ఒక రోజు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను ఇచ్చి పంపిస్తే, నేను కొన్ని వందల కేసులను

సిటీలోనే సాయంత్రంలోగా చూపిస్తాను. డిపార్ట్‌మెంట్ పెర్‌ఫార్మెన్స్‌ను మీరు కనుక సరిగ్గా అంచనా వేయలేకపోతే, నాకు ఇవ్వండి, నేను మీకు చూపిస్తాను. చాలా నెగ్లెక్ట్ చేస్తున్నారు.

స్పూరియస్ డ్రగ్స్ మార్కెట్‌లో వున్నాయి. ఎక్కడ చూసినా, ఏ మెడికల్ షాపును చూసినా కూడా బి.ఫార్మసీ, డి. ఫార్మసీ చేసిన వారికి లైసెన్సు ఇవ్వాలి. కాని మీరు చూడండి, లైసెన్సు వున్న వారు కౌంటర్‌లో వుంటారా ? వుండరు. ఇందాక డాక్టర్ మేడమ్ చెప్పినట్లుగా, అమ్మేవాడు బిల్లు ఇవ్వడు, అతని షాపుకు లైసెన్సు వుండదు, ఎక్కడా అకౌంటబిలిటీ వుండదు. ఇది చాలా దారుణమైన పరిస్థితి.

ఇక ఊళ్లలో చూస్తే, పిహెచ్‌సిలలో మందులు వుండవు. సెంట్రలైజ్డ్ డ్రగ్స్ పాలసీని పెట్టారు. సెంట్రలైజ్డ్ డ్రగ్స్ పాలసీ క్రింద ప్రొక్యూర్‌మెంట్ హైదరాబాదులో చేసి జిల్లాలకు పంపిస్తున్నారు. ఖమ్మం డిఆర్‌సి మీటింగ్‌లో నేను కలెక్టర్ గారిని అడిగాను, స్పూరియస్ డ్రగ్స్ మీద యాక్షన్ ఎందుకు తీసుకోరని. మాకు కంట్రోల్ లేదని వారు చెబుతున్నారు. నియంత్రణ వారి చేతులలోంచి తీసేసారు. ఇక్కడ నుంచి సప్లయ్స్ వెళ్లితే, టాబ్లెట్స్ పేరు మీద చాక్ పీస్ పౌడర్ పంపిస్తున్నారు. రూరల్ ఏరియాలలో పిహెచ్‌సిలలో రోగులకు ఇచ్చే మందులలో ఎన్ని శాంపుల్స్‌ను చెక్ చేస్తున్నారు? వాటిని కనుక చెక్ చేసినట్లయితే మనకు అందులో వుండే నాణ్యత తేలిపోతుంది. ఇది చాలా దారుణం, మంత్రి గారు ఇచ్చిన పాలసీ స్టేట్‌మెంట్ మాకు సంతృప్తికరంగా లేదు. We are very sorry. You need to take stern action against the Officials concerned and also take action against the spurious and other substandard drugs moving in the market.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : భారత దేశంలో నకిలీ మందులు ఉత్పత్తి అవుతున్న 3 రాష్ట్రాలలో బీహారు, కర్నాటక తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వున్న మాట వాస్తవమేనా? అట్లాగే నరసరావు పేట నకిలీ మందులకు కేంద్రంగా వున్న మాట కూడా వాస్తమేనా ? ఆతి కమిషన్ రిపోర్టు ప్రకారం 40 నుంచి 50 షాపులకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వుండాల్సి వుంటే, మన రాష్ట్రంలో ఎన్ని షాపులకు ఎంతమంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు వున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఏ మందును ఏ ఏ చోట్ల ఎప్పుడెప్పుడు పట్టుకున్నారో కూడా నేను చెప్పగలను. ఒ.వి.ప్రిసల్స్ క్యాప్స్యూల్స్ పేరు మీద ఖాళీ గొట్టాలలో షుగర్ పిల్స్‌ను పెట్టి అమ్ముతూ వుంటే విజయవాడలో పట్టుకున్నారు. అట్లాగే ప్రసవం నొప్పుల కోసం వాడే సింట్రోసినాల్ ఇంజెక్షన్ పేరు మీద డిస్టిల్ వాటర్‌ను అమ్ముతూ వుంటే దానిని కర్నూలులో పట్టుకున్నారు. అన్నిటి కంటే డయాబిటిక్ పేషంట్లు వాడే ఇన్‌సులిన్‌కు కేవలం వాటర్ మాత్రమే నింపి అమ్ముతూ వుంటే కర్నూలులో పట్టుకున్నారు.

ఇది మా దగ్గర వున్న రికార్డు. మీరు మెడికల్ రిప్రజెంటేటివ్ ఆర్గనైజేషన్ వారిని అడిగితే ఏ ఏ మందులను ఏ ఏ రూపంలో ఎక్కడెక్కడ అమ్ముతున్నారో మనకు తెలుస్తుంది.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

MR.CHAIRMAN: You come in another form.

డా. మసాల పద్మజ (అసెంబ్లి) : అధ్యక్షా, గత 2 సంవత్సరాల నుంచి, అంటే 2007-09 వరకూ 2 జాయింట్ డైరక్టర్ పోస్టులు, 6 డెప్యూటీ డైరక్టరు పోస్టులు, 21 అసిస్టెంట్ డైరక్టర్ పోస్టులు, 75 డ్రగ్ ఇన్‌స్పెక్టర్

పోస్టులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి గారి సమాధానంలో చెప్పారు. వీటిలో ఎన్ని ఫిలప్ చేసారు, ఎన్ని ఖాళీగా వున్నాయి, ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు ?

మేము 4 రోజుల క్రితం పేపర్లలోచూసాము. ఢిల్లీలో చాలా కామన్‌గా వచ్చే జ్వరం, జలుబులకు వాడే మందులను మంచి బ్రాండ్ వున్న మందులకు నకిలీ మందులను తయారు చేస్తున్నారు. ఒక కంపెనీ మీద దాడి చేస్తే, బాత్ రూమ్‌లలో మనం వాడే బకెట్లు, మగ్గులలో మందులు నింపి, వాటిని సీసాలలో నింపి పంపుతున్నారు. వీటిపైన రూపాయకు 90 పైసలు లాభం వుంటుందని విన్నాము. అటువంటి దవాబజార్లు నడుస్తున్నాయనికూడా చదివాము. అటువంటివి మన రాష్ట్రంలో కూడా బయట పడ్డాయి. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలను లక్ష్యంగా చేసుకుని అవి నడుస్తున్నాయి.

ఉ. 10.30

ఇన్ని పోస్టులను శాంక్షన్ చేసామంటున్నారు. వీరు ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నారా, లేదా? బాల సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు, కర్నూలులో ఇటువంటి ఇన్సిడెంట్స్ బయట పడ్డాయి. వాటిని నివారించడానికి చర్యలు ఏమైనా తీసుకుంటారా?

శ్రీ డి. నాగేందర్ : 28 కేసులకు సంబంధించిన పూర్తి వివరాలున్నాయి. Laboratories such as M/s Sun Pharmaceutical Industries, Jammu, Medin Pharmaceuticals, Mansoorabad, Neel Pharmaceuticals, Lorven Laboratories, Ashok Nagar, Ajay Drugs & Pharmaceuticals. కావాలంటే తమ ద్వారా వారికి పంపిస్తాను. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా షుమారు 1,52,000 కేసులను ఇన్స్‌పెక్ట్ చేయడం జరిగింది. దీని ద్వారా 133 మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్‌ని క్యాన్సిల్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన కేసులను కండక్ట్ చేసి 298 సీజ్డ్‌లో ఉంటే, సస్పెండ్ చేయడం జరిగింది. రూ.10 కోట్లు రెండున్నర సంవత్సరాలలో వసూలు చేయడం జరిగింది. కల్తీ మందుల విషయంలో చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం కల్తీ మందుల విషయంలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తి లేదు. కల్తీ మందుల వల్ల మెడికల్ షాప్స్‌లోకి వెళితే బిల్లు ఇవ్వడం లేదు. బి.ఫార్మసీ వారు లేరు కాబట్టి ఇవ్వడం లేదు. ఆర్డినరీ మ్యాన్ ద్వారా మందులు సరఫరా అవుతున్నాయన్నారు. ఎక్స్‌పైరీ డేట్ మందులను ఇస్తే తీవ్రంగా పరిగణించడం జరుగుతుంది. సోదరీమణి చెప్పడం జరిగింది. 106 పోస్టులు డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి, దానికి సంబంధించిన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. త్వరలో భర్తీ చేస్తాము. వారు చెప్పిన విషయాలు తీవ్రంగా తీసుకోవలసిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా ఈ విషయాన్ని పరిగణించాలి. డ్రగ్ అనేది మనిషి అనారోగ్యానికి గురైనప్పుడు సరైనది అందిస్తే ఆరోగ్యవంతులవుతారు. సరైన సమయంలో డ్రగ్ అందకపోతే ఏదైనా ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంది కాబట్టి కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి లేదు. రాబోయే రోజులలో ఖచ్చితమైన చర్యలను తీసుకుంటాము. ఇప్పుడే నర్సారావుపేటకు సంబంధించి చెప్పారు. అవసరమయితే టీమ్ ఆఫ్ డాక్టర్స్‌తో ఇన్స్‌పెక్షన్ టీమ్‌ను అక్కడకు పంపించడం జరుగుతుంది. నర్సారావుపేటనే కాదు, ఎక్కడెక్కడయితే కల్తీ మందులుఅమ్ముతున్నారో, సదరు మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి మందులు వస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ముందుల విషయంలో పూర్తిగా డ్రగ్ కంట్రోల్ వారు కాకుండా డిపార్ట్‌మెంట్‌లో త్రీమ్యాన్ కమిటి వేయాలని ఆలోచ న ఉంది. దాని ద్వారా ఎక్కడెక్కడ సమాచారం వారికి అందినా, మాకు అందినా తమ ద్వారా సమాచారం వచ్చినా, దానిని పూర్తిగా పరిగణనలోకి తీసుకని రాబోయే రోజులలో ఎక్కడెక్కడ డ్రగ్స్ విషయంలో మ్యానుఫ్యాక్చరింగ్ విషయంలో అవకతవకలు ఉన్నాయో, కఠినంగా శిక్షిస్తాము. కేవలం డబ్బు గురించి ఎవరయితే ఇటువంటి కల్తీ మందులు అమ్ముతున్నారో వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడం

జరుగుతుంది. 25 కేసులు ఫైల్ చేయడం జరిగింది రాబోయే రోజులలో ఎవరెవరయితే కల్తీ మందులు తయారు చేస్తున్నారో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటివరకూ శిక్షార్హులకు రూ.500 నుండి జరిమానా, లైసెన్స్ క్యాన్సిల్ చేయడం ఉండింది. రాబోయే రోజులలో జైలు శిక్ష పడే విధంగా కూడా చర్యలు తీసుకుంటాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, అధ్యక్షా....

మిస్టర్ ఛైర్మన్ : సభ మొదలయి అర గంట అయింది. ఇంకా రెండవ ప్రశ్నలో ఉన్నాము. ఇంకా డిస్కషన్ ఏమిటి? నేను 11 గంటలకు పూర్తి చేస్తాను. యు టెల్ మీ. ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించింది మీరే కదా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : తప్పు చేసిన వారిని శిక్షించడం అవసరం. ఈ నాలుగు సంవత్సరాలలో ఎవరినయినా శిక్షించారా? ఏ జిల్లాలో ఎన్ని కేసులు ఉన్నాయి, ఎవరికయినా శిక్ష పడిందా? రాజకీయాలు మేము చేయడం లేదు. రాజకీయాల ప్రసక్తి ఇందులో లేదు.

శ్రీ డి. నాగేందర్: 133 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌ని క్యాన్సిల్ చేశాము. కేసుల విషయంలో ఎంతో మందిని అరెస్ట్ చేయడం జరిగింది. కొంత మంది కోర్ట్‌కి వెళ్లడం జరిగింది. కొంత మంది వేరే రకంగా తప్పించుకోవడానికి ప్రయత్నం చేశారు. మేము చాలా ఫర్మ్‌గా ఉన్నాము. మేము కాంప్రమైజ్ కాము. మొత్తం అందరి భవిష్యత్తు చూడవలసింది ఉంది. ప్రజల జీవితాలతో చెలగాటం కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: How can they award arrest when it is a Firm. లేకుంటే తప్పించుకొని పారిపోవడమో, ఆబ్‌స్కాండ్ కావడమో, ఏదో ఒకటి చెప్పాలి.

SRI D. NAGENDER: No, we are not obstructing. కాకపోతే వారు కోర్ట్‌కి వెళ్లారు. They are approaching the Court and obtaining orders. Definitely, we will initiate necessary action. లీగల్‌గా ఉన్నాయి కాబట్టి. లీగల్‌గా ఉన్నప్పుడు ఇబ్బంది. వారు లా చదువుకున్నారు. లీగల్‌గా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. శిక్షించిన వారిలో 239 మంది ఉన్నారు. దీనితోబాటు ఎక్కడయినా స్పెసిఫిక్‌గా ఐడెంటిఫై చేసిన సమాచారం ఉంటే ఇవ్వమనండి, తప్పకుండా తగు చర్యలు గైకొంటాము.

**ENGLISH MEDIUM IN S.T. ASHRAM SCHOOLS**

Q.No. 43 (2415)

SRI P. BALARAJU (MINISTER FOR TRIBAL WELFARE): Chairman Sir, a letter has been given by the Member with a request to postpone the question.

MR. CHAIRMAN: The House agreed for postponing the question. LCQ No. 2415 is postponed at the request of the Member.

## బొగ్గు బట్టీలకు వృక్షాల అక్రమ రవాణా

ప్రశ్న నెం : 44 (2941)

శ్రీ చెరుపల్లి సీతారాములు;

గౌ.న అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) సర్కారు తుమ్మ చెట్లతోపాటు వేప, తుమ్మ, కలప మొదలగు చెట్లను నరుకుతూ రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో గల బొగ్గు తయారీ బట్టీలకు తరలిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అటవీ శాఖ అధికారులు ఆ కార్యకలాపాలను నిలువరించడానికి ఉపేక్ష చూపుతున్న విషయం కూడా వాస్తవమేనా;

సి) అయితే, ఈ విషయంలో తీసకుంటున్న చర్యలేమిటి?

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకెతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):

అ) లేదండి

ఆ) మరియు ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా పాయింట్ ఆఫ్ ఆర్డర్....

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రిగారు వాస్తవ విరుద్ధమైన సమాధానం చెప్పారు. వాస్తవంగా పత్రికలలో అనేక కథనాలు వస్తున్నాయి. నల్గొండ జిల్లాలో నెలకు 1800 లారీల బొగ్గు ఇతర రాష్ట్రాలకు సప్లై అవుతోంది. మొత్తం బొగ్గు కంప చెట్ల పేరుతో ఒక బట్టీ పెడుతున్నారు. మధ్యలో వేప, తుమ్మ, అనేక రకరకాల చెట్లు పోతున్నాయి. దీని మీద ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయంలో చర్యలు తీసుకోవడం లేదు. ఎవరికి ఎంత మామూలు ముట్టాలో మడుతున్నాయి. యధావిధిగా చెట్లన్నీ బొగ్గుపాలవుతున్నాయి. ఒక్క నెలకు 1800 లారీలు ఎక్స్‌పోర్ట్ అవుతున్నాయి. పత్రికలలో వార్తలు రావలసినంత వచ్చాయి. తుమ్మ, వేప మొద్దులు ప్రూవ్ అయ్యే విధంగా ఈనాడు పత్రికలో పెద్ద పెద్ద వార్తలు వచ్చాయి. ఇటువంటి విషయంలో ప్రభుత్వం మాకు తెలియదని మాట్లాడితే ఎలా న్యాయంగా ఉంటుంది? ప్రశ్నకు సమాధానం అడిగితే లేదండి, ఉత్పన్నం కాదంటే, ఇది చాలా అన్యాయంగా ఉంది.

ఉ.10.40

అధ్యక్షా, మంత్రి గారు ప్రభుత్వ దృష్టికి కొన్ని కేసులు వచ్చాయి, వాటి మీద చర్యలు తీసుకున్నాం అంటే అర్థం ఉంది కాని అసలు ఉత్పన్నం కాదు, ఏమీ లేదు అంటారు. అక్కడ ఇంత అన్యాయం జరుగుతుంటే... మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా లేదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదన్నారు. దానికి ఒప్పుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః దాని సంగతి ఇప్పుడు ఎందుకు? Otherwise, I will read the Rule. We are closing now.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మీరు చెప్పిన తరువాత ఆ రూలు గురించి మాకెందుకు. ఆ రూలు గురించి నాకు అర్థమైంది. ఈ విషయంలో మీరే సుప్రీం.

మిస్టర్ ఛైర్మన్ ః సభ్యులు అనడమూ ఉంది. అడగడమూ ఉంది.

(నవ్వులు)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, ప్రశ్నకు సంప్లమెంటరీ అడుగుతున్నాను. సభ్యులను ఏ విధంగా అయితే కట్టడి చేస్తున్నారో మంత్రులు సభకు సమాధానాలు సరిగ్గా ఇవ్వకపోతే మీరు అడగాలని నా అభిప్రాయం. సభకు తప్పుడు సమాచారం ఎలా ఇస్తారు? నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో తుమ్మ కర్రలను కాల్చి బొగ్గును తయారుచేసే బొగ్గు బట్టీలను మా కళ్లతో చూశాం. మంత్రి గారు అసలు ఆ విషయమే లేదు, సరి కాదు అంటే ఎట్లా? ఈ విధమైన సమాచారాన్ని సభకు ఇవ్వవచ్చా?

MR.CHAIRMAN : Put your specific Question.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో తుమ్మ కర్రలతో బొగ్గు కోసం బట్టీలలో కాలుస్తున్న మాట వాస్తవమా కాదా? ఇలా బొగ్గు ఉత్పత్తి చేయడానికి అటవీ శాఖ ద్వారా అనుమతులు మంజూరు చేస్తున్నారా లేదా? ఒకవేళ, మంత్రి గారి సమాధానం లేదంటే, ఆ బట్టీల వద్దకు సంబంధిత శాఖ అధికారులతో పాటు వెళ్లి చూపించడానికి సిద్దంగా ఉన్నాం. మంత్రి గారు తమ అధికారులను పంపించడానికి సిద్దంగా ఉన్నారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి ః అధ్యక్షా, వేప, తుమ్మ, సుబాబులు ఇవ్వన్నీ చాలా విలువైన కలప కాబట్టి వీటన్నింటిని బొగ్గు బట్టీలకు వాడడం లేదు. సర్కారు తుమ్మ మాత్రం బొగ్గు బట్టీలలో వాడుతున్నారు. నదీ తీర ప్రాంతాల్లో, చవుడు నేలల్లో, పనికిరాని నేలల్లో పెరుగుతాయి కాబట్టి దీనిని బొగ్గు బట్టీలలో వాడుతున్నారు. అటవీశాఖ అనుమతి లేకుండా చెట్లను బొగ్గుగా మార్చడం ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారం నేరం. చెట్లను బొగ్గుగా మార్చడానికి ఆంధ్రప్రదేశ్ బొగ్గు (తయారీ మరియు రవాణా) రూల్సు 1992 ప్రకారం డివిజనల్ అటవీ అధికారి గారు అనుమతి మంజూరు చేస్తారు కనుక, ఎవరైతే చెట్లను బొగ్గుగా మార్చాలని అనుకుంటారో వారు తప్పనిసరిగా, డివిజనల్ అటవీ అధికారి వద్ద నుండి అనుమతి పొందాలి. బొగ్గుగా మార్చాలని అనుకునే వారు అన్ని వివరాలతో మరియు రెవిన్యూ శాఖ వారిచే ఇవ్వబడిన పట్టాదారు పత్రాలతో అనుమతి మంజూరీకై, డివిజనల్ అటవీ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. అప్పుడు, అటవీశాఖ వారు పట్టాదారు విశ్వసనీయతను విచారించి, చెట్లను నరకడానికి మరియు వాటిని బొగ్గుగా మార్చడానికి అనుమతిని మంజూరు చేస్తారు. బొగ్గుగా మార్చడం అయిన తరువాత, బొగ్గు రవాణా చేయుటకు కలప రవాణా రూలు ప్రకారం ఫారం-2 పర్మిట్ల కొరకు పట్టాదారు మరల డివిజనల్ అటవీ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో సర్కారు తుమ్మను ఎక్కువగా

కార్బైడ్ ఫ్యాక్టరీలలో వాడుతున్నారు. మరియు ఇళ్లల్లో వంట కొరకు కూడా వాడుతున్నారు. కర్ర బొగ్గును చాలా దూర ప్రాంతాలైన చెన్నై, కలకత్తాలకు రవాణా చేస్తున్నారు.

గడచిన ఐదు సంవత్సరాలలో, అటవీశాఖచే కర్ర బొగ్గుగా మార్చడానికి అనుమతి ఇచ్చిన వివరాలు :

| | |
|---|---|
| అనుమతి మంజూరు చేసిన బొగ్గు బట్టీలు | : 5749 |
| ఉత్పత్తి అయిన కర్ర బొగ్గు సంచులు | : 1,40,77,178 |

సర్కారు తుమ్మ గురించి సమాధానం కాదండి, లేదండి అని చెప్పలేదు. మిగతా కలప గురించి మాత్రమే చెప్పడం జరిగింది. నా దగ్గర అన్ని వివరాలు ఉన్నాయి. గౌరవ సభ్యులు కావాలంటే నోట్ చేసుకోవచ్చు.

అనుమతి లేకుండా అక్రమంగా కర్ర బొగ్గు రవాణా అయిన సందర్భాలలో, అటవీశాఖవారు నేరములు నమోదు చేసి, అపరాధ రుసుము వసూలు చేస్తారు. వివిధ డివిజన్లలో నమోదు చేసిన నేరములు మరియు వసూలు చేయబడిన అపరాధ రుసుముల వివరాలు :

| | |
|---|---|
| నమోదు చేసిన నేరముల సంఖ్య | : 1206 |
| నేరములో పట్టుకున్న కర్రబొగ్గు సంచులు | : 10,949 |
| వసూలు చేసిన అపరాధ రుసుములు | : రూ.51,33,632లు |

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు చెపుతన్న సమాచారం మాకు రాలేదు. సర్కారు తుమ్మ చెట్లతోపాటు వేప, తుమ్మ, కలప మొదలగు వాటి గురించి అడిగితే లేదన్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, సర్కారు తుమ్మకు అనుమతి ఉంది కాబట్టే ఈ వివరాలు ఇస్తున్నాను. మిగతా రకాల కలపను బొగ్గు బట్టీలలో ఏమీ వాడటం లేదు. సుబాబుల్, యూకలిప్టస్, వేప మొదలైనవి ఎక్కువ విలువైనవి కాబట్టి, రైతులకు వీటిని అమ్మడం ద్వారా ఎక్కువ డబ్బు వస్తుంది కాబట్టి ఆ చెట్ల నుండి వచ్చే పంటను రైతులు కలపగా వాడుకుంటారు. ఆ చెట్ల యొక్క కొమ్మలు కాని, వేర్లు కాని కలపకు పనికి రావు కాబట్టి సంబంధిత రైతులు తమ సొంత అవసరాల కోసం బొగ్గుగా మారుస్తున్నారు తప్ప వ్యాపార నిమిత్తం చేయడం లేదు. మన రాష్ట్రంలో సర్కారు తుమ్మను మాత్రమే చార్‌కోల్ కింద బొగ్గు తయారుచేసేందుకు వినియోగిస్తున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఈ సమాచారాన్ని ఇవ్వవచ్చుకదా.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, గౌ. సభ్యులు అన్నీ కలిపి అడిగితే లేదని తెలియచేశాను. గౌ.సభ్యులు సప్లమెంటరీ అడిగారు కాబట్టి ఇప్పుడు సమాధానం చెప్పాను.

(నవ్వులు)

దయచేసి సభ్యులను వినమనండి అధ్యక్షా. ఇతర రకాల కలపను, సర్కారు తుమ్మతో కలిపి ప్రశ్న వేశారు కాబట్టి లేదని జవాబు చెప్పవలసి వచ్చింది. సర్కారు తుమ్మ వరకే అడిగితే అప్పుడే సమాధానం చెప్పేవాళ్లం.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నిలబడి ఈ అంశంపై మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

MR. CHAIRMAN: I am not allowing anybody. Please take your seats. Let the Minister give the reply. He is on his legs and you want to intervene? It is not the Question Hour.

(నవ్వులు)

సీతారాములు గారూ, మంత్రి గారు సమాధానం చెపుతుంటే మధ్యలో ఆటంకాలు ఏమిటి?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం సంతృప్తిగా లేనప్పుడు, వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పుడు అడగాలనే తాపత్రయం వస్తుంది కాబట్టి ఆ ఉద్దేశ్యంతోనే అడిగాను. మంత్రి గారు కూడా జనరల్‌గా పాఠం చదివారు. నా పాయింట్ ఏమిటంటే, బొగ్గు బట్టీల విషయంలో పెద్ద కుంభకోణం జరుగుతుందని గౌ. సభ్యులందరికీ తెలుసు. చాలా దారుణంగా కలప అక్రమ రవాణా జరుగుతోంది. ఈ విషయంలో ఎన్ని కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి, ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు ఏమి తీసుకుంటారు తెలియచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందే వివరాలన్నీ ఇచ్చాను.

మిస్టర్ ఛైర్మన్ : గౌ. సభ్యులు వినలేదు. మరల చెప్పండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, అనుమతి మంజూరు చేసిన బొగ్గు బట్టీలు 5749. ఉత్పత్తి అయిన కర్ర బొగ్గు సంచులు 1,40,77,178.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం.)

అనుమతి లేకుండా అక్రమంగా కర్ర బొగ్గు రవాణా అయిన సందర్భాలలో అటవీశాఖ వారు నమోదు చేసిన నేరముల సంఖ్య 1206. నేరములో పట్టుకున్న కర్రబొగ్గు సంచులు 10,949. వసూలు చేసిన అపరాధ రుసుము రూ.51,33,632లు. ఇంకా ఏదైనా స్పెసిఫిక్ కేసులు ఉంటే దయచేసి గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

ఉ. 10.50

## పెండింగులో ఉన్న కుటుంబ వివాదాల కేసులు

ప్రశ్న నెం. 45 (2379)

శ్రీ బి. చెంగల్ రాయుడు;

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా, పారిశ్రామిక శిక్షణ సంస్థల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలోని కోర్టులలో పెండింగులో ఉన్న కుటుంబ కేసుల సంఖ్య ఎంత;
ఆ) ముఖ్యంగా జంట నగరాలలో కుటుంబ కేసులు విపరీతంగా పెరిగిపోతున్న విషయం వాస్తవమేనా;
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

న్యాయ, కోర్టులు,సాంకేతిక విద్యా, పారిశ్రామిక శిక్షణ సంస్థల శాఖా మంత్రి (శ్రీ ఎం.వి.రమణారావు):

అ) 31.3.2009 తేదీనాటికి రాష్ట్రంలోని అన్ని కుటుంబ కోర్టులలో లభ్యంగా ఉన్న గణాంకాల ప్రకారం 12,146 కేసులు పెండింగులో ఉన్నాయి.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) : అధ్యక్షా, Hindu Marriage Act of 1955, Dowry Prohibition Act of 1961, Domestic Violence Act of 2005, Section 498-A and 494 of Indian Penal Code ఇవన్నీ వచ్చినప్పటికి కూడా అర్బన్ ప్రాంతాలలో ఫ్యామిలీ కేసులు చాలా ఎక్కువవుతున్నాయి. 302,307 వంటి కేసులు తగ్గుతున్నాయి, ఇటువంటి కేసులు పెరుగుతున్నాయి. ఈ కేసులకు కౌన్సిలింగ్ సెంటర్‌లో లా అండ్ ఆర్డర్ చూసే డిఎస్‌పిని సర్కిల్ ఇన్స్పెక్టరును నియమిస్తున్నారు. ఇంతకు ముందు గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు వస్తే పెద్దమనుషులు కూర్చుని వాటిని పరిష్కరించేవారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలీసు స్టేషనుకు ఇలాంటి కేసులు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి పెద్దమనుషులను, లేకపోతే అన్ని రాజకీయపార్టీలకు చెందిన వారితో ఒక అఫీషియల్ కమిటీని ఏర్పాటు చేసి అక్కడికక్కడే చర్చించి ఫ్యామిలీ విడిపోకుండా చూడగలిగితే బాగుంటుందని కోరుతున్నాను. ఇందాక ఒక మిత్రులు అన్నారు, ఎందుకు ఈ మధ్య డైవర్సు కేసులు పెరిగిపోతున్నాయి, దీనికి రెమెడీ ఏమిటి అని అడిగితే, అసలు పెళ్లిళ్లు చెయ్యకుండా ఉంటే సరిపోతుంది అన్నారు. ఇలాంటి కేసులు పెరగకుండా ఉండడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు ఇటువంటి కేసులు చాలా తక్కువగా ఉండేవి, ఇప్పుడు ఇండివిడ్యువల్ కుటుంబాలు అవడంతో ఇలాంటివి ఎక్కువవుతున్నాయి. ఇండివిడ్యువల్ కుటుంబాలవల్ల పని భారం పెరిగిపోయింది, స్ట్రెస్ పెరిగిపోయింది, హెరాస్‌మెంట్ ఎక్కువైపోయింది. వరకట్నపు కేసులలో సెక్షన్‌లో ఉన్న లూప్‌లైన్స్‌ను పట్టుకొని భర్తను, అత్తమామలను, వాళ్ల బంధువులను తీసుకువచ్చి ఏదోవిధంగా లోపల వేసే పరిస్థితి వస్తున్నది. కాబట్టి వీటికి సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. రమణారావు : గౌరవ సభ్యులు అడిగినట్లు సమాజంలో ప్రజల ఆలోచనా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కుటుంబ కలహాలను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టడం జరిగింది. జంటనగరాలకు సంబంధించి 1994 లో పైలెట్ ప్రాజెక్టు కింద మొట్టమొదట ఫ్యామిలీ కోర్టును, 1996లో మరో ఫామిలీ కోర్టును, 2006-07లో పెరుగుతున్న కేసుల తీవ్రత దృష్ట్యా మరో రెండు కోర్టులను ఏర్పాటు చేయడమైనది. జంటనగరాలలో నాలుగు కోర్టులు, రాష్ట్రం మొత్తం మీద 18 కోర్టులను ఏర్పాటు చేయడమైనది. గౌరవ సభ్యులు చెప్పినట్లు గ్రామీణ ప్రాంతాలలో పెద్దల సమక్షంలో కూర్చుని పరిష్కరించుకునేటువంటి కేసుల విషయంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యులు చెప్పిన విధంగా కమిటీని ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, నిజంగానే ఆధునిక కాలంలో స్ట్రెస్ వల్ల భార్యాభర్తలు ప్రతి చిన్న విషయానికి కొట్లాడుకొని కొన్ని కొన్ని సందర్భాలలో విడిపోవడం వరకు వస్తోంది. వీటికి కొంతవరకు పరిష్కారంగా సోనియాగాంధీగారి నాయకత్వంలో డొమెస్టిక్ వయొలెన్స్ యాక్టును తీసుకురావడం జరిగింది. వీటివల్ల కొంత మేలు జరుగుతున్నప్పటికీ, కొందరు మిస్‌యూజ్ చేసుకుంటున్నారు. మగవాళ్లను హింసించడం, అత్తమామల మీద కేసు పెట్టి ఆస్తులను రాయించుకోవడం వంటివి జరగడం చాలా దురదృ ష్టకరమైనది. ఈ రోజు శ్రావణ శుక్రవారం కాబట్టి ఒక విషయం గుర్తువస్తోంది. భార్యాభర్తల కలహం కూడా మన ఆంధ్రప్రదేశ్‌కు ఒకందుకు మంచిదే అయింది. విష్ణుమూర్తి వక్షస్థలం మీద భృగుమహర్షి తన్నినప్పుడు అలిగి భూలోకం వచ్చిన శ్రీమహాలక్ష్మిని వెతుక్కుంటూ శ్రీహరి తిరుపతి వచ్చారు. ఆవిధంగా మనకు శ్రీమహావిష్ణువును లక్ష్మీదేవిని సందర్శించుకునే భాగ్యం కలిగింది. ఈరోజు శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీవ్రతం కాబట్టి సందర్భోచితంగా ఉంటుందని ఈ విషయం చెప్పాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు డొమెస్టిక్ వయొలెన్స్ మీద ఒక సెమినార్ ఏర్పాటు చేయండి.

శ్రీ ఎమ్.వి. రమణారావు : గౌరవ సభ్యులు తెలియచేసినటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆయా కేసులను త్వరగా పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డొమెస్టిక్ వయొలెన్స్ మీద సెమినార్‌ను కూడా ఏర్పాటు చేసి సభ్యులను ఆహ్వానించడం జరుగుతుందని, వారి సలహాలను, సూచనలను తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి) : అధ్యక్షా, ఇది మా శాఖకు సంబంధించిన విషయం కాబట్టి మధ్యలో మాట్లాడడం జరుగుతోంది. మాశాఖకు సంబంధించి నేను, మన హోంమినిస్టరు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళలపై ఈ మధ్య జరుగుతున్న దాడులను, గృహహింస కేసులను అరికట్టేందుకుగాను, మన రాష్ట్రంలోని ఎన్‌జివోలతో ఒక వర్క్‌షాప్ పెట్టడం జరిగింది. వాళ్ల దగ్గరనుండి అనేకమైన అభిప్రాయలను తీసుకోవడమైంది. ఫైనాన్షియల్‌గా బడ్జెట్ లేని వాటికి సంబంధించి తగు చర్యలను వెంటనే తీసుకోవలసిందిగా సెక్రటరీలను ఆదేశించడం జరిగింది. 1091 అనే టోల్‌ఫ్రీ నెంబరును మరింత పటిష్ట పరచేందుకు ప్రయత్నిస్తున్నాము. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ఒక మహిళా పోలీసు స్టేషనును పెట్టి, వాళ్లకు పూర్తి అధికారాలను ఇచ్చే ఆలోచనలో ఉన్నాము. అదేకాకుండా, మండలాలలో ఉన్న పోలీసు స్టేషన్లలో ఒక ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది, దానికి తోడు మహిళాశిశు సంక్షేమ శాఖ తరపున గ్రామస్థాయి, మండలస్థాయి కమిటీలను నియమించి సాధ్యమైనంతవరకు సమస్యలను అక్కడికక్కడే

పరిష్కరించేట్లుగా చర్యలు తీసుకునే విధంగా వాళ్లకు గైడ్‌లైన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా సాధ్యమైనంతవరకు డొమెస్టిక్ వయొలెన్స్‌ను అదుపు చెయ్యడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియచేస్తున్నాను.

## విశాఖ ఉక్కు కర్మాగారం కోసం సేకరించిన భూమి

ప్రశ్న నెం. 46 (2767)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, సిద్ధా రాఘవరావు, యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్;

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) విశాఖపట్టణం స్టీలు ప్లాంట్ కోసం సేకరించిన మొత్తం భూ విస్తీర్ణం ఎంత; అయితే ఆ వివరాలు ఏమిటి;

ఆ) వినియోగంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎంత;

ఇ) రైతులకు తిరిగి ఇచ్చిన భూముల వివరాలు; అంతేకాకాండా, ప్రభుత్వానికి అప్పగించిన భూముల వివరాలు ఏమిటి;

ఈ) సదరు భూమిని ఇతర కార్యాల కోసం వినియోగించేందుకు ఏదేని ప్రతిపాదన వుందా?

భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రిగారు (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ) ః

అ) విశాఖపట్టణం స్టీలు ప్లాంటును ఏర్పాటు చేయడం కోసం మొత్తం 21,592 ఎకరాల భూమిని సేకరించడమయింది.

ఆ) 19,703.10ఎకరాల విస్తీర్ణం రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ /విశాఖపట్టణం స్టీలు ప్లాంట్ వినియోగం క్రింద ఉంది.

ఇ) 1889 ఎకరాల భూమిని ప్రభుత్వానికి తిరిగి వెనుకకు బదిలీ చేయడం జరిగింది. అందులో 55.80ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు తిరిగి ఇచ్చి వేయడమయ్యింది. రైతులకు తిరిగి ఇచ్చివేసిన భూమికి సంబంధించిన వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) విశాఖపట్టణం జిల్లా కలెక్టరు ఆ భూములు గృహనిర్మాణ కార్యక్రమాల కోసం అంటే జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువలు మిషన్ (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్), రాజీవ్ స్వగృహ గృహనిర్మాణ పథకాలకు అవసరమవుతాయని ప్రభుత్వానికి తెలియచేశారు.

ప్రశ్న నెం. 2767 సి - క్లాజుకు సమాధానంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లోని భూములను తిరిగి ఇచ్చి వేసిన వివరాలను తెలియజేసే వివరణ

| వరుస సంఖ్య | గ్రామం పేరు | అవార్డు నెంబరు | సర్వే నెంబరు | విస్తీర్ణం | తిరిగి ఇచ్చి వేసిన భూమి యజమాని పేరు శ్రీ/శ్రీమతి | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | దువ్వాడ | 11/82, తేది. 29.6.82 | 109/1 | 0-51 | కరణం వరహాలు తండ్రి.. వెంకునాయుడు | ప్రొసీడింగులు ఆర్ సి నెం.174/85 బి, తేది. 17.12.85. |
| | | | 109/2 | 0-20 | | |
| | | | 109/3 | 0-08 | | |
| | | | 109/4 | 0-50 | | |
| | | | 109/5 | 0-17 | | |
| | | | 109/6 | 0-10 | | |
| | | | 109/7 | 0-16 | | |
| | | | 109/8 | 0-09 | | |
| | | | 109/9 | 0-25 | | |
| | | | 109/10 | 0-79 | | |
| | | | 109/11 | 0-06 | | |
| | | | 109/12 | 0-12 | | |
| | | | **Total** | **4-03** | | |
| 2 | దువ్వాడ | 1/83, తేది 22.2.83 | 108/1 | 0-76 | కరణం వరహాలు తండ్రి.. వెంకునాయుడు | ప్రొసీడింగులు నెం ఆర్ సి.174/85/బి, తేది: 17.12.85 |
| | | | 108/2 | 0-13 | | |
| | | | 108/3 | 0-12 | | |
| | | | 108/4బి | 0-36 | | |
| | | | 108/8 | 0-86 | | |
| | | | 108/9 | 0-45 | | |
| | | | 122/1 | 0-30 | | |
| | | | 122/5బి | 0-08 | | |
| | | | **మొత్తం** | **3-06** | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3 | దువ్వాడ | 5/82, తేది 25.2.82 | 135/1బి/1బి | 2-46 | గంటల వరహాలు తండ్రి.. అప్పలనాయుడు | డి. డిఐఎస్.నెం. 924/86 ఎస్‌బిఎ, తేది: 4.9.87 |
| | | 14/82, తేది 25.2.82 | 135/1ఎ/2 | 2-30 | మోటూరు అప్పలరాజు తండ్రి.. సోములు ఇతరులు | |
| | | | మొత్తం | 4.78 | | |
| 4 | కురుమన్నపాలెం | 18/82, తేది. 22.10.82 | 8/1బి1 | 0-58 | కరణం వరహాలు తండ్రి.. వెంకునాయుడు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 250/87 ఎస్‌బిఇ, తేది. 12.4.88 |
| | | 8ఎ/83, తేది. 4.3.83 | 8/1బి3 | 0-40 | | |
| | | | మొత్తం | 0-98 | | |
| 5 | వడ్లపూడి | 22/81, తేది. 26.11.81 | 124/2బి | 2-57 | వంకర సత్యనారాయణ తండ్రి.. పైడినాయుడు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 1046/876 ఎస్‌బిఇ, తేది. 12.1.88 |
| 6 | వడ్లపూడి | 22/81, తేది, 26.11.81 | 121/1డి | 0-60 | వంకర సత్యనారాయణ తండ్రి.. పైడినాయుడు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 1046/876 , ఎస్‌బిఇ, తేది. 12.1.88 |
| | వడ్లపూడి | 3/80, తేది. 9.5.80 | 121/1ఎ2 | 0-12 1/2 | నిష్టల లక్ష్మి నరసమ్మ భార్య. విశ్వనాథం | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 42/86 , తేది. 2.2.89 |
| | | | 121/1ఎ3 | 0-23 | | |
| | | | 121/1ఎ4 | 0-54 | | |
| | | | 121/1ఎ5 | 0-04 1/2 | | |
| | | | 121/1ఎ3 | 0-07 | | |
| | | | మొత్తం | 1-01 | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 8 | వడ్లపూడి | 22/81, తేది. 26.11.81 | 122/1 | 2-69 | కరణం అప్పన్న , ఇతరలు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 3089/84 ఎస్ఒఇ, తేది. 13.6.86 |
| | | | 122/2 | 2-92 | | |
| | | | 123/7 | 0-86 | | |
| | | | 123/8 | 0-46 | | |
| | | | **మొత్తం** | **6-93** | | |
| 9 | వడ్లపూడి | 3/80, తేది. 9.5.80 | 199/4సి1 | 0-84 | పిల్లి అచ్చన్న, ఇతరలు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 1047/86 ఎస్ఒఇ, తేది. 12.4.87 |
| | | | 199/4సి2 | 0-06 | | |
| | | | 199/4సి3 | 0-08 | | |
| | | | 199/4సి4 | 0-15 | | |
| | | | 199/4సి5 | 0-13 | | |
| | | | 199/4సి6 | 0-14 | | |
| | | | 199/4సి7 | 0-16 | | |
| | | | 199/4సి8 | 0-60 | | |
| | | | 199/4సి10 | 0-51 | | |
| | | | 119/527,9,10 | 4.19 | | |
| | | | **మొత్తం** | **6-86** | | |
| 10 | వడ్లపూడి | 5/83, తేది. 28.2.83 | 99/1బి2 | 0-05 | పద్మావతి శాస్త్రి | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 1286/85 ఎస్ఒఇ, తేది. 30.11.85 |
| | | | 93/3 | 0-08 1/2 | | |
| | | | **మొత్తం** | **0-13 1/2** | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 11 | వడ్లపూడి | 22/81, తేది. 26.11.81 | 123/2&5 | 3-31 | సివిల్ సప్లైస్ గూడౌన్ | ఎస్.సి. కార్పోరేషన్ కు అప్పగించడమయింది |
| 12 | తుంగ్లమ్ | 15/81, తేది. 24.8.81 | 70/1బి,2బి | 1-65 | మంచిరాజు రామభద్రం | ప్రొసీడింగులు ఆర్ సి నెం.. 444/85 ఎస్ఒఇ , dt. 2.9.87 |
| | | | 70/1బి,2ఇ | 0-92 | | |
| | | | **మొత్తం** | **2-57** | | |
| 13 | పెదగంట్యాడ | 3/80 | 64/11P | 1-37 | కొల్లి అప్పాయమ్మ, ఇతరులు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 2308/87, తేది. 22.9.97 |
| | | | 64/16 పి | 1-20 | | |
| | | | 64/20 | 2-20 | | |
| | | | **మొత్తం** | **4-77** | | |
| 14 | పెదగంట్యాడ | 3/81, తేది. 4.7.81 | 98/1 | **14-20** | డి.బి. వెంకటపతి రాజు , ఇతరులు | ప్రొసీడింగులు ఆర్ సి నెం. 306/85, ఎస్ ఒ ఎ, తేది. 3.12.85 |
| | | | **మొత్తం** | **55-80** | | |

కన్నా లక్ష్మీ నారాయణ,
భారీ పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి

అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన నాలుగవ ప్రశ్నకు మాకు సమాధానం వచ్చేనాటికి ప్రస్తుతం సభకు సమర్పించిన సమాచారముంది. కానీ తరువాత తెలిసిన సమాచారమేమంటే స్టీలు ప్లాంట్ అథారిటీవారు సదరు స్థలం తమకు కావాలని కోర్టుకు వెళ్లారు. ఆ విషయం కోర్టులో ఉందని తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : 1850.89 ఎకరాల భూమిని రాష్ట్రప్రభుత్వం ఏఏ ప్రయోజనాలకోసం ఉపయోగించిందో తెలియపర చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రెండవ విషయం ఇంకా రైతులకు రీకన్వీయన్స్ చెయ్యడం కోసం ఏమైనా ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయా, ఉంటే ఎన్ని ప్రతిపాదనలు ఉన్నాయి, వాటిని కన్సిడర్ చేసే ప్రయత్నమేదైనా చేస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 11.00

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఏ భూమి అయితే రిసీవ్ చేసుకోవడం జరిగిందో, రైల్వేలకి, గంగవరం పోర్టు, ఆర్ అండ్ బి రోడ్ వైడెనింగ్‌కి, మరికొంతభూమి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి కావాలంటే వెనుకకు తీసుకోవడం జరిగింది. ప్రస్తుతానికి ఉన్న రికార్డుల ప్రకారం ఆ భూమి ప్రభుత్వం దగ్గర లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : రైతులు చాలామంది రీకన్వేయన్స్ కావాలని దరఖాస్తులు పెట్టారు. దాని గురించి...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అసలు భూమే లేదు కదా. ఉన్న రికార్డుల ప్రకారం 1889 ఎకరాలు ఉన్నది. అందులో రైల్వేలకి 1170 ఎకరాల దాకా, గంగవరం పోర్టుకి 1400 ఎకరాలు, ఆర్ అండ్ బి వైడెనింగ్‌కి, స్టీల్ ప్లాంట్ అథారిటీకి కొంత వెనుకకు ఇచ్చినటువంటి పరిస్థితి ఉన్నది. రికార్డుల ప్రకారం భూమి అవైలబిలిటీ లేదు. గ్రీన్‌బెల్టు క్రింద సుమారు 4,261 ఎకరాలలో 111ఎకరాలు అన్ యూజ్డ్ ఉందనేటటువంటి ఉద్దేశ్యంతోనే వారు తహశీల్దారు దానిని రెస్యూమ్ చేసుకోవడం జరిగితే, దానిమీద కోర్టుకి వెళ్ళారు. ప్రస్తుతానికి ఉన్న రికార్డుల ప్రకారం అక్కడైతే భూమి లేదు.

## ఖరీఫ్ సీజన్‌లో వరి విత్తనాలు, ఎరువులు

ప్రశ్న నెం. 47 (2604)

శ్రీ గిడుగు రుద్రరాజు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో రాబోవు ఖరీఫ్ కాలానికి సరిపడినంత వరి విత్తనాలు, ఎరువులు లభ్యంగా వున్నాయా;
ఆ) మొదటి పంటకోసం అవసరంకాగల వరి విత్తనాలు, ఎరువుల పరిమాణాలను మదింపు చేయడమయిందా, తూర్పుగోదావరి జిల్లాలో లభ్యంగా ఉన్న నిల్వలు ఎంత?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి)

అ) అవునండీ.
ఆ) అవునండీ.

అధ్యక్షా ప్రశ్నలో రెండవ భాగానికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లాలో 1,21,941 క్వింటాళ్ళ విత్తనం అందుబాటులో ఉంది. ఆ జిల్లాలో 79,170 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు కూడా లభ్యంగా ఉన్నాయి.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, రాష్ట్రంలో పంటల సీజన్ ప్రారంభం అయ్యింది. చాలా చోట్ల నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉంది. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి పిఠాపురం మండలం, రాయవరం గ్రామంలో డీలర్లు నకిలీ విత్తనాలు సరఫరా చేయడం వలన విత్తనాలు మొలకెత్తడం లేదు. రైతాంగం చాలా కష్టాలు పడే అవకాశం ఉన్నది కావున నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల మీద స్పెసిఫిక్‌గా టాస్క్‌ఫోర్స్‌ని పెట్టి ఏమైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందా, అలాగే రైతులకు నష్టపరిహారం చెల్లించే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. కొన్ని ప్రాంతాలలో 17-17 రకానికి చెందిన ఎరువులకి సంబంధించి హోల్ సేలర్స్ నుంచి రీటైలర్స్‌కి అమ్మేటప్పుడు బస్తాకి సుమారుగా 20 రూపాయలు అదనంగా తీసుకునేటటువంటి పరిస్థితి ఉంటోంది. అటువంటిదేమన్నా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, వస్తే కనుక ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే కాదు, నకిలీ విత్తనాల బెడద రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది. ఎంతమందిని అరెస్ట్ చేశారు, ఎన్ని షాపులు సీజ్ చేశారనే వివరాలు తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నకిలీ విత్తనాలకి సంబంధించి, అదే విధంగా ఫెర్టిలైజర్స్ షాపులలో కూడా సక్రమ సరఫరా కోసం, డిపార్టుమెంట్ తరఫున 209 స్క్వాడ్స్‌ను కాన్‌స్టిట్యూట్ చేశాము. ఇప్పటికే వివిధరకాలైనటువంటి విజిలెన్స్‌ల ద్వారా, పత్రికల ద్వారా, పోలీసుల ద్వారా రకరకాలుగా వచ్చిన ఇన్ఫర్మేషన్ ద్వారా 1,80,000 క్వింటాళ్ళ విత్తానాలని డిటైన్ చేయడం జరిగింది. విత్తనాలకి సంబంధించి ఇప్పటికే ఐదుగురిని అరెస్ట్ చేయడం జరిగింది. తొమ్మిది కేసులు కూడా నమోదయినాయి. ఫెర్టిలైజర్స్‌కి సంబంధించి రైతులకు ఎక్కువ ధరలకు అమ్మడము, లేక ఫలానా ఎరువు కావాలంటే మరొక ఎరువును బలవంతంగా అంటగట్టే ప్రయత్నం చెయ్యడమూ మొదలైన కారణాల వలన 21మంది లైసెన్సులు సస్పెండ్ చేయడం జరిగింది. నకిలీ విత్తనాలు, ఎరువులకి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు మా దృష్టికి వచ్చినా వెంటనే కఠినమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, వర్షాభావ పరిస్థితుల వలన గవర్నమెంట్ ఇచ్చినటువంటి సబ్సిడీ విత్తనాలు, చాలా ప్రాంతాలలో మొలవలేదు. ఇప్పుడు మొలవలేదు కాబట్టి, వర్షాలు వస్తే రైతుకు ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో విత్తనాలు ఇచ్చేటటువంటి పరిస్థితి కల్పిస్తోందా, లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి) : అధ్యక్షా, గడచిన సీజన్‌లో చూసినట్లయితే, యావత్ రాష్ట్రంలోనే అనేక జిల్లాలలో ఈ ఎరువుల బెడద కొంత ఇబ్బంది కలిగించినప్పటికీ, ప్రత్యేకంగా తూర్పుగోదావరి జిల్లాలో ఏ విధమైన కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, రైతుకు కావలసిన ఇన్‌పుట్స్

ఏవైతే ఉన్నాయో, ముఖ్యంగా పరిశుద్ధమైన విత్తనాలు, ఎరువులు, ఇన్‌సెక్టిసైడ్స్ కానీ, పెస్టిసైడ్స్ కానీ వీటిలో అక్రమ పద్ధతుల ద్వారా చేసేటటువంటి విషయాలలో వ్యవసాయ శాఖ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోతే, రైతు యొక్క జీవితం అంతా కూడా నాశనం అవుతుంది. పొలంలో వేసిన విత్తనం సరైనది కాకపోయినా, మొలకెత్తకపోయినా, దానిమీద పెట్టిన పెట్టుబడి అంతా వ్యర్థమవుతుంది. అనేక సందర్భాలలో ఇటువంటివి జరిగినప్పుడు వారి మీద కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉందని చెప్పి ప్రత్యేకంగా చెబుతూ నిష్క్రియగా ఉండకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా , గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు షార్ట్ నోటీస్ ప్రశ్న ఉంది. అందులో వర్షాభావం, మొలకెత్తిన విత్తనాలు తదితర అంశాలకు సంబంధించి వివరంగా మాట్లాడతాను. శ్రీ రుద్రరాజు పద్మరాజు ఒక ప్రశ్న అడిగారు రైతు నకిలీ విత్తనం కొని, విత్తి, పంట నష్టపోతే నష్టపరిహారం ఇప్పిస్తారా అని అడిగారు. వీలున్నంతవరకూ అలాంటివి రైతు దగ్గరకు వెళ్ళకుండా ఉండే గట్టి ప్రయత్నాలు చేస్తాము. అది నష్టపోకుండా చూసేటటువంటి విత్తన చట్టం అంత బలంగా లేదు. అందుకోసం ఐపీసీలో, సిఆర్‌పిసీలో ఉన్న అవకాశాలు అన్నీ కూడా వినియోగించండని ఎస్.పి.లు అందరికీ చెప్పడం జరిగింది. ఇటీవలే 4,5 గంటలు వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు కూడా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. వారందరూ బాగా పనిచేస్తున్నారు. పొరబాటున ఏదన్నా, ఒకటి రెండు చోట్ల జరగకపోయినా ప్రభుత్వం దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## విశాఖపట్నం జిల్లాలో ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ భూమి బదిలీ

ప్రశ్న నెం. 48 (2669)

సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్, దాడి వీరభద్రరావు;

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) విశాఖపట్టణం జిల్లా, చిన వాల్తేరు వద్ద గల సర్వే నెం. 85/1లో రూ. 100 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని పవర్ ఆఫ్ అటార్ని పొందిన కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిన విషయమం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటి వివరాలను సభా సమక్షంలో ఉంచుతారా?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దినపత్రికలో వచ్చినటువంటి వార్తని ఆధారంగా చేసుకుని ప్రశ్న వేయడం జరిగింది. తరువాత మేము వెరిఫై చేసుకున్నప్పుడు 85 / 1 అనే బదులు 83 / 1 అని పత్రికలో రావడం జరిగింది. తరువాత కమ్యూనికేట్ చేయడానికి కుదరలేదు. బహుశా మంత్రిగారి దగ్గర సమాచారం ఉండే ఉంటుంది.

ఉ.11.10

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు మా దగ్గర ఉన్నటువంటి సమాచారం అయితే సర్వే నెం .85/1 అనే దాని మీద ప్రశ్న వారు అడిగినట్లు వున్నది. దాని కొరకు సమాధానాన్ని మా శాఖ ద్వారా తెప్పించడం జరిగింది. ఇలాంటిది ఏమి లేదనే విషయం తమ ద్వారా ఈ సభకు చెప్పడం జరిగింది. వేరే ఏదైనా సర్వే నెంబర్ల గురించి గౌరవ ప్రతిపక్షనాయకులుకు సమాచారం వుంటే అది ఏ రకంగా ప్రశ్న అడిగినా ఫర్వాలేదు. లేదా వారు సమాచారం ఇస్తే తెప్పించి మీకు వివరిస్తాను, తెప్పించిన తరువాత మాట్లాడుకుందాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, షార్టు నోటీసు క్రింద పోస్టు చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: O.K.

## గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ

ప్రశ్న నెం.49 (2534)

శ్రీ కసుకుల జనార్దన్‌రెడ్డి

గౌరవనీయులైన మార్కెటింగు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) హైదరాబాదులోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెటు కమిటిలో పెద్దఎత్తున అవినీతి, దుర్వినియోగాలు జరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ సి. దామోదర్ రాజ నర్సింహ):

అ) ఇటీవల కమీషను ఏజెంటు లైసెన్సులు జారీ చేస్తూ 15.5.2009 తేదీన ఒక సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శిని అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.

ఆ) ప్రభుత్వం అతనిని సస్పెన్షనులో వుంచి, సంబంధిత అధికారిపై ఇప్పటికే చర్యను చేపట్టింది.

శ్రీ కసుకుల జనార్దన్‌రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, నా ప్రశ్నను సూటిగా అడిగాను. హైద్రాబాదులోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటిలో అవినీతి, దుర్వినియోగం జరుగుతుందని అడిగాను. దీనికి మంత్రిగారు

ఒకరిని సస్పెండ్ చేసినట్టుగా సమాధానం చెప్పారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెటులో పెద్దఎత్తున, చైర్మన్‌గారి ఆధ్వర్యంలో నిధుల దుర్వినియోగం, అవినీతి చోటు చేసుకున్న మాట వాస్తవమేనా? గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెటు యార్డుకు ప్రతిరోజు సుమారు 800 లారీలు వస్తుంటాయి, వాటి మీద పర్యవేక్షణ సరిగా లేని మాట వాస్తవమా? వ్యవసాయ మార్కెటులో చైర్మన్, ఇతర కమిటి సభ్యులు ప్రమేయం లేకుండా 25శాతం మార్కెటు ఫీజు మాత్రమే వసూలు చేస్తున్నారు. మిగతాది వారు స్వాహా చేస్తున్నారు. దానిలో దాదాపు 10 నుంచి 12 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతుందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగా కాంట ఏర్పాటు చేయడంలో కూడా భారీ ఎత్తున డబ్బు దుర్వినియోగం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోనే గడ్డి అన్నారం మార్కెటు చాలా పెద్ద మార్కెటు కోట్ల రూపాయలతో కూడుకున్నది. ఇది ఎన్నో విధాల నష్టపోయింది. ప్రభుత్వం కూడా నష్టపోయింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అగ్రికల్చర్‌తోబాటు హార్టీకల్చర్ కూడా డెవలప్ చేశారు. దీనిని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అతి మొత్తంలో డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం కాదా, అయినచో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? నా దగ్గర గత 5 సంవత్సరాల మార్కెట్ పట్టీ వుంది. అది కాకుండా అక్కడ జరుగుతున్న అవినీతికి సంబంధించి తనిఖీలు జరిగాయి. గవర్నమెంటు వాళ్లు ఇష్యూ చేసినవి వాడకుండా ప్రయివేటు తనీఖీ పట్టీలు వాడుతున్నారు. 4 శాతం వసూలు చేయవలసి వుంటే 8 శాతం వసూలు చేస్తున్నారు. అందులో సగం లెక్కలు చూపిస్తున్నట్టు సగం లెక్కలు చూపించనట్లుగా వున్నది. ఇదే కాకుండా మెట్‌వేవ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ వేయింగ్ మిషన్లు ఉన్నాయి. 2008లో 4 మార్కెట్ యార్డులకు 4 మిషన్లు శాంక్షన్ అయినాయి, గడ్డి అన్నారం, గుడిమల్కాపూర్, బోయినపల్లి , దీనికి 8 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినా ఇప్పటి దాకా ఒక్క వెయింగ్ మెషీన్ కూడా వేయలేదు. వేసిన చోట కూడా పనిచేయడం లేదు. దీనివల్ల ప్రభుత్వం ఎన్నో విధాల లాభపడాలని, వచ్చే లారీ, వెళ్లే లారీల విషయాలు తెలుస్తాయని చెప్పి వాడడంలేదు. మంత్రిగారు ఒక్క లైసెన్సు ఇష్యూ చేసామని చెప్పారు, అక్కడ 10 లైసెన్సులు ఇష్యూ చేసినట్లు వున్నది. వీటి మీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు? అక్కడ కొనుగోలుదారులకు అన్యాయం జరుగుతున్నది, తీసుకొచ్చే వాళ్లకు అన్యాయం జరుగుతున్నది, ప్రభుత్వానికి కూడా అన్యాయం జరుగుతున్నది. దీని మీద ఏమి చర్య తీసుకుంటారు?దీని మీద కమీషన్ ఏర్పాటు చేసి మంత్రిగారు చర్య తీసుకుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు చెప్పింది వాస్తవం . ఎందుకంటే నేను గడ్డి అన్నారం మార్కెట్‌కు వెళ్లాను. నల్గొండ జిల్లాలో వున్న బత్తాయి మొత్తం ఈ గడ్డి అన్నారం మార్కెట్‌లో అమ్ముతారు, నిలువ దోపిడి చేస్తున్నారు. ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. బత్తాయి రైతుల నుంచి టన్నుకు క్వింటా చూటు (తరుగు) తీస్తున్నారు. బోర్డు మీద మాత్రం చూటు ఇవ్వకూడదని వుంది, వాళ్లు ఏమో తీసుకుంటున్నారు. ఇది వాస్తవం కాదా? అట్లాంటిది ప్రభుత్వ దృష్టికి ఏమైనా వచ్చిందా, అట్లాంటి వాళ్ల మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అదే విధంగా వ్యాపారస్థులు అంతా సిండికేట్ అయి ధరలను తగిన విధంగా రైతులకు ఇవ్వడంలేదు. సిండికేటు కాకుండా రైతుకు న్యాయమైన ధర అందించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, మార్కెటింగ్ యార్డులలో రైతుల దగ్గర నుంచి చాలా ట్యాక్సి వసూలు చేసిన డబ్బులు బ్యాంకులలో వున్నాయి. గతంలో వాటిని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఆ నిధులు కేటాయించారు. గత 5 సంవత్సరాలుగా కేటాయించడం జరగలేదు. దయచేసి మార్కెటింగ్ యార్డు ఫండ్సు గ్రామీణ రోడ్ల అభివృద్ధికి అప్పచెబుతారా లేదా అనేది మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర్ రాజ నర్సింహ: అధ్యక్షా, జంట నగరాలలో వున్న గడ్డిఅన్నారం మార్కెటు రాష్ట్రంలో అన్నిటి కంటే చాలా పెద్ద ఫ్రూట్ మార్కెట్. ఇది 1986లో మొదలు అయినది, సంవత్సరానికి ఆదాయం సగటున 4 కోట్ల రూపాయలకు పైచిలుకు వుంటుంది. గౌరవ సభ్యులు జనార్దనరెడ్డిగారు గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో జరుగుతున్న అవకతవకల విషయంలో పాయింట్ వైజ్‌గా వివరాలు ఇచ్చారు. ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మార్కెటింగ్‌కు సంబంధించి రాష్ట్రంలో 318 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు వున్నాయి. సెలక్షన్ గ్రేడ్, స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3. కాని ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది సెలక్షన్ గ్రేడ్, స్పెషల్ గ్రేడ్ పైనే. ఆదాయం కోటి రూపాయలు ఆ పైన ఉన్నదో అక్కడ సహజంగానే జీరో బిజినెస్ అనేది జరగకూడదని ఎంత ప్రయత్నం చేసిన ఎంతవరకు నివారించవచ్చు అనేది ప్రధానమైన అంశం. దానికి తోడు వేయింగ్ మిషన్సు కాని ఎరైవల్సు ఎగ్జిస్టింగ్ కాని ఇవి అన్ని పటిష్టపర్చాలి. గడ్డి అన్నారం మార్కెటింగ్‌కు సంబంధించి ఖచ్చితంగా ఈ అంశాలు మా దృష్టికి తీసుకొని వచ్చి, లిఖిత పూర్వకంగా ఇస్తే తక్షణమే దానిపైన ఎంక్వైరీ చేయించి కఠినమైన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రెండవది రాజేంద్ర ప్రసాదు గారు లింక్ రోడ్సు విషయం చెప్పారు. This is a policy decesion of the Government. లింక్ రోడ్సుకు సంబంధించి మార్కెట్ ఫండ్ ఇవ్వడంలేదు. భవిష్యత్తులో దీనిపైన పునారాలోచన చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గడ్డిఅన్నారం, బోయినపల్లి, గుడిమల్కాపూర్, గుంటూరు, ఖమ్మం, వరంగల్ కాని ఫంక్షనల్ మార్కెట్లు, సీజనల్ మార్కెట్లు, సీతారాములు గారిది మంచి ఆలోచన ఒక టీమ్‌గా పెద్ద మార్కెట్లుకు పోయి అక్కడ క్రయ విక్రయాలు ఏ రకంగా జరుగుతున్నది, సక్రమంగా రెవెన్యూ మార్కెట్లకు చెల్లిస్తున్నారా లేదా చూడాలి. అక్కడ జీరో వ్యాపారం నడుస్తున్నది. ఆ జీరో బిజినెస్ ఏ రకంగా మనం అరికట్టాలి, అనే అంశంపైన అందరు గౌరవ సభ్యులను తీసుకొని రెండు మార్కెట్లు సందర్శిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 11.20

<u>ఐ.టి.డి.ఎ లలోని ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ</u>

ప్రశ్న నంబరు 50 (2521)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జి విక్టర్, వితపు బాల సుబ్రమణ్యం

గౌ. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) దీర్ఘకాలం నుండి తాత్కాలిక ప్రాతిపదికపై ఐటిడిఏల కింద పనిచేస్తున్న అట్టి ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా;

(ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు):

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, 2008, సెప్టెంబరు మాసంలో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఐటిడిఏ ఉద్యోగాల క్యాడర్ స్ట్రెంథ్ ఫిక్స్ చేయాలని, చేసిన పిదప, రెగ్యులరైజ్ చేయాలనే నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమేనా? ఆ విధంగా నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమయితే, అది ఇంత వరకు ఎందుకు ఇంప్లిమెంట్ కాలేదు?

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, ఐటిడిఏల్లో ఉన్న పని భారాన్ని దృష్టిలో పెట్టుకుని, దానికి కావలసిన సిబ్బంది నియామకం కోసం గౌ.ముఖ్యమంత్రిగారు రివ్యూ చేసిన మాట వాస్తవం. ఆ రెవ్యూలో వచ్చిన అంశాల మేరకు అక్కడ కావలసిన సిబ్బందిని నియమించడానికి కూడా ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : మంత్రిగారు మాకు ఇచ్చిన సమాధానంలో క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా అని అడిగితే లేదండీ అని చెప్పారు. ఇప్పుడేమో నిర్ణయం తీసుకున్నారంటూ సమావేశం జరిగిందని అంగీకరించారు. ఆ సమావేశంలో “After fixing the cadre strength of the employees of I.T.D.As., the employees belonging to scheduled tribe community working in I.T.D.As., are to be regularized as per the eligibility” అని ఉంది. మరి మాకు ఇచ్చిన సమాధానంలో లేదండీ అనే సమాధానం ఇచ్చారు. మంత్రిగారి సమాధానం సభ్యుల్ని, సభను తప్పుదోవ పట్టించడమవుతుందని నేను భావిస్తున్నాను. మాకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు తగిన చర్య తీసుకోవలసిందిగా ఛైర్మన్‌గారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, వారి ప్రశ్నను తమరు పరిశీలన చేసి, ఆమోదించడం జరిగింది. దీర్ఘకాలం నుండి తాత్కాలిక ప్రాతిపదికపై ఐటిడిఏల కింద పనిచేస్తున్న అక్కడ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా అని వారు ప్రశ్న వేశారు. అందుకు సంబంధించి తీసుకోలేదని చెప్పడం జరిగింది. అలాగే రెండవ ప్రశ్న వేశారు. అయితే వాటి వివరాలేమిటి అని రెండవ ప్రశ్న వేశారు. అందుకు ఉత్పన్నం కాదు అని చెప్పారు. అయితే వివిధ క్యాటిగిరిలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేసిన తర్వాత, వారి నిర్ణయం మేరకు రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, దీన్ని మీరు సీరియస్‌గా పరిగణించాలి. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశపు వివరాలను నేను చదివి వినిపిస్తాను. “By force several employees were being engaged on daily wages on contract and outsourcing basis. The similar appointments made in tribal welfare ashram schools, tribal welfare engineering department etc., have been continued. Therefore, there is every need to continue the services of staff engaged by the I.T.D.As.” It includes all categories of employees engaged. నేను అడిగిన క్యాటగిరిలను ఈ మీటింగ్ కవర్ చేసింది. అయినప్పటికీ లేదండీ అని మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే విధంగా సమాధానం చెప్పడం జరిగిందని నా అభిప్రాయం.

MR. CHAIRMAN: I will go through the records.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : నా దగ్గర దీనికి సంబంధించిన పేపర్లు ఉన్నాయి. కావాలంటే మీకు పంపిస్తాను. మీరు ఎగ్జామిన్ చేయండి.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, ఐటిడిఏల్లో వివిధ క్యాటగిరిల్లో ఉద్యోగస్తులు పనిచేస్తున్న మాట వాస్తవం. అయితే వారు వేసిన ప్రశ్నలో ఏ క్యాటగిరికి సంబంధించిన ఉద్యోగస్తుల సర్వీసుల రెగ్యులరైజ్ కోసం అడిగారు. దానికి సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేస్తే ఖచ్చితంగా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ముఖ్యమంత్రిగారి రెవ్యూలో జరిగిన చర్చల సారాంశంకు అనుగుణంగా ఆదేశాలు ఇచ్చారు. దాన్ని ఇప్పుడు పరిశీలన చేస్తున్నారు. నియామకాల గురించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

## స్వల్పవ్యవధిప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న : 21 F (50A)

సర్వశ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి, కొంపల్లి యాదవరెడ్డి,

గౌ. మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) శారీరక వికలాంగులకు వివిధ ప్రయోజనాలను కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;
(ఆ) అయితే, వాటి వివరాలేమిటి;
(ఇ)ఎస్సీ/ఎస్టీ అత్యాచారాల చట్టం మాదిరిగా, శారీరక వికలాంగుల కోసం ఏదైనా చట్టాన్ని తీసుకు వచ్చే ప్రతిపాదన ఉందా?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కొండా సురేఖ):

(అ) అవునండీ
(ఆ)వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

50-A

~~మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ (డి.డబ్ల్యు) శాఖ~~

**శాసన పరిషత్తు సభ్యులు శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి, శ్రీ కొంపల్లి యాదవ్ రెడ్డి గారలు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 21 - ఎఫ్ ( బి) ఖండానికి సమాధానం**

వికలాంగులైన వ్యక్తులకు ప్రభుత్వం విస్తరింపజేసిన వివిధ ప్రయోజనాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

I. విద్యః

విద్యా సౌకర్యాలను ఈ క్రింది వాటి ద్వారా సమకూర్చడం.

ఎ) 11 ప్రత్యేక నైవాసిక పాఠశాలలలు అంటే 5 అంధుల పాఠశాలలు, 6 బధిర పాఠశాలలు.

బి) అంధులు, బధిరుల కోసం ఒక్కొక్కటి వంతున 2 నైవాసిక జూనియర్ కళాశాలలు. ( 120 మంది విద్యార్థులు)

సి) వికలాంగుల సంక్షేమ శాఖ క్రింద 40 హాస్టళ్ళ ద్వారా విద్యార్థులకు నైవాసిక సదుపాయాలు. పాఠశాల విద్యా శాఖ క్రింద 5 ప్రత్యేక పాఠశాలలు ( 3 వి హెచ్, 2 హెచ్ హెచ్).

డి) ప్రీ - మెట్రిక్ స్కాలర్ షిప్పులు ః-

1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న వికలాంగుల తల్లిదండ్రుల/ సంరక్షకుల ఆదాయం సంవత్సరానికి రూ. 1,00,000/- ల కంటే తక్కువగా వున్న వారికి స్కాలర్ షిప్పులను మంజూరు చేయడమయింది. అంతేకాకుండా శారీరక వికలాంగులైన విద్యార్థులకు నెల ఒక్కింటికి రవాణా

-2-

అలవెన్సులు , ప్రోస్థెటిక్/ ఆర్థోపెడిక్ సాధనాల నిర్వహణ కోసం అలవెన్సులు వంటి ఇతర అలవెన్సులను, అంధులకు రీడర్ అలవెన్సులను మంజూరు చేయడమయింది. అవి ఈ క్రింది విధంగా వున్నాయి.

| | నెల ఒక్కంటికి స్కాలర్ షిప్ | ఇతర అలవెన్సులు | | |
|---|---|---|---|---|
| | | నెల ఒక్కంటికి రవాణా అలవెన్సు (శారీరక వికలాంగులకు మాత్రమే) | నెల ఒక్కంటికి ప్రోస్థెటిక్ /ఆర్థోపెడిక్ సాధనాల నిర్వహణ (శారీరక వికలాంగులకు మాత్రమే) | నెల ఒక్కంటికి రీడర్ల అలవెన్సు ( అంధులకు మాత్రమే) |
| 1 | 2 | 3 | 4 | 5 |
| | రూ.లు | రూ.లు | రూ.లు | రూ.లు |
| I నుండి V వ తరగతి వరకు | 70/- | 50/- | 25/- | 25/- |
| VI వ నుండి VIII వ తరగతి వరకు | 100/- | 50/- | 25/- | 25/- |
| IX నుండి X వ తరగతి వరకు | 182/- | 50/- | 25/- | 50/- |

-3-

ఇ) ఉచితంగా 1వ తరగతి నుండి 10వ తరగతి ( ప్రి - మెట్రిక్) వరకు బ్రెయిలీ లిపిగల పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడమవుతున్నది.

ఎఫ్) వార్షికంగా ఒక్కొక్క విద్యార్థికి రూ. 150/-ల వ్యయంతో శారీరక వికలాంగులు, బధిరులైన హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, అంధులైన విద్యార్థులకు బ్రెయిలీ లిపిలో వ్రాయడం కోసం దలసరి డ్రాయింగు షీట్లను సరఫరా చేయడమవుతున్నది.

జి) కేంద్ర ప్రభుత్వం నుండి సహాయక గ్రాంటు పొందని సంబంధిత ఎన్ జి ఓ లు నడుపుతున్న ప్రత్యేకించబడిన పాఠశాలలలో చేరిన మానసిక వికలాంగులైన పిల్లలకు సంబంధించి తల్లిదండ్రుల / సంరక్షకుల ఆదాయం సంవత్సరానికి రూ. 1,00,000/-లకు తక్కువ గల పిల్లలకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ. 1,000/-ల వంతున స్కాలర్ షిప్పులను మంజూరు చేయడమయింది.

హెచ్) పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులుః-

తల్లిదండ్రుల ఆదాయం రూ. 1,00,000/-ల కంటే తక్కువగా వుండి, ఇంటర్మీడియేట్, ఆ పైబడి తరగతులు చదువుతున్న వికలాంగుల విద్యార్థులకు ఎస్.సి. విద్యార్థులతో సమానంగా క్రింద వివరించిన విధంగా పోస్టు - మెట్రిక్ స్కాలర్ షిప్పులకు అర్హులై వుంటారు.

| వరుస సంఖ్య | గ్రూప్ | హాస్టలర్ | విద్యార్థి నిర్వహణ హాస్టల్ | డేస్కాలర్ |
|---|---|---|---|---|
| 1. | గ్రూప్ - I | 962 | 442 | 429 |
| 2. | గ్రూప్ - II | 682 | 442 | 429 |
| 3. | గ్రూప్ - III | 520 | 325 | 240 |
| 4. | గ్రూప్ - IV | 520 | 325 | 182 |

-4-

ఐ) తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ. 1,00,000/- ల కంటే తక్కువగా వున్న ఐ.టి.ఐ. పాలిటెక్నిక్ విద్యార్థులకు పుస్తకాలను, పరికరాలను సరఫరా చేయడమయింది.

జె) 3-7-2008 తేదీగల డబ్ల్యు. డి., సిడబ్ల్యు డి , డి.డబ్ల్యు ( డి.డబ్ల్యు-1) శాఖ జి.ఓ. ఎం ఎస్. నెం. 21 లో సంవత్సరానికి తల్లిదండ్రుల / సంరక్షకుల ఆదాయం రూ. 1,00,000/-ల కంటే తక్కువ ఆదాయాన్ని కలిగివుండి " ఎ " కేటగిరి సీట్ల కోసం, వృత్తిపరమైన కోర్సులు అంటే ఎం.బి.బి.ఎస్., బి.ఇ., బి. టెక్., ఎం. బి. ఎ., కంప్యూటర్, బి.ఇడి., వంటి కోర్సులను చదువుతున్న విద్యార్థులకు ఎస్.సి . విద్యార్థులతో సమానంగా ట్యూషన్ ఫీజు, ప్రత్యేక ఫీజుల రీయింబర్స్‌మెంటును సమకూర్చడమయింది.

కె) వికలాంగులైన బాలికలకు ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రయోజనాలను సమకూర్చడానికి జిల్లాలో ఏడు కెజిబివి పాఠశాలలను ( విహెచ్ కోసం2, హెచ్ హెచ్ బాలికల కోసం - 5) ఏర్పాటు చేయడమయింది.

(ఎల్) వీటికి అదనంగా, వికలాంగులను ప్రజల ప్రధాన జీవన స్రవంతిలోనికి తీసుకురావడం కోసం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం అనగా డిసెంబరు 3వ తేదీన ప్రతీ సంవత్సరం ఆటలు, నైపుణ్యం, ప్రతిభలో పోటీలను వికలాంగుల కోసం నిర్వహించడమవుతున్నది. తల్లిదండ్రులు / సంరక్షకుల ఆదాయం రూ. 1,00,000/-లకు మించని సంగీత కళాశాలల విద్యార్థులు / ప్రభుత్వ/ ప్రైవేటు ( గుర్తింపు పొందిన) వృత్తిపరమైన వ్యక్తులకు రూ. 1000లకు మించని వ్యయంతో సంగీత పరికరాలను ఉచితంగా సరఫరా చేయడమవుతున్నది.

II. **<u>వికలాంగుల ప్రయోజనం కోసం పాఠశాల విద్యా, ఉన్నత విద్యా శాఖలు చేపట్టిన కార్యక్రమాలుః</u>**

* సర్వశిక్ష అభియాన్ ద్వారా సాధారణ పాఠశాలలలోనికి కలపడం కోసం స్వల్పకాలిక శిక్షణను ఇవ్వడానికి 70 రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

-5-

తీవ్రంగా వికలాంగులైన వ్యక్తులకు కూడిక విద్య క్రింద రక్తబంధువులు, తల్లిదండ్రులకు గృహ ప్రాతిపదిక శిక్షణను ఏర్పాటు చేయడమైనది.

ఎన్ జి ఓ లు 154 పాఠశాలలను నడుపుతున్నాయి. ( అంధులకు 32, బధిరులకు 40, శారీరక వికలాంగులకు 20, మానసిక వికలాంగుల పిల్లలకు 62).

18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఉచిత విద్యను కల్పించడమవుతున్నది.

బడికి పోవుచున్న 1,34,000 పాఠశాల వికలాంగ పిల్లలను పాఠశాల విద్యాశాఖ కూడిక విద్య క్రింద వర్తింప చేసినది.

పాఠశాల విద్యాశాఖ వి హెచ్ కోసం 3, హెచ్ హెచ్ కోసం 2 మొత్తం 5 ప్రత్యేక పాఠశాలలను వికలాంగ విద్యార్థులకు ఏర్పాటు చేయడమైయింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సాధారణ విద్యా సంస్థలోను వికలాంగుల కోసం 3 శాతం సీట్ల రిజర్వేషన్‌ను కల్పిస్తున్నది. ఇదిగాక, విద్యా శాఖ సర్వశిక్షా అభియాన్ ( రాజీవ్ విద్యా మిషన్) ప్రత్యేక అవసరాలతో సాధారణ పిల్లల కోసం ఏకీకృత పాఠశాలలను కూడా నిర్వహిస్తున్నది.

పాఠశాల విద్యా శాఖ క్రింద ఒక్కొక్క జిల్లాకు 5 వంతున అంధులకు 2, బధిరులకు 3 మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 115 ఏకీకృత విద్యా కేంద్రాలను వికలాంగుల కోసం మంజూరు చేయడమయింది.

ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు

-6-

-6-

(i) అంధులైన అభ్యర్థులకు, ఇతర శారీరక వికలాంగులైన అభ్యర్థులందరికీ 30 నిమిషాల అదనపు సమయాన్ని అనుమతిస్తూ, (ii) రేఖా చిత్రాలు, సరిహద్దులు, ప్రదేశాలు వంటి వాటిని సూచించడం నుండి అంధులు, శారీరక వికలాంగులైన అభ్యర్థులను మినహాయిస్తూ, వివరణను మాత్రమే అనుమతిస్తూ, ప్రశ్నలకు పూర్తి వెయిటేజినిస్తూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. ఆ ఉత్తరువులు 27-12-1976 తేదీగల విద్యా ( కె) శాఖ ఎం ఎస్ నెం. 1189 జి.ఓ.లో జారీ అయ్యాయి.

ప్రభుత్వం 19-3-2001 తేదీగల విద్యా ( ఎగ్జామినేషన్‌ల) శాఖ ఎంఎస్. నెం. 33 జి.ఓ.లో 7వ తరగతి, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే వికలాంగ విద్యార్థులకు ఈ క్రింది ప్రయోజనాలను విస్తరింపచేసింది.

* అంధ, బధిర, మూగ విద్యార్థుల కోసం 7వ తరగతి, 10వ తరగతి ఫైనల్ ఎగ్జామినేషన్‌లలో అన్ని సబ్జెక్టులోను అర్హత నిర్ణీత ప్రమాణాలు, ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 20 ( ఇరవై) మార్కులకు తగ్గించడమైంది.

* ఈ విద్యార్థుల విషయంలో అన్ని తరగతులకు పరీక్షలలో జంబ్లింగ్ విధానాన్ని రద్దు చేయడమయింది. శిక్షణ పొందిన టీచర్లు మాత్రమే సమాధాన పత్రాల వాల్యుయేషనుకు హాజరుకావాలి.

* అంధుల కోసం రాసే వ్యక్తి 10వ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి.

ఇంటర్మీడియేట్ చదువుతున్న బధిర అభ్యర్థులను (ఎ) ఎక్జామ్‌నేషన్ ఫీజు చెల్లించడం నుండి మినహాయించడమైనది; (బి) ఇంటర్మీడియేట్ పబ్లిక్ ఎగ్జామినేషన్‌లలో మొదటి, రెండవ సంవత్సరాలకు 30 నిమిషాల అధిక

-7-

-7-

సమయాన్ని ఇవ్వడమైంది; (3) పార్ట్ - I లేదా II క్రింద ఒక భాషను మినహాయించడమైనది. ( హైదరాబాదులోని ఇంటర్మీడియెట్ విద్యామండలి కమీషనర్, కార్యదర్శిగారి 9-4-2002 తేదీ గల ప్రొసీడింగ్‌ల నెం. 81/ ఇ-1/2001-2002).

* డిగ్రీ చదువుతున్న అంధ విద్యార్థులను 18-2-1975 తేదీగల విద్యా ( సి1) శాఖ ఎంఎస్. నెం. 154 జి.ఓ. ద్వారా బోధనా ఫీజు, ఎక్జామినేషన్ ఫీజులను చెల్లించడం నుండి మినహాయించడమైంది.

* ప్రభుత్వం ఇంజనీరింగు, ఫార్మసీ, ఎమ్ బి ఎ , ఎమ్ సి ఎ, కోర్సులను చదువుతున్న వికలాంగుల కోసం ( బధిరులు, శారీరక వికలాంగులు, అంధులు) ఎక్జామినేషన్ ఫీజు చెల్లించడం నుండి మినహాయింపునిస్తూ ప్రయోజనాలను విస్తరింపచేసింది. అంతేగాక ఉత్తీర్ణత మార్కులను ఒక్కొక్క సబ్జెక్టులో 10 శాతాన్ని తగ్గించింది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులు 31-8-2006 తేదీగల ఉన్నత విద్యా ( ఇసి-2) శాఖ ఎంఎస్. నెం. 150 జి.ఓ.లోను, 22-8-2007 తేదీగల అదే శాఖ ఎంఎస్. నెం. 152 జి.ఓ. లోను జారీ అయ్యాయి.

* ఎక్జామినేషన్ల సమయంలో అంధులైన విద్యార్థులకు వ్రాసే వ్యక్తిని సమకూర్చడమవుతున్నది. ఇంటర్మీడియెట్ నుండి వృత్తి విద్యా కోర్సు వరకు నెలకు ఒక్కొక్కరికి రూ. 50 నుండి రూ. 100 వరకు రీడర్ల అలవెన్సును కూడా వారికి సమకూర్చడమవుతున్నది.

<u>ఆర్థిక పునరావాసం</u> :-

ఈ పథకం క్రింద వికలాంగ వ్యక్తులు జీవించడానికి వీలుగా వార్షిక ఆదాయం రూ. 11,000 లకు మించని తల్లిదండ్రులు, సంరక్షకులు గల వారికి ఒక్కొక్క విద్యార్థికి రూ. 3,000 మించకుండా సబ్సిడీని మంజూరు చేయడమయింది.

-8-

2007-08 సంవత్సరానికి ప్రభుత్వం రూ.88,00,000/- మొత్తాన్ని కేటాయించగా, జిల్లాలకు రూ.77,04,000/- ల మొత్తాన్ని విడుదల చేసింది. 2388 మంది వికలాంగులకు, వర్తింపచేస్తూ రూ.71,64,000/-లను ఖర్చు చేయడం జరిగింది.

2008-09 సంవత్సరానికి ప్రభుత్వం రూ.1,98,00,000/- ల మొత్తాన్ని కేటాయించి, జిల్లాలకు రూ.99,10,000/- ల మొత్తాన్ని మొదటి, రెండవ త్రైమాసికాలకు విడుదల చేయడమయింది. 2405 మంది వికలాంగులకు వర్తింపచేస్తూ రూ.72,14,000/- ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

**(iv) సాధారణ వ్యక్తుల, వికలాంగుల మధ్య జరిగే వివాహాలకు ప్రోత్సాహక అవార్డులు:**

సామాజిక సమగ్రతను ప్రోత్సహించడానికి వీలుగా సాధారణ వ్యక్తి , కనీసం 40 శాతం అంగవైకల్యం గల వికలాంగ వ్యక్తిని 1-4-2008 తరువాత వివాహం చేసుకున్నట్లయితే, రూ. 10,000/-ల మొత్తాన్ని ప్రోత్సాహకంగా మంజూరు చేస్తుంది.

**(V) టైపురైటింగ్, షార్ట్‌హాండ్ పరీక్షలు, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్**

తల్లిదండ్రులు/సంరక్షకుల ఆదాయం ఏడాదికి రూ.1,00,000/- ల కంటే తక్కువ ఆదాయం గల వికలాంగులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి వీలుగా ఈ పథకాన్ని మంజూరు చేయడమవుతున్నది.

**(vi) పెట్రోలు/డీజిలు కొనుగోలు:**

ఏడాదికి రూ.24,000/- ల వరకు ఆదాయాన్ని కలిగివుండి, మోటారుతో నడిచే వాహనాలకు స్వంతదారులయిన వికలాంగులకు డ్యూటీ ప్రదేశానికి వెళ్లడానికి, అక్కడినుండి వారి నివాసానికి తిరిగి వెళ్లడానికి, 2 హార్సుపవర్ వాహనానికి 15 లీటర్లు, 2 హార్సుపవర్ కంటే పైబడి వున్న వాహనానికి 25 లీటర్ల మేరకు పెట్రోలు/డీజిలు కొనుగోలుకు అయిన వాస్తవ వ్యయంపై 50 శాతం సబ్సిడీని మంజూరు చేస్తున్నారు. 2008-09 సంవత్సరంలో ఈ పద్దు

...9.,

క్రింద ప్రభుత్వం రూ.49,000/- ల మొత్తాన్ని కేటాయించింది. ఇందులో రూ.36,000/-ల మొత్తాన్ని జిల్లాలకు విడుదల చేయడమయింది. పథకం క్రింద 20 మంది వికలాంగులకు వర్తింప చేస్తూ రూ.24,000/-ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

**(vii) పింఛన్లు:**

దారిద్ర్యరేఖకు దిగువన వుండి వయస్సుతో సంబంధం లేకుండా అశక్తులయిన వ్యక్తులకు పింఛన్లను మంజూరు చేయడమవుతున్నది. ఈ పథకం క్రింద అశక్తులయిన 7,90,471 మంది వ్యక్తులకు నెలకు రూ.500/- ల ఫించనును మంజూరు చేస్తున్నారు. నెలకు రూ.39,52,35,500/- ల మొత్తాన్ని, ఏడాదికి రూ.474,28,26,000/- ల మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారు.

**(viii) నివారణ, అశక్తతలను గుర్తించడం కోసం వికలాంగులకు ప్రయోజనాలు:**

* అశక్తతలను నివారించడానికి పల్స్ పోలియో ఇమ్యూనైజేషను కార్యక్రమం, కుష్టు నిర్మూలన కార్యక్రమం, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, సమగ్ర శిశు అభివృద్ధి సేవలు, అనుబంధ పౌష్టికాహార కార్యక్రమాలను చేపట్టడమయింది.

* వికలాంగులు, సీనియరు సిటీజన్లు కలిగి వున్న అశక్తతలను గుర్తించడానికి మల్టీపర్పస్ గుర్తింపు శిబిరాలను నిర్వహిస్తున్నారు.

**(ix) ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ:**

1. సాంకేతిక, సాంకేతికయేతర, ఒకేషనల్ కోర్సులలో శిక్షణ, ప్రొడక్షన్ కేంద్రాల ద్వారా ఉద్యోగ ప్రాధాన్యతా ఒకేషనల్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడమవుతున్నది.

2. బ్లైండ్ స్టిక్స్, క్రట్చస్, వీలుచైర్సు, ట్రై సైకిల్సు, కాలిపర్స్, వినికిడి సాధనాలు మొదలగు వంటి సాధనాలు, ఉపకరణాలను అవసరం గల వికలాంగులకు సరఫరా చేయడమవుతున్నది.

...10,

- 10 -

3. టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్స్ ద్వారా విద్య.
4. బెయిలీ ప్రెస్ అంధుల కోసం పుస్తకాల ప్రచురణను చేపడుతుంది.
5. అంధులకోసం, జాస్ (జె.ఏ.డబ్ల్యు.ఎస్) సాఫ్ట్‌వేర్ మొదలగు వాటి ద్వారా కంప్యూటర్లను ప్రవేశ పెట్టడం మొదలగు వాటిని అభివృద్ధి పరచడమయింది.

**(X) రిజర్వేషన్లుః**

* ఎపిఎస్ఆర్‌టిసి, వయస్సుతో సంబంధం లేకుండా, వికలాంగులందరికీ నగరం, సబ్ అర్బన్ ప్రాంతాల పరిధిలోపు ప్రయాణించడానికి ఉచిత బస్ పాసులను, గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం రాయితీ పాస్‌లను సమకూరుస్తున్నది. దీనితో పాటు శారీరక వికలాంగ విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి నెలకు రూ.50/- ల చొప్పున రవాణా భత్యాన్ని కూడా సమకూర్చడమవుతున్నది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూపు సి అండ్ డి పదవుల కోసం 28-9-1992 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ (డబ్ల్యుహెచ్ డిస్క్) కార్మిక శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 145 ద్వారా వికలాంగులు నిర్వహించగల ఉద్యోగాలను గుర్తించింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూపు ఎ & బి పదవుల కోసం గ్రూపు-1, గ్రూపు-2 లలో వరుసగా 19-10-2006 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 297 ద్వారాను, 13-4-2007 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమం (డిడబ్ల్యు.) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 106 ద్వారాను వికలాంగులకు రిజర్వేషన్లను సమకూర్చింది.

* 30-7-1991 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ వికలాంగుల సంక్షేమ, కార్మిక (డబ్ల్యుహెచ్. డిస్క్) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 115 ద్వారా అంధులు, బధిరులు, శారీరక వికలాంగులకు రిజర్వేషనును 1 ః1 ః1 దామాషాలో విభజిస్తూ ఉపాధి రంగంలో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్‌ను సమకూర్చడమయింది.

...11.,

* 20-5-2002 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 24 ద్వారా వికలాంగులకు స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు పర్చేందుకు అన్ని శాఖలు వారి బడ్జెటులో 3 శాతాన్ని ప్రత్యేకించాలని ఆదేశించడమయింది.

* సర్వీసులలో పదవుల రిజర్వేషన్లను, వయస్సు రాయితీలను 29-4-2002 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 21 ద్వారా మరో 10 సంవత్సరాలు పొడిగించడమయింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 26-2-2002 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 9 ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో వికలాంగుల కోసం రిజర్వ్ చేసిన బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేసేందుకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించింది. స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ గడువును ఎప్పటికప్పుడు 31-3-2010 తేదీవరకు పొడిగించడమయింది. ఈ తేదీవరకు స్పెషల్ రిక్రూట్‌మెంటు డ్రైవ్ ద్వారా 2569 మంది వికలాంగులను రిక్రూట్ చేయడమయింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 9-1-2002 తేదీగల మహిళాభ్యుదయం, వికలాంగుల (డిడబ్ల్యు) సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 1 ద్వారా పిడబ్ల్యుడి ల ప్రయోజనం కోసం పేదరిక నిర్మూలన పథకాలన్నిటిలో భౌతిక, ఆర్థిక అంశాల వర్తింపులో 3 శాతం తక్కువ కాకుండా రిజర్వ్ చేయాలని అన్ని శాఖలు, స్థానిక సంస్థలను ఆదేశించింది.

**(Xi) అంతేకాక, ఈ క్రింది ఉత్తరువులను కూడా ప్రభుత్వం విడుదల చేసింది:**

(i) 27-3-2008 తేదీగల గృహనిర్మాణ (ఆర్‌హెచ్.1) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 106 లో రాష్ట్రంలోని గృహనిర్మాణ పథకాలలో వికలాంగులకు కొన్ని ప్రయోజనాలను సమకూర్చడం.

(ii) 10-4-2008 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 9 ద్వారా అర్హతగల వికలాంగ విద్యార్థులకు కొన్ని పథకాలను మంజూరు చేయడం కోసం తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయ పరిమితిని రూ.1,00,000/- లకు పెంచడం.

...12.,

* 20-5-2002 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 24 ద్వారా వికలాంగులకు స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు పర్చేందుకు అన్ని శాఖలు వారి బడ్జెటులో 3 శాతాన్ని ప్రత్యేకించాలని ఆదేశించడమయింది.

* సర్వీసులలో పదవుల రిజర్వేషన్లను, వయస్సు రాయితీలను 29-4-2002 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 21 ద్వారా మరో 10 సంవత్సరాలు పొడిగించడమయింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 26-2-2002 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 9 ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో వికలాంగుల కోసం రిజర్వ్ చేసిన బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేసేందుకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించింది. స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ గడువును ఎప్పటికప్పుడు 31-3-2010 తేదీవరకు పొడిగించడమయింది. ఈ తేదీవరకు స్పెషల్ రిక్రూట్‌మెంటు డ్రైవ్ ద్వారా 2569 మంది వికలాంగులను రిక్రూట్ చేయడమయింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 9-1-2002 తేదీగల మహిళాభ్యుదయం, వికలాంగుల (డిడబ్ల్యు) సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 1 ద్వారా పిడబ్ల్యుడి ల ప్రయోజనం కోసం పేదరిక నిర్మూలన పథకాలన్నిటిలో భౌతిక, ఆర్థిక అంశాల వర్తింపులో 3 శాతం తక్కువ కాకుండా రిజర్వ్ చేయాలని అన్ని శాఖలు, స్థానిక సంస్థలను ఆదేశించింది.

(Xi) **అంతేకాక, ఈ క్రింది ఉత్తరువులను కూడా ప్రభుత్వం విడుదల చేసింది:**

(i) 27-3-2008 తేదీగల గృహనిర్మాణ (ఆర్‌హెచ్.1) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 106 లో రాష్ట్రంలోని గృహనిర్మాణ పథకాలలో వికలాంగులకు కొన్ని ప్రయోజనాలను సమకూర్చడం.

(ii) 10-4-2008 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 9 ద్వారా అర్హతగల వికలాంగ విద్యార్థులకు కొన్ని పథకాలను మంజూరు చేయడం కోసం తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయ పరిమితిని రూ.1,00,000/- లకు పెంచడం.

...12.,

(viii) అశక్తత స్థాయిని బట్టి వికలాంగులకు పింఛను రేటును పెంచడం, నెలకు రూ.500/- ల చొప్పున వికలాంగ పింఛను దారులందరికీ పెంచిన రేటుతో పింఛనును పంపిణీ చేయవలసిందిగా 14-11-2008 తేదీగల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి-2) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 454 ద్వారా ఆదేశించడమయింది.

(ix) ఆరు సంవత్సరాల వయస్సు లోపు బధిరులప్రయోజనం కోసం కొక్లయిర్ ఇంప్లాంట్ సర్జరీ పథకాన్ని ఆరోగ్యశ్రీ-1 లో చేర్చడమయింది.

కొండా సురేఖ
మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం,
వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి.

(ఇ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి నుండి సమాధానాలు చాలా వివరంగా అందాయి. కాని అవన్నీ సరిగా ఇంప్లిమెంట్ అవుతున్నాయా లేదా అనేదే డౌట్. మీ ద్వారా మంత్రిగారిని అడిగేది - The Committee on Welfare of Woman and Child Welfare and Disabled Welfare of A.P. Legislature in its report for the year 2007-2008 కొన్ని రికమెండేషన్స్ చేసింది. వాటిని ఎంతవరకు ఇంప్లిమెంట్ చేస్తున్నారు, ఇంప్లిమెంట్ చేయని వాటిని ఎన్ని రోజుల్లోగా ఇంప్లిమెంట్ చేస్తారు?

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం వికలాంగుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఈ జవాబు ద్వారా మనందరికీ అర్థమవుతోంది. దానికి నేను ప్రభుత్వాన్ని ఎంతో అభినందిస్తున్నాను. కాని సమాధానంలో physically challenged పిల్లలకు వాక్ స్టిక్స్, రీడర్స్ వంటి కొనుగోలు కొరకు కొన్ని ప్రత్యేక అలవెన్సులున్నాయి. అయితే వాటి కొరకు వీరికి నెలకు రూ. 25 లు మాత్రమే ఇస్తున్నారు. అది చాలా తక్కువ. కాబట్టి ఆ అలవెన్సును పెంచే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదైనా ఉందా? ఇంకొక విషయం ఏమిటంటే, సంవత్సరానికి వీరికి వేయి రూ.ల చొప్పున స్కాలర్‌షిప్పు ఇస్తున్నారు. అది కూడా చాలా తక్కువ మొత్తం అని నేను అనుకుంటున్నాను. దాన్ని కూడా పెంచే ఉద్దేశ్యం ఏమైనా ఉందా? ఇవన్నీ కాకుండా, ముఖ్యంగా, 12 సంవత్సరాల లోపు వికలాంగులు చాలా బాధ పడుతున్నారు. వీరి కోసం స్వీడన్‌లో ఒక ప్రత్యేక ఇనిస్టిట్యూట్ నడుపుతున్నారు. అది స్కూల్ కమ్ హాస్పిటల్. దాని రిజల్టు చాలా బాగా ఉందని ఈ మధ్యనే వచ్చిన రిపోర్టులో తేలింది. 60 నుండి 72 శాతం వరకు పన్నెండు సంవత్సరాల పిల్లల్లో physically challenges తగ్గిపోయాయని ఆ రిపోర్టులో ఉంది. కాబట్టి అటువంటి ఇనిస్టిట్యూట్‌ను మన రాష్ట్రంలో పెడితే బాగుంటుంది. అక్కడ నిర్వహిస్తున్న ఇనిస్టిట్యూట్ స్కూలే కాకుండా రోగాల్ని కూడా ట్రీట్ చేస్తూంటారు. కాబట్టి అటువంటి దాన్ని ఇక్కడ కూడా ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? చేస్తే బాగుంటుదని నా అభిప్రాయం.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, Physically Handicapped allowance ను సెలవుల్లో ఇవ్వడం లేదు. అంటే సెలవుల్లో వీరు ప్రయాణం చేయరని ప్రభుత్వ ఉద్దేశమా? సెలవుల్లో కూడా ఈ అలవెన్సు తప్పకుండా మంజూరు చేసే విధానం ప్రభుత్వం దగ్గర ఏదైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, వికలాంగుల బాలికలకు ప్రైమరీ విద్యను అందించడానికి గాను ఏడు కె.జి.బి.వి. పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రిగారి సమాధానంలో ఉంది. ఈ ఏడే కాకుండా, అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అదనంగా కెజిబివి పాఠశాలల సంఖ్య పెంచే అవకాశం ఉందా? తర్వాత ఎన్‌జిఓలు 154 పాఠశాలలు నిర్వహిస్తున్నారని, అందులో 32 బధిరులకు సంబంధించినవి ఉన్నాయని అన్నారు. ఇటువంటి ఎన్జీవోలు నడిపే విద్యా సంస్థలు ప్రభుత్వం వైపు నుండి ఏమైనా నిధులు ఇస్తున్నారా, లేకపోతే వారే తమ స్వంత నిధులతో నిర్వహిస్తున్నారా?

ఉ. 11.30

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, 2007-08లో వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీవారు కొన్ని సూచనలు చేశారని అన్నారు. దానికి రెవ్యూ ఏర్పాటుచేసి ఇంప్లిమెంట్ చేయించి తప్పకుండా పూర్తిచేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను. యాదవరెడ్డిగారు ఒకటి అడిగారు. హ్యాండీక్యాప్డ్ పిల్లలకు స్కాలర్‌షిప్, రీడింగ్ ఎలవెన్స్ పెంచే

ఆలోచన ఉందా అన్నారు. అటువంటి ఆలోచన ప్రభుత్వం వద్ద ఇప్పుడులేదు. వికలాంగులకు స్వీడన్‌లో స్కూల్ కమ్ హాస్పిటల్ నడుపుతున్నారనే మాట కూడా చెప్పడం జరిగింది. వీటికి సంబంధించి వివరాలు ఇస్తే గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకునిపోయి, వారి సలహా తీసుకుని ఫర్‌దర్‌గా ఇంప్లిమెంటేషన్‌కు ముందుకు పోతామని తెలియజేస్తున్నాను. మోహన్ రెడ్డిగారు హాలిడేస్‌లో కూడా వారికి ఎలవెన్స్ ఇచ్చే ఆలోచన ఉందా అని అడిగారు. మనం వారు చదువుకునే సమయంలోనే ఇస్తాము. హాలిడేస్‌లో వారికి ఇచ్చే అవకాశం లేదని తెలియజేస్తున్నాను. కస్తూరిబా విద్యాలయాలు పెంచే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదు. ఇప్పటికి 7 నడుస్తున్నాయి. వీటిని సక్రమంగా నడిపించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. 150 మంది ఎన్‌జివోలకు ఫండ్స్ కేటాయింపు గురించి అడిగారు. దాదాపు ఫండ్స్ అన్నీ కూడా సెంట్రల్ గవర్నమెంట్ నుండి రావడం జరుగుతుంది. దానికి సంబంధించి రిపోర్టు ఇస్తే తప్పకుండా కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి గ్రాంట్ ఇన్ ఎయిడ్ తీసుకునివచ్చేవిధంగా చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది, కన్వెన్షన్ అనేది ఉంది. ఇందులో 50 ఆర్టికల్స్ ఉన్నాయి. దీనిపై భారతప్రభుత్వం సైన్ చేసింది. ఆర్టికల్ 29 లో పొలిటికల్ అండ్ పబ్లిక్ లైఫ్‌లో అవకాశం ఇవ్వాలని ఉంది. హ్యూమన్ రైట్స్ కమీషన్ ముందు ఇది ప్రస్తావనకు వచ్చింది. అందులో ఏవి ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు? తప్పకుండా అది ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా, వారికి 3 శాతం ఫండ్స్ వెచ్చించేవిధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, అన్ని శాఖలకు 3 శాతం నిధులు రిజర్వేషన్ తప్పకుండా అమలుచేయాలని ఆదేశాలు ఇచ్చాము. పొలిటికల్‌కు సంబంధించి ఫైల్ మూవ్ చేశాము. వీలయినంత త్వరలో కన్సిడర్ చేస్తాము.

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 22 – ఇ (50 బి)

శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రుతుపవనాలు జాప్యం కావడం, అస్థిరత వల్ల2009 ఖరీఫ్ పంటలపై ప్రతికూల ప్రభావం ఏర్పడిన విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;
ఇ) రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులను సరఫరా చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి);

అ) ఈతేదీనాటికి 292.9 మి.మీ ల సాధారణ వర్షాపాతానికి గాను149.5 మి.మీల తక్కువ వర్షపాతం నమోదుకావడం వల్ల, కొన్ని జిల్లాల్లో వర్షాధార పంటలు తేమ లోపించడం/ఎండిపోయిన/పెరుగుదలలేకుండా గిడసబారడం వంటి లక్షణాలతో వున్నాయి.

ఆ) మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, కృష్ణా, ప్రకాశం, కర్నూలు, గుంటూరు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో పప్పుధాన్యాలు, జొన్న, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, ఆముదం వంటి వర్షాధార పంటలు తేమలోపించడం/ఎండిపోయిన/పెరుగుదల లేకుండా గిడసబారడం వంటి లక్షణాలతో వున్నాయి.
ఇ) రైతులకు సబ్సిడైజ్డు విత్తనాలు, ఎరువులను అందుబాటులో వుంచడమవుతున్నది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు సరఫరా చేస్తామని అంటున్నారు. కానీ ఇంతవరకు అవి ఎక్కడా అందలేదు. అదేవిధంగా మా నల్గొండ జిల్లాలో కందుల విత్తనాలు 500 క్వింటాల్స్ అవసరం ఉంటే 500 కిలోలు వచ్చాయి. ఆముదాలు 350 క్వింటాళ్లు అవసరం ఉంటే ఇప్పటికీ విత్తనాలు లేవు. ఈ పరిస్థితి ఉంటే రైతులకు న్యాయం ఎట్లా జరుగుతుంది, అవసరాలకు అనుగుణంగా సకాలంలో విత్తనాలు సప్లయి చేస్తారా? ఇప్పటివరకు అలాంటి పరిస్థితి లేదు. రెండవ అంశం, ఇప్పటికే విత్తనాలు వేసినవి ఎండిపోయినాయి. విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? విత్తనాలను కూడా ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం నుండి తగిన సమాధానం రావాలని కోరుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకటబాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మీద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని అడిగేది మేఘమథనం ఫలితాలు ఎంతవరకు వచ్చాయి? వర్షాలు పడడం లేదు. వారం పదిరోజుల క్రితం మంత్రిగారు జెండా వూపినట్లుగా చూశాము. మంత్రిగారు మరి వాసదేవుడు వారిపార్టీలోకి వచ్చారని అన్నారు. ఇప్పుడు రఘువీరారెడ్డిగారి మీద కోపంతో, రాజశేఖర రెడ్డిగారి మీద కోపంతో వారి పార్టీనుండి బయటకు వెళ్లాడా? మేఘాలలోకి విమానం పంపారు. దేవుడిని తెచ్చే ప్రయత్నం చేస్తున్నారా ?

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) : అధ్యక్షా, రైతాంగానికి సబ్సిడీలతోపాటు విత్తనాలు ఎరువులు ఇస్తామని అన్నారు. ఇంతవరకు మన రాష్ట్ర ప్రభుత్వం తరపున విత్తనానికి ఎంత సబ్సిడీ ఇచ్చారు, రైతులకు మొత్తం ఎంత సబ్సిడీ ఇవ్వడం జరిగిందని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. గత 9 సంవత్సరాల టిడిపి పరిపాలనలో విత్తనాలకు ఎంత సబ్సిడీ ఇచ్చారు, ఎరువులకు ఎంత సబ్సిడీ ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు సమాధానంలో వర్షాభావ పరిస్థితులలో ఖరీఫ్ సీజన్ ఉన్న నేపథ్యంలో ఎసెస్‌మెంట్‌చేసి రిపోర్టు తెప్పించుకుని కేంద్రం నుండి పెద్దఎత్తున సహాయం కోరాల్సిన పరిస్థితి ఉంది. రాజశేఖరరెడ్డిగారు అన్ని వేస్ అండ్ మీన్స్ ద్వారా చేస్తున్నారు. సబ్జక్టు డీవియేట్ కావడంలేదు. పెద్దమనుషులు వరుణదేవుడికి కోపం వచ్చిందని అంటున్నారు. యాగాలు చేస్తున్నాము, పూజలు చేస్తున్నాము, వరణదేవుడికి కోపం పోతుందని ఆశిస్తాము. ఈ పరిస్థితిని ఎసెస్‌చేస్తారా? ఇప్పటికే చాలాచోట్ల ఇబ్బంది ఉంది. కరువు పరిస్థితులు ఉన్నాయి. ఖరీఫ్‌లో విత్తనాలకు సబ్సిడీలు పెంచి, యుద్ధప్రాతిపదికన రైతాంగాన్ని ఆదుకునే చర్యలు చేపడతారా? ఎప్పటిలాగా చేపడతారు, ఏమన్నా ప్రణాళిక ఉందా?

శ్రీ ఎస్. జగదీశ్వర రెడ్డి (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులలో మహబూబ్‌నగర్‌పైన చాలా తీవ్రమైన ప్రభావం చూపించింది. ఈరోజు వరకు కూడా 25 నుండి 30 శాతం కంటే ఎక్కువ వర్షం పడలేదు. జిల్లాలో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితులపైన ఈ మధ్య జరిగిన జడ్‌పి సమావేశంలో

ఒక తీర్మానంచేసి మొత్తం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వానికి పంపడం జరిగింది. దీని విషయమైన ప్రభుత్వం ఏమన్నా ఆలోచన చేసి జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటిస్తుందా అని అడుగుతున్నాను. అక్కడ పశుగ్రాసానికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. దీనికి ప్రయత్నం చేస్తారా?

మ.11.40

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాదు) : సర్, మా దగ్గర కంది విత్తనాలు ఎన్ని ఇచ్చారు, ఎప్పుడు వేస్తారు, కందులు వేసేందుకు సమయం వుందా? ముఖ్యమంత్రి గారు ఆశ పెట్టారు. కందిపప్పు ధర పెరిగిపోయిందని అంటే విత్తనాలు ఇస్తాము, కందులు వస్తాయి, ధరలు తగ్గుతాయని చెప్పారు. కంది విత్తనాలను ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సర్, నేను సమాధానం చెప్పిన తరువాత ఎం.వి. రావు గారు మాట్లాడతారు, వారికి ఒక్క అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN: I will agree with you. Dr.M.V.Rao, you want to put the supplementary now or later? You have to take initiative to all the supplementary. You have to accustom to the system of the House.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నార్మల్‌గా అయితే ఈపాటికి 48.33 లక్షల హెక్టార్లలో పంటల సాగు కావలసి వుండేది. కాని వర్షాభావం వల్ల ఇంత వరకూ 34.37 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగు జరిగింది. అంటే 14 లక్షల హెక్టార్లలో తక్కువగా సాగు జరిగింది.

గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేసినట్లుగా వర్షాలు తక్కువ రావడం వల్ల మరింత విస్తీర్ణంలో ఇప్పటికే సాగు కావలసింది అవకపోవడం ఒకటైతే, వేసిన పంటలు కూడా డ్రై అయిపోయే పరిస్థితి వుంది. దీనికి సంబంధించి ఒక్క వేరుశనగకు సంబంధించి మాత్రమే రైతు ప్రొటెక్ట్ చేసుకునేందుకు అవకాశం వుందని వ్యవశాయ శాఖ, యూనివర్సిటీ చెప్పడంతో మేము మా సిబ్బందిని కూడా అప్రమత్తం చేసాము. గ్రౌండ్‌నట్ వున్న చోట్ల 2 శాతం యూరియా స్ప్రే చేస్తే ఇప్పుడు డ్రై అయ్యేది, మరొక వారం పది రోజుల పాటు తట్టుకునే అవకాశం వుంటుంది.

మిగిలిన ఆల్టర్‌నేట్ క్రాప్స్‌కు సంబంధించిన పరిస్థితిని గురించి కూడా అడిగారు. ఇప్పటికే ఆల్టర్‌నేట్ క్రాప్స్ గురించి రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాలలో సీజనులో వేసే అదను దాటిపోతోంది కాబట్టి ప్రత్యామ్నాయ విత్తనం వేయాలని యూనివర్సిటీ వారు గైడ్ చేయడం జరిగింది, 20000 క్వింటాళ్లను అక్కడకు పంపించడం జరిగింది. 10, 11 జిల్లాలలో కూడా ప్రత్యామ్నాయ పంటకు విత్తనాలు ఆగస్టు 15 తరువాత అవసరం వస్తుందని వ్యవసాయ శాఖ యూనివర్సిటీ వారు చెప్పడం జరిగింది. దానికి లక్ష క్వింటాళ్ల విత్తనం మా వద్ద తయారుగా వుంది, దానిని కూడా పంపించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు కందులు గురించి అడిగారు. నల్గొండలో మొదట ప్లాన్ చేసింది, 900 క్వింటాళ్లు. కాని మేము పొసెస్ చేసింది 1200 క్వింటాళ్లు. ఇప్పటికే దాదాపు డిస్ట్రిబ్యూషన్ కూడా పూర్తయింది. రాష్ట్రం మొత్తం 15000 క్వింటాళ్ల కంది విత్తనాన్ని సబ్సిడీతో మేము ఫస్ట్ ఫేజ్‌లో సరఫరా చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి

గారు కందిపప్పు ధర పెరిగిపోవడం వల్ల, అదే విధంగా విస్తీర్ణం పెంచాలి కాబట్టి వారికి కనీస మద్దతు ధరను పెంచాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానికి మరొక రూ.1000 కలిపి ఇవ్వాలనే కీలక నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. రూ.2000 భారత ప్రభుత్వం ఇస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం మరొక రూ.1000 కలిపి దానిని రూ.3000 చేయడం జరిగింది. సీడ్‌ను ఇంకా ఎక్కువ చేయాలని 15000 క్వింటాళ్లకు బదులుగా 30000 క్వింటాళ్లు పెట్టాము. నల్గొండలో ఇంకా ఎక్కువ అవసరం వస్తే ఇస్తాము. రూ.67 కిలో వుంటే రూ.23 లకు ఇస్తున్నాము. అంటే 2/3 వంతు సబ్సిడీని అందులో ఇస్తున్నాము.

ప్రత్యామ్నాయ విత్తనానికి కాని, ప్రత్యామ్నాయ ఎరువులకు సంబంధించి ఏ విధమైన ఇబ్బందీ లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అట్లాగే మేము ఇచ్చేది షార్ట్ డ్యూరేషన్ సీడ్. యూనివర్సిటీ వారు ఏ జిల్లాలో ఏమి అవసరమవుతుందని రికమండ్ చేస్తున్నారో, అవి రెడీగా పెట్టుకున్నాము. వాటిని అవసరమైనపుడు, అవసరమైన చోట్లకు పంపించడం జరుగుతుంది.

అట్లాగే ఎరువుల గురించి అడగడం జరిగింది. ఎరువులకు సంబంధించి, ఉదాహరణకు 1, 2 విషయాలు చెబుతాను. డిఎపి ఒక బస్తాను రైతు రూ.486 లకు రైతు కొంటున్నాడు. 50 కిలోల బస్తా మీద భారత ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రూ.650. గతంలో ఇంతకు ముందు రూ.210 మాత్రమే సబ్సిడీని ఇచ్చేవారు. అదే విధంగా 50 కిలోల యూరియా బస్తా మీద గతంలో రూ.600 మాత్రమే సబ్సిడీ వుంటే ఇప్పుడు 50 కిలోల యూరియా బస్తా మీద రూ.1550 భారత ప్రభుత్వం ఇస్తోంది. అట్లాగే కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి గతంలో కేవలం రూ.179 మాత్రమే ఒక బస్తా మీద సబ్సిడీ వుంటే దానిని ఈ రోజు రూ.998 భారత ప్రభుత్వం భరిస్తోంది.

గతంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ.15000 కోట్లు భారత ప్రభుత్వం కెమికల్ ఫెర్టిలైజర్ల మీద సబ్సిడీ ఇస్తే, గత సంవత్సరం మా ప్రభుత్వం, అంటే భారత ప్రభుత్వం రూ.1.30 లక్షల కోట్ల సబ్సిడీని భరించింది. ఇప్పుడు అంతర్జాతీయంగా కొంత తగ్గడం వల్ల లక్ష కోట్ల రూపాయల వరకూ ఈ సంవత్సరం సబ్సిడీ వుంటుందని ఢిల్లీలో వారు చెబుతున్న మాట. దానిని కొనసాగిస్తాము, ఎరువులకు ఎటువంటి కొరతా లేదు. అట్లాగే వర్షాలు తక్కువ పడ్డాయి కాబట్టి కరువు జిల్లాగా ప్రకటించాలని, పశుగ్రాసం ఇవ్వాలని అంటున్నారు.

హైదరాబాదును వదిలిపెట్టి మిగిలిన 22 జిల్లాలు వుంటే, అందులో 9 జిల్లాలలో మరీ భయంకరంగా పరిస్థితులు వున్నాయి. రేపు ముఖ్యమంత్రి గారు 11 గంటలకు ఒక సమావేశం ఏర్పాటు చేసారు. అందులో అగ్రికల్చర్ శాఖ వారు, యూనివర్సిటీ వారు, రెవిన్యూ శాఖ వారు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వారు, యానిమల్ హజ్బెండరీ శాఖ వారు, వీరందరూ కూడా పాల్గొంటారు.

నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేసేది, కరువు జిల్లాగా ప్రకటించకపోయినా, కరువు జిల్లాగా ప్రకటించినపుడు ఏ చర్యలైతే ప్రభుత్వం తీసుకోవాలో ఆ చర్యలను ఇప్పటికే చేపట్టి తీసుకోవడం జరుగుతోంది. అవి ఏమిటనేది మీకందరికీ తెలుసు. కూలీలకు పని కల్పించడం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అది కొనసాగుతోంది. మరింత పగడ్బందీగా, పొలాలలో వారు పని చేయలేరు కాబట్టి ఎట్లా చేద్దామనేది ముఖ్యమంత్రి గారు ఒక డైరక్షన్ ఇస్తారు. ఇక త్రాగునీటి సమస్య వస్తుంది. దాని నివారణకు మదనపల్లె, చిత్తూరు వంటి మునిసిపాలిటీలలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన నిధులను ఇచ్చారు. మిగిలిన చోట్ల కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు.

ఫాడర్‌కు సంబంధించిన అవైలబిలిటీ, రాష్ట్రం మొత్తం మీద ఎట్లా వుంది, ఎందుకంటే వర్షాలు వచ్చి వుంటే ఈ పరిస్థితి వచ్చి వుండేది కాదు, మా అధికారులందరూ ఆ వివరాలనుకూడా తెచ్చుకున్నారు. రేపు జరిగే సమావేశంలో ఆ కీలకమైన నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుంది. ఈ కరువును ఎదుర్కోడానికి, రైతులు ప్రత్యామ్నాయ పంటను వేసుకోవడానికి, లేకపోతే పశువులకు కాని, త్రాగునీటికి సంబంధించి కాని, అన్నిటిని గురించి చర్చించి నిర్ణయించడం జరుగుతుంది. అదృష్ట వశాత్తు ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల వల్ల రిజర్వాయర్లలోకి నీరు బాగానే వస్తున్నది.

అట్లాగే మేఘ మథనం గురించి అడిగారు. 20వ తేదీన మేఘ మథనం కార్యక్రమాన్ని ప్రారంభించాము. 20వ తేదీన టెక్నికల్ ప్రాబ్లమ్ వుండడం వల్ల, 21వ తేదీన వెదర్ కండిషన్లు సహకరించకపోవడం వల్ల, 22, 24 తేదీలలో సీడ్ చేయడానికి అనువైన మేఘాలు లేకపోవడం వల్ల, 28వ తేదీన టెక్నికల్ ప్రాబ్లమ్ రావడం వల్ల 5 రోజుల పాటు ఈ కార్యక్రమం జరగలేదు.

ఉ. 11.50

జరిగిన వాటిలో రంగారెడ్డి జిల్లాలో ఆరు మండలాల్లో కుల్కచెర్ల, బషీరాబాద్, దోమ మండలాల్లో, మహబూబ్‌నగర్‌లో వనపర్తి, తాండూరు, దేవరకదిర, కొడంగల్, నాగర్‌కర్నూల్‌లలో, మెదక్ జిల్లాలో ఎలదుర్తి, కొండపాక, మెదక్, సిద్ధిపేటలలో, కర్నూలులో పాములపాడు, బండి ఆత్మకూరు, కొత్తపల్లి, పాణ్యం, వెల్దుర్తిలలో మేఘ మథనం జరిగింది. 13.5 ఎంఎం., 9 ఎంఎం., 7.5 ఎంఎం అలా జరుగుతోంది. మేఘ మథనంకి సంబంధించి గౌరవసభ్యుల సమాచారం కోసం నేను షేర్ చేసుకోవాలనుకుంటున్నాను. It is a research development and operation. ఇది దాదాపు 30,40 దేశాలలో జరుగుతున్న కార్యక్రమం. 2003వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో ప్రారంభం చేశాము. గత 5 సంవత్సరాలు కొనసాగించాము. వచ్చే 5 సంవత్సరాల్లో ఇది కొనసాగించడం జరుగుతుంది. గౌరవసభ్యులు మరొక విషయం అన్నారు. సబ్జెక్ట్ కాకపోయినా వారి ఆవేదనను వ్యక్తం చేసుకోగలను. వర్షం మీ పార్టీది కదా, మరి వర్షం రాలేదు కదా అన్నారు. ఇప్పుడు కూడా మేము విశ్వసిస్తున్నాము, వరణ దేవుడు మా పార్టీలో ఉన్నారన్నారు. నూటికి నూరు పాళ్లు తప్పకుండా వరుణ దేవుడు మా పార్టీలోనే ఉన్నాడు. మా పార్టీలొ ఉన్నాడనేది మా ప్రగాఢ విశ్వాసం. ఎందుకంటే, అప్పుడప్పుడూ కొంత మంది మరీ ఎప్పుడూ బాధగా ఉంటే ఎప్పుడయినా వారిని సంతోషపరచాలని వరుణ దేవుడు ఏమయినా అనుకుంటాడేమో అధ్యక్షా, ఎందుకంటే, వర్షం వస్తే ఈ భూ ప్రపంచంలో రైతులే కాదు, ప్రతిఒక్కరూ సంతోషిస్తారు. ప్రతీ ప్రాణీ సంతోషిస్తుంది. కానీ ఓన్లీ వన్ ఎక్సెప్షన్, వారు మాత్రం, ఆ పచ్చ చొక్కాలు మాత్రం వర్షం వచ్చిన రోజు బాధ పడతారు. వారికి నిద్ర రాదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. ఇది హౌజ్ అనుకున్నారా ఏమనుకున్నారు? నేను ఎవరినీ అలౌ చేయను. మీ మీ సీట్లలో కూర్చోండి.

(అంతరాయం)

చెంగల్ రాయుడూ, కూర్చోండి, కూర్చోండి.

(అంతరాయం)

ఏదయినా ఉపయోగం ఉండాలి. సమయం వృథా అవుతోంది. ఏదయినా లిమిట్ ఉండాలి. ఇక్కడయినా, అక్కడయినా. పద్ధతి లేదూ, తీరూ లేదు.

డా.ఎం.వి. రావు (నామినేటెడ్) : ఆల్‌మోస్ట్ వార్ ఫుటింగ్‌లో ప్రయత్నాలు జరుగుతున్నాయి. వారు చేస్తున్నారు. ప్రయత్నాలు సఫలమవుతాయని ఆశిస్తున్నాను. ఈ రాష్ట్రంలోనూ, దేశం అంతటా ఉంది. మొన్ననే షరద్ పవార్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, జార్కండ్ వీటన్నింటిలో వర్షం తక్కువగా ఉందన్నారు. ఫుడ్ ప్రొడక్షన్ ఎఫెక్ట్ అయ్యేలా ఉందని అన్నారు. ఫుడ్ ప్రొడక్షన్ జరగడం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చారు. మన ప్రభుత్వం నుండి ప్రయత్నం జరుగుతోంది. వారు చేస్తున్న ప్రయత్నాలు చురుకుగా ఉన్నాయి. మన అగ్రికల్చర్ యూనివర్సిటి వారిని సెంట్రల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రై ల్యాండ్ అండ్ అగ్రిక ల్చర్, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్. మన దగ్గర ఉన్న టెక్నాలజీ కంపైల్ చేసి డిపార్ట్‌మెంట్‌కి ఇస్తే, వారు సద్వినియోగం చేస్తారు. న్యూస్‌పేపర్, టి.వి., రేడియోల ద్వారా రైతులకు సదస్సులు ఏమి ఇస్తారో ఇవ్వమనండి. ఆగష్టు 15 వరకూ ఏ వంగడాలు బాగుంటాయో, జూలైలో ఏ వంగడాలు బాగుంటాయో, లైట్ సాయిల్‌లో వంగడాలు, మీడియం సాయిల్‌లో ఏ వంగడాలు బాగుంటాయో వాటని వేయమనండి. టోటల్ స్టేట్‌మెంట్ తయారుచెసి ఇచ్చాము. దాని గురించీ మంత్రిగారు మాట్లాడారు. అకాల పరిస్థితి ఉంది. Once in a while తప్పదు. 2003లో 30 మిలియన్ టన్నులు పడి పోయింది. భారతదేశంలో 5 సంవత్సరాలు బాగా ఉంటే, ఒక సంవత్సరం అలా ఇబ్బంది ఉంటుంది. ఇంతకుముందు లక్షల కొద్దీ జనాభా ఇటువంటి పరిస్థితిలో చనిపోయేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మాకు ధాన్యం పెట్టుకోడానికి చోటు లేకుండా ఉంది. గోధుమలో దాదాపు 25 మిలియన్ల టన్నుల బఫర్ స్టాక్ ఉంది. టోటల్ ప్రొడక్షన్ భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 5.60 లక్షల టన్నులు ఉండగా, ఇప్పుడు 23 కోట్ల టన్నులకు తయారుచేశాము. ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. ప్రపంచంలో మూడవ స్థానంలో మనం ఉన్నాము. పప్పు దినుసులు ప్రోగ్రెస్ కావడం లేదు. 20 సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తు న్నాము. ఇప్పటివరకూ సక్సీడ్ కాలేదు. నేను భారతదేశంలో అందరితో మాట్లాడుతున్నాను. ఇది ఒక సమస్య క్రింద ఉంది. దీని గురించి బడ్జట్ మీద మాట్లాడేటప్పుడు చెబుతాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదలు తెలియచేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes tea break.

(Then the House adjourned at 11.58 a.m. for tea break

మ. 12.20

(THE HOUSE REASSEMBLED AT 12.29 P.M WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: The Papers to be laid on the table are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

A copy of the Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2005, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

<u>ప్రత్యేక ప్రస్తావన</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నల్గొండ జిల్లా కలెక్టరు గారు ఇటీవల జిల్లాలోని 8 చెరువులలో చేపలు పట్టడాన్ని నిషేధిస్తూ ఒక ఆర్డర్‌ను జారీ చేశారు. ఈ చెరువులు 1946-47 సంవత్సరంలోనే చట్టపరంగా నమోదు

అయ్యాయి కాబట్టి చట్టపరంగా నిషేధించడానికి వీలులేదు. ఇప్పుడు చేపలేమో చెర్లలో ఉన్నాయి కాబట్టి వాటిని పట్టుకోవద్దని అనడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది కనుక మత్స్యకారులకు ఆ చెరువులలో చేపలు పట్టుకునే అవకాశం కల్పించాలని, అటువంటి నిషేధాన్ని ఎత్తి వేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 12.30

## అర్జీల సమర్పణ

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) : అధ్యక్షా, వరంగల్ జిల్లాలో గుడుంబా రక్కసి కోరల్లో చిక్కి అనేకమంది అమాయకులు చనిపోతున్నారు. ఎక్కడైనా వరదలు, సునామీలలో ప్రాణహాని ఎక్కువగా ఉంటుంది. కానీ మా జిల్లాలో మాత్రం ఎంతోమంది గుడుంబాకు బలవుతున్నారు. గుండెలు మండిపోయే నిజాలను ఈ సభముందు ఉంచదలచుకొన్నాను, దయచేసి నాకు అవకాశమివ్వవలసిందిగా కోరుతున్నాను. దాదాపు ముప్పై వేలమంది వితంతువులు ఉన్నారని, అందులో ఇరవైశాతం మంది బాలవితంతువులు ఉన్నారని నాలుగురోజుల క్రితం కలెక్టరు గారు అధికారికంగా చెప్పారు. బాబూనాయక్ తండాలో 120 కుటుంబాలు ఉంటే అందులో వందమంది వితంతువులు ఉన్నారు. నయింపాక అనే గ్రామంలో 575 కుటుంబాలలో 480 మంది వితంతువులు ఉన్నారు. ఈ కుటుంబాలకు రిహాబిలిటేషన్ కల్పించడానికి ఉపాధికోసం వాళ్లకు గ్రూపులుగా చేసి వాళ్ల జీవితాలను చక్కపెట్టే విధంగా ప్రభుత్వం దృష్టి సారిస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుకుంటున్నాను. వరంగల్ జిల్లాలో నూటికి అరవై కేసులు గుడుంబాకు సంబంధించినవే ఉంటున్నాయి. అందులో 15,16శాతం మహిళలే ఉంటున్నారు. మా వరంగల్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఈ గుడుంబా ఉక్కుకోరలనుండి మహిళలను తప్పించవలసిందిగా తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలో మహిళాసాధికారతగురించి ఎన్నో మంచి కార్యక్రమాలు అమలవుతున్నాయి. అదేవిధంగా ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(సదరు పిటీషన్‌ను సభకు సమర్పించడమైనది.)

## 2009 - 2010 సంవత్సర వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY) : Chairman Sir, thank you for providing me this opportunity to participate in the discussion on budget for the year 2009-10. Firstly Sir, let me congratulate the Hon'ble Sri Y.S. Raja Sekhara Reddy Sahab for giving exceptional performance for the second time in a row and coming back to the power. Sir, this time the Government was given a bigger responsibility towards the people of the State, in view of the present economic slow-down throughout the world, which is affecting our own country as well and of course the State is no exception. Sir, this economic slow-down has affected us in many ways.

As far as employment is concerned now that the outsourcing business gone down, in most of the MNCs and the BPOs which were prospering earlier, the job opportunities

have vanished. Even if opportunities are there, the salaries have been cut down. Now that the spending has gone down in the State as well, it is affecting the economy.

As far as the irrigation projects are concerned, as we are seeing this year, the monsoon has not really picked-up. Because of this, the irrigation projects and farmers of the State will be affected this time. I think we need to take up some special measures to solve this problem. Regarding this, lot of irrigation projects, which were taken up by the Congress Government in the State earlier have to be completed on a very rapid basis so that dependency on monsoon every year comes down a little bit.

Secondly, regarding Housing Schemes, there are number of policies and programmes which were takenup in the last five years and as a result of that, the Government has come back to the power. I really appreciate the efforts of Dr Y.S. Raja Sekhar Reddy, who has, with his whole-heartedness efforts, tried to cover all the areas of the economically weaker sections, Minorities and Backward Classes. Everywhere, there are certain things to offer. For Minorities, payment of pre-matric, post-Matric scholarships, and fee reimbursement for professional courses, are takenup. This is an exceptional thing, which the State is doing in the filed of education, trying to bring the Minorities into streamline, educating them and trying to provide better opportunities in employment. Scholarships are given from very grass root level i.e. pre-matric level, which starts from small classes and goes on up professional level and student completes the whole studies. As far as professional studies are concerned, fee reimbursement is there. Timely reimbursement of fee and payment of scholarships is to be ensured. There is one more important thing, where concentration should have been given, i.e., small loans to the Minorities. A very small budget has been allocated for Minorities. In the small loans, which are provided through Minority Finance Corporation, of course with the help of the Bank, the subsidy is given by the Government. The loan is sanctioned from the Minority Finance Corporation. There is clear bias when it comes to sanctioning the loan as the poor people, economically backward class people, are made to run from pillar to post and eventually the loans are not approved by the Bank. This area need to be checked.

One more thing regarding Wakf Properties. In the recent times, we have seen lot of Wakf properties which are encroached by the private people. In a recent incident, i.e., about 15 to 20 days back in Shaikpet (Mandal), there is a small Wakf Property on Gachibowli road, which was literally bull-dozed by the officials of the Greater Hyderabad Municipal Corporation, though there is a Government Gazette published and a security from the Wakf employees. The entire property is bull-dozed and there is no protection to wakf properties. There has to be some executive power given to the Wakf Board, where the wakf properties

can be protected. Every time there is a problem with Wakf Properties that are being encroached the authorities have to be addressed. They have to be informed and after that, nothing happenes. The executive powers should be given to the Wakf Board to safeguard its properties and for developing. Since the Government has been concerned with Minorities issues, I would like to bring to the notice of the Hon'ble Finance Minister through you Sir, that some special funds should be allocated for the Wakf properties, specifically for their development. The Wakf Board should be made self-sufficient. Every year the Wakf Board cannot go to the Government and stretch its hands for the funds, which are of no use. Some substantial funds should be provided for development of Wakf properties so that the Wakf Board starts getting revenue. I not, some loans can be sanctioned on return basis, so that the Wakf Board can develop its own properties and start earning money to make it self-sufficient.

Another thing Sir, Urdu has been made second official language long back. In practice, in many Districts, where there is predominant muslim minority progulation, the Minority Development Officers, do not know even to write or speak Urdu. In these areas, where Urdu speaking population is there, something needs to be done to Urdu Medium Schools so that Urdu, the language of Hyderabad for years and centuries together can be saved. All the Government Offices at least should be given instructions to accept applications in Urdu and display sign-board and name plates so that Urdu speaking people visiting the Government offices can understand what is what. This area need to be covered.

Sachar Committee recommendations have been given, but still they have to be implemented. There are various areas such as Education, Economic Weakness where we require implementation of Sachar committee recommendations. During last term, the Central Government has sanctioned various schemes under the Prime Minister 15 Point program. I would like the Hon'ble Finance Minister to speak on that subject and tell us, as to what is the amount of fund sanctioned in the last five years and how much was brought to the State and how much was utilized and in what areas.

Lastly Sir, the Greater Hyderabad Municipal Corporation issue. After Hyderabad was transformed into the Greater Hyderabad Municipal Corporation, the infrastructure in the City has deteriorated. We do not remember, when the roads were repaired last time. In many areas, sewer lines are over-flowing. Maintenance part has been very bad during the last five years. This need to be rectified. Fly over going to the Airport supposed to be the expressway, even one and a half year after opening the Airport remains incomplete. The Master Plan has recently come into force and roads are being widened. There are certain areas where deviations from Master Plan are taking place. Builders are trying to influence

officials of the Greater Hyderabad Municipal Corporation and trying to deviate the master plan. There is a road from Hitech City Railway Station to Borabanda and lot of poor people's lands have been taken and they are being affected. These things have to be taken care of by the GHMC now. Staff has to be strengthened and additional funds should be sanctioned, so that maintenance of infrastructure within the GHMC limit can be taken-up.

Power cut in the City has increased. For hours together, there is a power cut, specially in the old city. This problem needs to be addressed.

Last thing, which I wanted to mention is about Scholarships which are provided. At least this year, I request the Hon'ble Finance Minister and the Hon'ble Minister for Minority Welfare that the Scholarships should be given on time, so that, the students do not suffer and get the amounts in time and that, there is no problem from the School or college authorities in their appearing for the examinations. So, this year we should ensure that the Scholarship reach the students in time. With these words Sir, I thank you once again for giving me this opportunity.

మ. 12.40

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, అన్ని అనుమతులున్న ఎస్ఆర్ఎస్పి వరద కాలువకి రూ. 657 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించారు. ఈ ప్రాజెక్టు గత 40 సంవత్సరముల నుంచి కొనసాగుతోంది. ఏ రకంగా దీనిని పూర్తిచేద్దామనుకుంటున్నారు? ఎస్ఎల్బిసికి రూ. 500 కోట్లు కేటాయించారు. రెండు టన్నెల్ మిషన్స్ ఎలాకేట్ చేశారు. ఒక ప్రక్క టన్నెల్ మిషన్ 3.5 కిలోమీటర్ల మేర పని జరిగింది. ఇంకొక ప్రక్క అసలు పని మొదలు పెట్టలేదు. 20 కిలోమీటర్లు టన్నెల్ పూర్తి చెయ్యాలి. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది, 40 టి.ఎం.సి. ల వరద నీటిని, 30 టి.ఎం.సి.ల ఫ్లడ్ వాటర్ని విడుదల చేసిన తరువాత దానిని ఎక్కడ నిల్వ చేస్తారు? నల్గొండ జిల్లాలో అక్కంపల్లి, ఉదయ సముద్రం అనే బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఉన్నాయి. ఒక్కొక్క దానికి 1.5, 1.3 టి.ఎం.సి. మాత్రమే కెపాసిటి ఉంది. అంటే 3 టి.ఎం.సి.స్టోరేజ్ ఉన్న చోట, తరువాత తీసుకోబోయే 30 టి.ఎం.సి.లు ఎక్కడ పెడతారు. దీనికి సంబంధించి ఏమైనా ప్రణాళికలు మన దగ్గర ఉన్నాయా? ఇక్కడ మాత్రం దానికి సంబంధించిన ప్రస్తావనే లేదు. ప్రాణహిత, చేవెళ్ళ క్రింద క్రొత్తగా 7 తెలంగాణా జిల్లాలకు ఉద్దేశించి గతంలో ఉన్న లక్ష్యాన్ని పెంచుకుంటూ 16.4 లక్షల ఆయకట్టుగా నిర్ణయించారు. దీనికి అంచనా వేసుకున్నదేమో రూ. 38,600 కోట్ల రూపాయలు. ఈ రోజు కేటాయింపుల్లో రూ. 600 కోట్ల ఉన్నాయి. అధ్యక్షా, రూ. 38,600 కోట్లు ఎక్కడ 600 కోట్లు ఎక్కడ? ఈ ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలలో పూర్తవుతుంది. అసలు అవుతుందా, కాదా మీ ద్వారా నేను తెలుసుకోగోరుతున్నాను.

దేవాదుల ప్రాజెక్టు రెండవ ఫేస్ ఎప్పటిలోగా పూర్తవుతుంది? దీనికి సంబంధించి రూ.995 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయి. అంచనాలు మాత్రం విపరీతంగా ఉన్నాయి. లక్ష్మయ్యగారికి పేరులో లక్ష్మి, లక్ష్యాలు ఉన్నాయి, ఆ లక్ష్మిని బడ్జెట్లో పెడితే తప్ప ఈ ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం కనపడుట లేదు. ఇప్పటివరకూ రూ.41కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము, ఇంకా రూ.1.76 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని

ఆర్థికసంఘానికి ఇచ్చినటువంటి నివేదికను ఒక పత్రికలో చూడడం జరిగింది. ప్రతి సంవత్సరం రూ.35,000 కోట్ల రూపాయలు ఉంటే తప్ప ఈ అంచనాని మీరు రీచ్ కాలేరు. గత సంవత్సరం 15 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఖర్చు పెట్టింది మాత్రం 10 వేల కోట్ల రూపాయలు. ఇది ఎలా సాధ్యమని మీ ద్వారా రోశయ్యగారిని అడుగుతున్నాను.

భారీ ప్రాజెక్టులకు సంబంధించి ప్రాణహిత, చేవెళ్ల, దుమ్ముగూడెం, టేల్ పాండ్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, చింతలపూడి ఎత్తిపోతల, కాంతాలపల్లి ప్రాజెక్టులు అన్నీ కలిపి 70 వేల కోట్ల రూపాయల అంచనాలతో ప్రారంభించారు, బాగుంది. కానీ మొత్తం ఐదు ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం కలిపితే రూ.15 వందల కోట్లు ఉన్నాయి. వీటిని ఏ రకంగా పూర్తి చేస్తారు? కేంద్రానికి ప్రతిపాదనలు అన్నారు, వాటికి నేషనల్ స్టేటస్ ఇవ్వమన్నారు. అది వస్తుందా, కేంద్రం మీద ఆధారపడి ఆ వచ్చే నిధులతో పూర్తి చేయదలచుకున్నారా? అసలు ఆ అవకాశం ఉన్నదా,లేదా మీరు మాకు చెప్పాలి. దుమ్ముగూడెం టేల్‌పాండ్‌కు కూడా 36 వేల కోట్ల రూపాయలు కావాలా? ఈ రివర్ నుంచి, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైపేరియన్ రైట్స్ ఏమిటో గుర్తించకుండా, ఈ పరీవాహక ప్రాంతంలో ఉన్న ప్రజల అవసరాలు తీర్చకుండా, ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రజల అవసరాలను ప్రక్కకు పెట్టి, ఈ నదిని తీసుకువెళ్ళి ఆ నదికి అనుసంధానం చేసేటటువంటి కార్యక్రమానికి అనుమతి ఉందా?

మ.12.50

(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)

అసలు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారా, సిడబ్లుసి క్లియరెన్సు వుందా, ఈ ప్రాజెక్టును ఏ రకంగా చేపడతారు? ప్రాజెక్టు పూర్తి కావాలని మీ సంకల్పం, మేము అప్రిషియేటు చేస్తున్నాము. కాని వచ్చిన ప్రాబ్లమ్ ఏమంటే పోలవరం క్రింద ఆల్‌రెడీ 1.5 లక్షల ఎకరాలు పోతున్నాయి. ఖమ్మం జిల్లాలో కూడా ఇప్పుడు కొత్తగా దుమ్ముగూడెం టేలెండ్ చేపడితే 70 వేల ఎకరాలు పోతుంది. 207 గిరిజన గ్రామాల ప్రజలు ఆల్‌రెడీ డిస్‌ప్లేస్ అయిపోయినారు. అక్కడ క్రైసెస్ వుంది. మేము జిల్లాలకు పోతే ప్రజలు నిలదీస్తున్నారు. మా డిడిఆర్‌సి మీటింగ్‌లో మమ్ములను ప్రశ్నిస్తున్నారు. మాకు అక్కడ సమాధానం లేదు. అవి అన్ని ఇక్కడ ప్రశ్నించాల్సిన అంశాలు, సమాధానం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సిడబ్ల్యుసి క్లియరెన్సు లేకుండా ప్రాజెక్టు చేపట్టవచ్చా? ఎవరిని ఉద్దేశించి ఈ కార్యక్రమం చేపట్టారని నేను తెలుసుకోగోరుతున్నాను. బాబ్లీ పైన 11 బ్యారేజిల విషయం అందరికి తెలిసిందే. మీరు వద్దు అంటున్నా గేట్లు పెట్టారు, అది ఆగుతుందా? మాతోబాటు మీకు కూడా ఈక్వెల్ కన్‌సెంట్ వుంది అంటున్నారు. మీరు కూడా అక్కడ రిప్రజంట్ చేస్తావున్నారు. మహారాష్ట్రలో అతి త్వరలో ఎన్నికలు వస్తున్నాయి మనకు తెలుసు. ఎన్నికలు దగ్గరపెట్టుకుని ప్రాజెక్టు పైన బ్యారెజెస్ ఆపుతారా, అవకాశం వుందా? మనందరికి తెలుసు అవకాశంలేదు. ఎన్నికలు పెట్టుకొని ఆ ప్రాంతంలో ఆ గేట్లు ఆపరు, బ్యారేజిలు ఆపరు. దాని అర్ధం ఏమంటే ఎస్ఆర్ఎస్‌పి, దేవాదుల, ఎల్లంపల్లి, ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్, కొత్తగా వచ్చిన కాంతాలపల్లి , ఏ ప్రాజెక్టుకు కూడా ఒక్క చుక్క నీరు రాదు. ఈ రోజు దవళేశ్వరంలో చూస్తే ఇప్పటికే 2 సార్లు సముద్రంలోకి నీళ్ల వెళ్లిపోయినాయి. ఎస్ఆర్ఎస్‌పిలో లోయస్టు టేబుల్ వుంది, ఒక్కచుక్క నీరు లేదు. ఇంత ఆంధోళనకరమైన పరిస్థితి వుంది. దీంట్లో మీ వైఖరి ఏమిటో మాకు చెప్పాలి.

చేనేత అవసరాలకు 341 కోట్ల రూపాయల కోసం రోశయ్యగారి కమిటి ద్వారా 2005 సంవత్సరంలో ఒక నివేదిక ఇచ్చారు. బడ్జెటులో మీరు కేటాయించింది 312 కోట్ల రూపాయలు అంటే 29 కోట్ల రూపాయలు తక్కువ చూపారు. ఈ రోజు చేనేత కార్మికులకు హెల్త్ కార్డు ఇస్తామన్నారు, కాని ఇవ్వలేదు. మీరు ఆర్టిజాన్ క్రెడిట్ కార్డు

ఇస్తామన్నారు, బ్యాంకుల వాళ్లు ఇంతవరకు ఇవ్వలేదు. కొన్ని కార్డ్సు ఇచ్చారు మానివేశారు. దాని సంక్షేమం ముఖ్యమని మీరు అంటూ రోశయ్యగారి కమిటి నివేదిక ఇంప్లిమెంటు చేయకుండా మళ్లీ రోశయ్యగారికి కొత్తగా కమిటి బాధ్యతలు అప్పచెప్పారు. ఆ కమిటి నివేదిక ఏమి చేసినట్టు, ఈ కమిటి ద్వారా మీరు ఏమి చేయబోతున్నారు అని చేనేత కార్మికులు ప్రశ్నిస్తున్నారు. వాళ్లు చాలా ఆంధోళనలో వున్నారు. సమగ్రమైనటువంటి వాళ్ల సమస్యలు సాల్వ్ చేసే విధానాన్ని ప్రకటించకపోతే వారి ఆత్మహత్యల పరంపర సాగుతూనే వుంటుందని మీ ద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనిని సీరియస్‌గా తీసుకొని రోశయ్యగారి కమిటి రికమెండేషన్సు ఇంప్లిమెంటు చేయమని రిక్వెస్టు చేస్తున్నాను.

రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా నైపుణ్యం ఇచ్చేటటువంటి విధంగా వివిధ రంగాలలో శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ రోజు గ్లోబల్ రిసిసెన్‌లో యువతకు శిక్షణా అవసరాలు ఉన్నాయి. గత సంవత్సరం 300కోట్ల రూపాయలు కేటాయించి ఈ సంవత్సరం 35 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ పథకంయొక్క ఉద్దేశ్యం ఏమిటి, ఏ విధంగా మీరు శిక్షణ ఇస్తారు, అంటే శిక్షణ అవసరం లేదని అనుకోవాలా యువకులకు ఉద్యోగాలు అవసరం లేదు అనుకోవాలా?

అదే విధంగా ఐటిఐ మోడరైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇస్తున్న సంగతి మనందరికి తెలిసిందే. ఈ రోజు ఐటిఐ మోడరైజేషన్‌కు నోచుకోవలసిన అవసరం వుంది. ఐటిఐలో ఇచ్చే శిక్షణ యువకుల అవసరాలకు సరిపోయే విధంగా లేదు. కాబట్టి అదనపు నిధులు మీరు కేంద్రం నుంచి తీసుకొని వస్తారా, తీసుకురా, మోడరైజేషన్‌కు మీరే గ్రాంట్ ప్రవైడ్ చేస్తారా, లేదా, కేంద్రం ఆల్‌రెడి ఇస్తున్నదానికి మీరు ఏమైనా ప్రతిపాదనలు పంపారా? మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అదే విధంగా మీరు గ్రామీణాభివృద్ధికి ప్రయారిటీ ఇస్తామన్నారు. మీరు ఏమి చేశారు గత సంవత్సరం 6109 కోట్ల రూపాయలు కేటాయించారు, ఈ సారి 1150 కోట్ల రూపాయలు ఆ బడ్జెటులో కోత విధించారు. అంటే ఏ విధంగా అనుకోవాలి? ఉపాది హామీ పథకం రాష్ట్ర వాట 500 కోట్ల రూపాయలు అవసరం అని మీరే తేల్చి ఈ సంవత్సరం దాంట్లో 300 కోట్ల రూపాయలు కేటాయించారు. అంటే ఉపాధి హామి పథకానికి మీరు వెనుకకుబోతున్నట్టా? మా తెలంగాణా ప్రాంతానికి జి.ఓ.610 ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువ వస్తాయని సుదీర్ఘ కాలంగా నిరుద్యోగులందరు కూడా ఎదురు చూస్తున్నారు. ఈ జి.ఒ. లెటర్ అండ్ స్పిరిట్‌తో ఇంప్లిమెంటు చేస్తామని లాస్టుటైమ్ నేను బడ్జెటు సమావేశంలో అడిగినప్పుడు స్వయంగా ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఈ రోజు ఒక్క అదనపు ఉద్యోగాన్ని ఇక్కడ క్రియేట్ చేయలేకపోయారు. ఈ జి.ఒ. ఇంప్లిమెంటేషన్ మొదలు పెడితే జరిగింది ఏమంటే హైద్రాబాదులో ఉన్న అదిలాబాదు వాడు వెనక్కువెళ్లిపోయాడు, హైద్రాబాదులో పనిచేస్తున్న వరంగల్ వాడు వెనక్కు వెళ్లిపోయాడు, ఖమ్మం వాడు వెనక్కు వెళ్లిపోయాడు. ఈ ప్రాంతం జిల్లాలో వున్న వాళ్ల జుట్లుజుట్లు ముడిపెట్టారు తప్ప లెటర్ అండ్ స్పిరిట్‌తో చేసింది ఏమి లేదు. అది కరెక్టు కాదు. ఈ జి.ఒ. అసలు ఇంప్లిమెంటు చేస్తారా లేదా? ఆ జి.ఒ. రద్దు చేస్తారా? మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

విషజ్వరాలకు ఏజెన్సీ ప్రాంతాలలో వైద్యం లేదు, పిహెచ్‌సిలలో 30శాతం డాక్టర్సు లేకుండా ఖాళీగా వున్నాయి. మీరిచ్చే మందులు అన్ని స్పూరియస్ డ్రగ్స్ 90శాతం మందులు కరెక్టుగాలేవు. గతంలో ఛాతి హాస్పటల్ లోపల వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు, దాని ప్రస్తావన ఈ బడ్జెటులో లేదు. డాక్టర్సు పోస్టులు అనేకం ఖాళీగా వున్నాయి, వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటారా? ఆరోగ్యశ్రీ ద్వారా మంచి సత్ఫలితాలు

వస్తున్నాయి, మేము అందరం అప్రిషియేట్ చేస్తాము. It is a very good scheme. కాని కార్పోరేటు హాస్పటల్సు ఈ పథకం పేరుతో కోట్లాది రూపాయలు దండుకుంటున్నాయి దానిని ఏమైనా చెక్ చేస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

వ్యవసాయంలో 250నుంచి 300 కోట్లరూపాయల వరకు మీరు సబ్సిడీ ఇస్తున్నారు. పెద్ద రైతులకే ఈ ప్రయోజనాలు పోతున్నాయి తప్ప చిన్న రైతులకు అందడం లేదు. ఎరువులు ఏమి సరిపోవడం లేదు. నకిలీ విత్తనాలు, నకిలి కాటన్ సీడ్స్ యథేచ్ఛగా మార్కెట్టులో వున్నాయి. మార్కెట్ లోపల స్టోరేజ్ ఫెసిలిటీస్ ఏమి లేవు. వీటి మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? శిక్షణ పేరు మీద కోట్లాది రూపాయలు స్వాహా చేస్తున్నారు అని మీ నోటీసుకు వచ్చిందా? ఉదాహరణకు నల్గొండ డిడిఆర్సి మీటింగ్‌లో ఆత్మ పథకం గురించి ఎవరికైనా తెలుసా అంటే కాంగ్రెస్ చైర్మన్‌గారు స్వయంగా ఆత్మ గురించి పరమాత్మకు తెలుసు, ఇప్పటి దాకా నేను వినలేదని అన్నారు. 44 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు, ఏమైనది తెలియదు, జడ్‌పి చైర్మన్, మాకు, ఎవరికి తెలియకుండా ఆత్మ గురించి ఎవరికి శిక్షణ ఇస్తున్నారు అనేది చూడండి. దానిని బట్టి ట్రైనింగ్ ఏమి జరుగుతుందని మీరు తెలుసుకోవచ్చు.

తుంపర సేద్యానికి పైలే ట్ ప్రాజెక్టు గురించి మీరు ఎఎంఆర్ ప్రాజెక్టు సెలక్టు చేసుకున్నారు, తుంపర సేద్యం ఏమి చేశారో మాకు తెలియదు, రిజల్ట్సు చూసి మీరు శ్యాటిసిఫై అయినారా? అసలు దాని రిజల్ట్సు ఏమిటి ప్రజలకు తెలియకుండా తుంపర సేద్యం వల్ల లాభామో నష్టమో మాకు, ప్రజలకు చెప్పకుండా, ఇప్పుడు 300 కోట్ల రూపాయలు పథకం తయారు చేసి దానిని ఎక్స్‌ప్యాండ్ చేస్తామంటున్నారు. ఇవాళ కూడా నేను పేపర్లో తుంపర సేద్యం బెస్టు అని చూశాను. ఈ కన్‌క్లూజన్‌కు ఎవరు వచ్చారు, ఏ కమిటి దీనిని రికమెండ్ చేసింది. ఏ విధంగా దీనిని రైతులు ఒప్పుకున్నారు? మాకు తెలుసుకొనే హక్కు వుందని మేము భావిస్తున్నాము. ఈ రోజు సహకార వ్యవసాయం అన్నారు. సహకార వ్యవసాయం మొదలు పెట్టినా, ఆ పథకం ఉద్దేశ్యాలు, తుంపర సేద్యం ఉద్దేశ్యాలు మేము అడుగుతున్నాము. ఎందుకంటే సహకార వ్యవసాయం ఉద్యమానికి వాలంటరీగా ల్యాండ్ ఇవ్వమన్నారు. తుంపర సేద్యానికి వాలంటరీ అన్నారు. అయినా కూడా స్కీమ్ ఎక్స్‌ప్యాండ్‌కు 300 కోట్ల రూపాయలతో స్కీమ్స్ తయారు అయిపోతున్నాయి. సహకార వ్యవసాయంలో మేము అడిగేది ఒకటే, మీ ఉద్దేశ్యం కరెక్టు అయితే అది నిజాయితే అయితే మంచిదే స్వాగతించాల్సిందే. మేము అంటున్నాము రైతు వాళ్లభూమి మీద ఉన్న హక్కులు ఎందుకు కోల్పోవాలి? విలేజి లెవెల్లో మీరు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోలేరా? వాళ్ల హక్కులు మీరు ప్రొటక్టు చేస్తే శాంపిల్ విలేజస్ ఐడింటిఫై చేసి విలేజి లెవెల్లో కోపరేటివ్ సొసైటీస్ పెట్టి, మీరు ఇవ్వదల్చుకున్న నిధులు వాళ్లకి ఇచ్చి సొసైటీని స్ట్రెంథన్ చేసి ఆ ఎక్స్‌పర్‌మెంటు సక్సెస్‌ఫుల్ రిజల్ట్సు ఇస్తే అప్పుడు మీరు కార్పొరేషన్ లెవెల్లో ఆలోచించాలి తప్ప ఏకంగా రాష్ట్రం అంతా ఇది వాలంటరీనే సహకారం అడుగుతూనే, ఇస్తామని చెబుతూఎక్స్‌పర్‌మెంటు చేస్తే మాకు మాత్రం ఏమి అనిపిస్తుంది? ఇది ప్రపంచ బ్యాంక్ నిబంధనలకు తలఒగ్గి చేస్తున్న యత్నమే తప్ప నిజాయితితో వున్న యత్నం అని అనిపించడంలేదు. Try to explain us or convince, we will definitely agree with you. ఎరువులు కూడా మార్కెటు లోపల క్రాపు రెసిస్టెన్సీ వచ్చింది. క్రాపు రెసిస్టెన్సీవల్ల ఈ రోజు మొత్తం అగ్రికల్చర్ కోల్పోయేప్రమాదం వుంది. ఇక్కడ సైంటిస్టులు వున్నారు. They would agree ఇప్పుడు ఫెస్టిసైడ్సు అన్నీ కూడా బయోప్రాడెక్ట్ సిమ్ ప్రాడెక్ట్ యాక్సెప్టు వుంది. ఈ కెమికల్ ఫెసిలిటీస్ అంటే ఎక్కడ కూడా యాక్సెప్టెన్సీ లేదు. ఇంటర్‌నేషనల్‌లో వీటిని ప్రమోట్ చేస్తున్నారు. మన దగ్గర అటువంటి ప్రయత్నం ఏమి లేదు. ఆల్టర్‌నేటివ్ ఎరువులు పురుగుమందులు వాడకంలోకి తెచ్చి బయోఫెస్టిసైడ్స్ తెచ్చే ప్రయత్నమే లేకపోతే రాబోయే రోజుల్లో the entire system will collapse and the Government will

be caught unwares. మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీని మీద series ఆఫ్ ఆర్టికల్స్ కూడా వచ్చాయి.

గిరిజన ప్రాంతాలలో లక్షా 50 వేల దోమ తెరలు సప్లయి చేశారు. మళ్లీ మర్చిపోయారు, 4 సార్లు ఉతికితే మొత్తానికి పనికి రాకుండా పోయాయి. కాని40 సార్లు ఉతికితే తట్టుకొనే నట్సు కూడా మార్కెట్టులో ఉన్నాయని ఈ మధ్యనే పేపర్లోచదివాను. అటువంటివి వాడవచ్చు దానిని కంటిన్యూ కూడా చేయవచ్చు. ఎందుకంటే విషజ్వరాలకు మూల కారణమైనది దోమకాటు కాబట్టి ఇది ఏమన్నా మీరు ఆలోచిస్తారా అని అడుగుతున్నాను. హోంమంత్రిగారు ఇక్కడ లేరు. పెట్టి క్రైమ్స్ మీద కాన్‌సెంట్రేట్ చేయాల్సిన అవసరం వుంది. ఈ రోజు ఓన్లీ మర్డర్ కేసేస్ మీద పోలీసులు బిజీ అయిపోయి పెట్టి క్రైమ్స్ మీద కాన్‌సెంట్రేట్ చేయడంలేదు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, డౌరీ హెరాస్‌మెంటు, ఆడవాళ్లకు సంబంధించిన అంశాలు కావచ్చు. ఇటువంటి అంశాలు మీద మీరు స్పందిస్తే చిన్న, చిన్న సమస్యల మీద స్పందిస్తే ప్రజలు చాలా ఎక్కువగా హర్షిస్తారు.

మ.1.00

ఎందుకంటే పోలీసు స్టేషన్‌కు ఇటువంటి వాటి మీదే వాళ్లు తరుచుగా వెళ్లుతుంటారు. వారికి పోలీసు స్టేషన్‌లో సరైన ట్రీట్‌మెంట్ ఇవ్వడం లేదు, కేసులు రిజిస్టర్ కావడం లేదు. ఉదాహరణకు, న్యూయార్క్‌లో జ్యూలియాన్ అనే ఒక మేయర్ ఉండేవాడు. ఇటువంటి పెట్టీ కేసుల్నే ట్యాకిల్ చేసి లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా ఇంప్రూవ్ చేయగలిగాడు. అందుకే రెండవసారి చాలా comfortable majorityతో గెలిచి, పాపులర్ మేయర్ అయ్యాడు. అదే పద్ధతిలో మన హోమ్ మినిస్టర్‌గారు కూడా వ్యవహరించాలని రిక్వెస్టు చేస్తున్నాను. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సైబర్ విధానంలో కొత్త కొత్త సి.డి.లు వస్తున్నాయి. వాటిని అరికట్టండి. కుర్రకారు పాడైపోతున్నారు. రాత్రి 11 గంటల తర్వాత వరకు పబ్బులు, క్లబ్బులు నడపకుండా చూడండి. నిన్న హోమ్‌మినిస్టర్‌గారు ఒక ప్రశ్నకు సమాధానంగా 1164 పోలీసు స్టేషన్లను కంప్యూటరైజ్ చేస్తున్నామన్నారు. మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను దీని గురించి కేంద్రం నుండి ఎన్ని నిధులు వచ్చాయి, కంప్యూటరైజేషన్ ఎంత వరకు చేశారు? ఈపాటికే అన్ని గ్రామాలను స్థానిక పోలీసు స్టేషన్లతో అనుసంధానం చేస్తూ కంప్యూటరైజ్ పూర్తి కావలసి ఉండే. కాని ఎందుకు జరగలేదు? వచ్చిన ఫండ్స్‌ను మీరు ఉపయోగించుకోలేకపోతున్నారా? ఇంకా ఎంత బ్యాలన్స్ ఉంది? అదే విధంగా మీరు కానిస్టేబుళ్ల, హోమ్ గార్డుల జీతాలను అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకు పెంచాలంటే, వారి జీతాలు పెరిగితే కరప్షన్ అనేది తగ్గుతుంది. కాబట్టి వారి స్థితిగతులు గురించి పట్టించుకోండి. జైళ్లల్లో పనిచేసే జైలర్ల, వార్డన్ల స్థితిగతులు పరిశీలించండి. దాంతోపాటు జైళ్లో ఉండే ఖైదీల పరిస్థితి బాగోలేదు. వారి గురించి కూడా పట్టించుకోండి. వారి సౌకర్యాలు సరిగా లేవు. ఇంకొక మాట. గవర్నమెంట్ చెపుతోంది. గిరిజనుల హక్కుల్ని కాపాడటానికి అడవుల భూములకు మీరు పట్టాలు ఇచ్చారు. అది చాలా మంచిదే. కాని అదే అడవుల్లో 75 సంవత్సరాలుగా నివశిస్తున్న గిరిజనేతరుల హక్కులు కూడా కాపాడతామని అంటూ పేపర్లో వచ్చింది. అది కనుక జరిగితే, అడవుల్ని ఇక మీరు రైట్ ఆఫ్ చేయవచ్చు. స్ట్రేయిట్‌గా అడవులన్నీ నాశనం అయిపోతాయి. దాన్ని దృష్టిలో పెట్టుకోండి. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు. అడవుల్ని సంరక్షించే సామర్థ్యం, సరైన సిబ్బంది కాని, వారికి సరైన ఆయుధాలు కాని ఫారెస్టు డిపార్టుమెంట్‌కు లేవు. కాబట్టి వీటిని ఆపాలంటే, మీరు గిరిజనేతరులకు ఇచ్చిన హామీని విత్‌డ్రా చేసుకుని గిరిజనులకు తప్ప గిరిజనేతరులకు అడవులపై హక్కులు లేవని స్పష్టంగా చెప్పితే తప్పితే, you can never protect the forests. Through you, I am bringingit to the notice of the Government. We are losing forests and we will become responsible for the global warming. దాన్ని మనం తప్పించుకోవాలి.

ఇకపోతే అధ్యక్షా, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద గత సంవత్సరం రూ. 226 కోట్లు ఇచ్చారు. ఈ సంవత్సరం మరో రూ. 150 కోట్లు ఇచ్చారు. రూ. 376 కోట్లు ఆ పథకం కింద మూలుగుతున్నాయి. సరైన ప్రణాళిక లేదు. ఎన్జీఓ సంస్థలు వాటర్‌షెడ్ పేరు మీద నిధులు దుర్వినియోగం చేస్తున్నాయి.

అన్నిటి కంటే ప్రధానంగా తెలంగాణ జిల్లాల్లో ముఖ్యంగా సింగరేణి కాలరీస్‌లో ఏదయితే ఓపెన్ కాస్ట్ మైనింగ్ జరుగుతున్నదో అది విధ్వంసాన్ని సృష్టిస్తోంది. లక్షల ఎకరాలు పోతున్నాయి. 12 అంగుళాల సర్ఫేస్ సాయిల్ తయారు కావాలంటే, వేయి సంవత్సరాలు పడుతుంది. ట్రిలియన్, మిలియన్ సంవత్సరాల పాటు డిపాజిట్ అయి ఉన్న బొగ్గును మనం అయిదారు సంవత్సరాల్లోనే తవ్వుకోవాలనే సిద్ధాంతం ఎక్కడా లేదు. అది మానవ జాతికి సంబంధించిన నిల్వలు. అంతేకాకుండా ఏ ప్రాంతంలో అయితే నిల్వలు తీస్తారో, ఆ ప్రాంతంలోనే వాటిని ఉపయోగించాలి. కాని ఇక్కడి ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ కోసం ఉపయోగించరు, ఇక్కడి అవసరాల కొరకు దాన్ని ఉపయోగించరు, ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల పది కిలో మీటర్ల రేడియస్‌లో చెరువులన్నీ, బావులన్నీ ఎండిపోతున్నాయి. రైతులు శాశ్వతంగా నిర్వాసితులవుతున్నారు. వారికి సరైన నష్టపరిహారం ఇవ్వడం లేదు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రిన్సిపుల్స్ అన్నింటిని మీరు తుంగలో తొక్కి కేవలం ప్రాఫిట్ ఓరియంటెడ్ దృక్పథంతో ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. కాని sustained exploitation చేయడం లేదు. మా తెలంగాణ విమోచన సమితితోపాటు అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రాంతంలో చాలా alarming situation ను ఎదుర్కొంటున్నాయి. ప్రజలు కూడా వద్దంటున్నారు. కాబట్టి ఈ విషయంలో గవర్నమెంట్ సీరియస్‌గా ఆలోచించి, ఓపెన్ కాస్ట్ మైనింగ్ విధానానికి స్వస్తి పలకాలి. ఇతర దేశాల్లో కూడా ఇప్పటికీ traditional mining చేస్తున్నారు. వారు ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేయడం లేదు పర్యావరణానికి దెబ్బ తగులుతుందని. కాబట్టి మీరు కూడా ఆ విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు విషయానికి వస్తే, కరీంనగర్, మెదక్, నల్గొండ జిల్లాల్లో థర్డ్ పార్టీతో సర్వే చేస్తే 582 మండలాల్లో 1371 గ్రామాల్లో 438 లక్షల ఇళ్లు సర్వే చేస్తే, 81 వేల ఇళ్లల్లో అక్రమాలు జరిగినట్లుగా తేల్చారు. ఈ జిల్లాల్లో ఎందుకు ఇలా జరిగిందో మీరు చెక్ చేయండి. రోశయ్యగారు ఇక్కడ ఉన్నారు. నేను ఒకటే చెపుతున్నాను. మీరు కష్టపడి లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తున్నారు. అందులో 50 శాతం కూడా మీరు ఎవరకయితే ఉద్దేశిస్తున్నారో ఆ లబ్దిదారులకు చేరడం లేదు. డౌన్ ది డ్రయిన్ పోతున్నది కరప్షన్ వల్ల. అంతా దుర్వినియోగం అవుతున్నది. దాన్ని మీరు చెక్ చేయండి. ఆ విధంగా చెక్ చేసినట్లయితే నిధులు అవసరం ఉన్న పథకాలకు ఎక్కువ డబ్బును మీరు అందించగల్గుతారు.

అదే విధంగా మీరు కూపన్ల ద్వారా పేద ప్రజలకు బియ్యం, కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. అది మంచి ఫలితాలనిచ్చింది. We appreciate it. అదే విధంగా కందిపప్పును కూడా సప్లయ్ చేయండి. వారికి కూడా రాష్ట్రవ్యాప్తంగా కూపన్స్ ఇచ్చి కందిపప్పు సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, రామరాజ్యం అన్నారు. చాలా సంతోషం. రామరాజ్యం రావలసిందే. కాని రాజుల పరిపాలనలో వచ్చే సమస్య ఏమిటంటే వందిమాగధులు ఎక్కువ అవుతారు. వీళ్ల గొడవల్లో రాజుకు అసలు విషయాలు సరిగా తెలియవు. అందుకే మన సభ్యులు పాలడగు వెంకట్రావుగారు చెప్పారు మంత్రులంతా అసలు వేషాల్లో గాని, మారు

వేషాల్లో గాని రాత్రి పొద్దుపోయిన తర్వాత తిరిగితే ప్రజాసమస్యలు తెలుస్తాయి, వాస్తవాలు తెలుస్తాయన్నారు. గాంధీ కోరిన రాజ్యం వచ్చింది కాబట్టి రాత్రి పన్నెండు తర్వాత మహిళా మంత్రులు కూడా గ్రామాల్లో తిరిగి ప్రజా సమస్యల గురించి తెలుసుకోవచ్చు. అయితే జాగ్రత్తగా చూసుకుని మహిళా మంత్రులు పోవాలి. మీరు కూడా పరిశీలించి రండి. ఏయే పథకాలు ఎట్లా అమలు అవుతున్నాయో తెలుస్తుంది. రామరాజ్యం అంటున్నారు, అంటే కొంపదీసి పాదుకలను ఇక్కడ పెట్టి పరిపాలన చేస్తే, పాపం అడవులకు పంపుతారామో! పాపం ఎందుకంటే ఆయన పాదయాత్ర చేస్తున్నప్పుడే జలయజ్ఞం గురించి తెలిసిందంట. ఇప్పుడు అడవులకు పంపిస్తే వేరే వాటి గురించి తెలుస్తుందేమో అని అక్కడకు పంపించి, ఇక్కడ వేరే కార్యక్రమాలు ఏవైనా చేస్తారేమో జాగ్రత్తగా ఉండమని చెపుతూ, అసలు విషయాలు తెలియడానికి మంత్రులు గ్రామాలకు పోవలసిందే, మీరు పోతారో, ఇంకెవరినైనా పంపుతారో, అధ్యయనం చేస్తే, ఈ సంక్షేమ పథకాల నిధులు సరైన పద్ధతుల్లో పోతున్నాయా లేదా అని తెలుస్తుంది. అప్పుడే అవసరమైన సవరణలు చేసుకోగల్గుతామని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : భట్రాజుల సామాజిక హక్కుల్ని కాపాడవలసిన మనం, వారిని నెగిటివ్ టర్మ్‌లో సంభోధించడం మంచిది కాదని తమరి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

SRI KAPIVAI DILIP KUMAR: I am withdrawing that word.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి): అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నికల తర్వాత, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రజా రంజకమైన బడ్జెట్ అని చెపుతున్నాను. మీ అందరికీ బాగా తెలుసు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ ప్రధానమంత్రిని మెజార్టీ పార్లమెంట్ సభ్యులు ఎన్నుకుంటారు. అదే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రిని మెజార్టీ శాసనసభ్యులు ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఆ రాష్ట్రానికి మాత్రమే దిశా నిర్దేశం చేస్తూ, రాష్ట్ర పరిపాలనను సాగించే అవకాశం ఉంటుంది. అయితే ఈనాటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రియతమ నాయకులు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారిని ఈ రాష్ట్ర శాసనసభ్యులు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న తర్వాత, మన రాష్ట్రానికే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా దిశా నిర్దేశం చేసే స్థాయికి ఎదిగారు. మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా చూపెడుతూ. అది మన రాష్ట్ర ప్రజానీకం యావత్తు గర్వించదగిన విషయం. ఆ విషయాన్ని కౌన్సిల్‌లోని ప్రతిపక్ష నాయకులు సభలో అంగీకరించకపోచ్చు కాని, బయట మాత్రం ముఖ్యమంత్రిగారి పరిపాలనను అభినందిస్తున్నారు. అప్పుడప్పుడు వాళ్ల పార్టీ అధ్యక్షుల మాటలకు భయపడి వ్యతిరేకించవచ్చునేమో కాని, మనస్సుల్లో మాత్రం వారు ఈ ముఖ్యమంత్రిని అభినందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు మాట్లాడిన దిలీప్ కుమార్ కూడా చాలా మంచి ముఖ్యమంత్రి అని చెప్పడం జరిగింది. వారికి అందుకు ధన్యవాదాలు.

మన రాష్ట్ర ఖ్యాతి ప్రపంచంలోని ఇతర దేశాలకు ఏ విధంగా పాకిందో ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. World Agriculture Forum ఆధ్వర్యంలో జరిగే సమావేశాలకు సాధారణంగా మన దేశ ప్రధాన మంత్రులనే ముఖ్య అతిథులుగా పిలిచే సాంప్రదాయం ఉంది. ఆ సంస్థలో దాదాపు 160 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. అయితే నాలుగు సంవత్సరాల క్రితం మన ప్రియతమ నాయకులు రాజశేఖర్‌రెడ్డిగారిని ముఖ్య అతిథిగా

అమెరికాలోని సెయింట్ లూయిస్‌కు పిలిచి, వారి చేత Key Note address ఇప్పించడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆ సదస్సులో పాల్గొన్న వివిధ దేశాల అధినేతలందరూ అభినందించిన విషయం మీ అందరికీ బాగా తెలుసు.

రైతుల సంక్షేమ ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా జలయజ్ఞం అనే కార్యక్రమాన్ని తీసుకుని వచ్చింది.

మ. 1.10

మీకందరికీ తెలుసు. 81 ప్రాజెక్టులు రూ. 1 కోటి 71 లక్షల కోట్లతో చేపట్టారు. మా అనంతపూర్ జిల్లాకు చెందిన హంద్రీ నీవా పథకం ద్వారా జలయజ్ఞం చేసి 3 లక్షల 576 ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించే పనులు జరిగాయి. గతంలో ఉన్న ప్రతిపక్ష ప్రభుత్వాలు ఈ హంద్రీ నీవా పథకానికి ఎన్నికలు వస్తే శిలాఫలకాలు వేసి ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయని ప్రభుత్వాలు, రాజశేఖర రెడ్డిగారు రూ. 6000 కోట్లు అనంతపూర్ జిల్లాలో చేపడుతుంటే దీనిద్వారా మా జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు గత నాలుగు సంవత్సరాల క్రితం అనంతపూర్ జిల్లా, హిందూపూర్, మడకసిర, పెనుగొండ, పుట్టపర్తి ప్రాంతాలకు వచ్చి జలయజ్ఞం ద్వారా సాగునీరు ఇస్తామని బహిరంగసభలో, సమావేశంలో ఆమాట చెబితే అందరూ నవ్వారు. ఇది ఎట్లా సాధ్యం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చెప్పిన విషయం ఇట్లాగే ఉంది, గతంలో కూడా ఇట్లాగే చెప్పిపోయారు అని ఆ బహిరంగ సమావేశంలో నవ్వారు. దాదాపు ఒకటిన్నర సంవత్సరం నుండి కాలువపనులు హంద్రీ నీవా పథకం ద్వారా ముమ్మరంగా అక్కడ జరుగుతున్నాయి. అక్కడకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆ కాలువ పనులు చూచి సంతోషపడుతున్నారు. అక్కడ కొన్ని వేల మంది బెంగుళూరు ప్రాంతానికి వలస వెళ్లారు. ఆ రోజు చాలామంది భూములు అమ్ముకోడానికి సిద్ధం అయ్యారు. బేరానికి పెట్టారు. ఈ కాలువపనులు చూచిన తరువాత భూమి అమ్మే పని అనంతపూర్ వాసులు నిలిపివేశారు. చాలా సంతోషంగా ఉంది. ఇది కాక మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పిన కృష్ణా ట్రిబ్యునల్‌లో ఆంక్షలు తొలగిన తరువాత అనంతపూర్ జిల్లాలో 6, 7 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా బడ్జెటులో రాయలసీమ 4 జిల్లాలు, తెలంగాణా ప్రాంతంలో దాదాపు 25 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని బడ్జెటులో ప్రతిపాదించారు. నిజంగా అనంతపూర్ జిల్లా ప్రజల తరఫున మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రిగారికి, రోశయ్యగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ట్రిబ్యునల్ ద్వారా నీళ్లు ఇవ్వడమే కాకుండా ఈ జిల్లాకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు దగ్గరలోని అనంతపూర్ భూభాగంలో 156 ఎకరాలు పరిశ్రమలు నెలకొల్పాలని ఇవ్వడం జరిగింది. అక్కడ అనేక పరిశ్రమలు స్థాపిస్తున్నారు. తద్వారా కొన్ని లక్షలమందికి ఉద్యోగావకాశాలు కలిగే వీలుంది. దీనితోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు ప్రతిరోజూ రూ. 3 కోట్ల 50 లక్షలు ఖర్చుచేసే కార్యక్రమాన్ని తీసుకుని రావడం జరిగింది. సహకార సేద్యం గురించి చాలామంది ప్రతిపక్ష నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు కానీ వినూత్నమైన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించకముందే అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదు. ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెబుతున్నారు. స్వచ్ఛందంగా రైతులు ముందుకు ఎవరయితే వస్తారో వారి గ్రామాలలో చేస్తామని చెబుతున్నారు. ఇది ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన సహకార సేద్యం. ఇది అభినందించదగిన విషయం. ఎన్ఆర్ఇజిపి ద్వారా బృహత్తర పథకం, అనేకమైన కార్యక్రమాలు తీసుకుని రావడం జరిగింది. కొద్దిమంది రైతుకూలీలకు ఇది బ్రహ్మాండమైన పథకంగా ఉంది. అయితే దీనిద్వారా రైతులకు ఇబ్బంది కలుగుతున్నది. రైతాంగం ప్రతిరోజూ రూ. 100 ఇచ్చి కూలీ చేయించుకునే పరిస్థితులలో లేరు. ఎందుకంటే రైతు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర రావడంలేదు. ఇది రాష్ట్రం చేతులలో లేదు కాబట్టి

ఇటువంటి సందర్భాలలో రైతాంగం తరపున తమద్వారా ప్రభుత్వాన్ని కోరేది పంట పెట్టడానికి ఎంతోమంది లేబర్ వస్తారు, వారందరికీ ఈ విధంగా ఇవ్వలేమని రైతాంగం అభ్యంతరం వ్యకం చేస్తున్నారు. అనంతపూర్ జిల్లాలో వేరుశనగ ప్రధానమైనది నాకు తెలిసి దీనికి రూ.5, 6 వేలు లేబర్‌కే ఖర్చువుతుంది. ఎన్ ఆర్ ఇ జి పి ద్వారా ఈ అవకాశం వేరుశెనగ పంట పండించే రైతులకు ఇచ్చి వారికి వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను. ఈ రోజు చెక్‌పోస్టులకు సంబంధించి కమర్షియల్ ట్యాక్సుల విషయం చెప్తాను. ఉదాహరణకు బెంగుళూరు మార్గంలో ఉన్న పొడిగొండ 9 చెక్‌పోస్టు దగ్గర రోజుకు రూ. 5 నుండి 10 లక్షల వరకు సిబ్బంది అక్రమంగా వసూలు చేసుకుంటూ, అఫీషియల్‌గా రోజుకు రూ. 50 వేలు, లేక రూ. 1 లక్ష కలక్షన్ చూపిస్తున్నారు. అందుకు నేను ప్రభుత్వాన్ని కోరేది దీనిపైన ఎక్స్‌పర్ట్స్ కమిటీని నియమించి ప్రభుత్వానికి రావలసిన నిధులు ఏవయితే దుర్వినియోగం అవుతున్నాయో వాటిని అరికట్టగలిగితే జలయజ్ఞం ద్వారా 81 మాత్రమే కాకుండా 160 ప్రాజెక్టులు కూడా చేయవచ్చు. అందువలన ప్రభుత్వం ఈ చెక్‌పోస్టులలో జరుగుతున్న ఎవేషన్‌ను సరిచేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి) : అధ్యక్షా, 2009-10 సంవత్సరానికి ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటుపైన మాట్లాడే అవకాశం కలిగించిన విషయంలో మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు 2009-10 సంవత్సరానికి వేసిన అంచనా వ్యయం చూస్తే రూ.1 లక్ష 3485 కోట్లుగా ఉంది. ఇందులో ప్రణాళికేతర వ్యయం రూ.63,301 కోట్లు కాగా ప్రణాళికా వ్యయం రూ.40,184 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. రెవిన్యూ లోటు చూస్తే రూ.16,160 కోట్లుగా మనకు అర్థం అవుతుంది. యావత్ ప్రపంచంలోనే ఆర్థికవ్యవస్థకు గ్రహణం పట్టిన ఈ సందర్భంలో ఇటువంటి పెద్దమొత్తం బడ్జెటులో ఈ విధంగా కేటాయింపులు జరపడం చూస్తుంటే ఇది సాహసోపేతమైనది భావిస్తున్నాను. కానీ 15 సార్లు బడ్జెటు ప్రవేశపెట్టి ఈ భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఇన్నిసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మన సభ్యులు శ్రీ రోశయ్యగారికి దక్కడం మనకందరికీ ముదావహమని భావిస్తున్నాను. వారు ప్రవేశపెట్టిన బడ్జెటు గానీ, అంచనావేసిన వ్యయం గానీ చూస్తే ఈ బడ్జెటులో ఉన్న ప్రణాళిక తుచ తప్పకుండా అమలుచేయగలిగిన సమర్థత ఉన్న ఆర్థిక శాఖమంత్రి రోషయ్యగారిని ప్రగాఢమైన విశ్వాసం ఉంది. అనుభవం పరిపాలనాదక్షతకు ఆయనను అభినందిస్తున్నాను. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలమ్యానిఫెస్టోలో చెప్పిన విషయాలన్నింటికీ మా ప్రియతమ రాజశేఖర రెడ్డిగారి ఆధ్వర్యంలో దేనికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలో, దానికి సముచితమైన ప్రాధాన్యత ఇచ్చి, విజ్ఞతతో తయారుచేసిన బడ్జెటు అని నేను భావిస్తున్నాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమై, పట్టాలు తప్పినదానిని తిరిగి పట్టాలమీదకు తెచ్చి ఎఫ్‌ఆర్‌బిఎం చట్టంద్వారా నిధులు సక్రమంగా వినియోగించడం, క్రమశిక్షణ పాటించడం ద్వారా ఈ ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను ప్రగతిపథంలో ముందుకు తీసుకుని పోతుందని భావిస్తున్నాను.

మ.1.20

మీకు తెలుసు, ఎఫ్‌ఆర్‌బిఎం చట్టాన్ని ఖచ్చితంగా మనం నిర్వహించినట్లయితే దాంట్లో కొన్ని వెసులుబాట్లు, కొన్ని ప్రయోజనాలు వున్నాయనే విషయం నేను చెప్పవలసిన అవసరం లేదు. కాని ఇప్పుడున్న పరిస్థితులలో ఈ ఆర్థిక మాంద్యం యావత్ భారతదేశాన్నే కాదు, ప్రపంచంలోని అగ్ర దేశాల ఆర్థిక వ్యవస్థను కూడా ఛిన్నాభిన్నం చేసింది. అందులో మన రాష్ట్రం కూడా భాగస్వామియై, అతలాకుతలమైన పరిస్థితికి వచ్చిన సందర్భంలో ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రకారం కొన్ని వెసులుబాట్లు చేయడం ద్వారా, కొన్ని పరిమితులును తగ్గించడం ద్వారా, కొంచం పెంచడం ద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ద్రవ్యలోటును 3.5 శాతం నుంచి 5 శాతానికి పెంచడం ద్వారా, సుమారు

రూ.7000 కోట్లు మార్కెట్‌లో అప్పులు తీసుకోవడం ద్వారా, కొంత వెసులుబాటు కల్పించడం జరిగింది. ఈ చట్టంలో కొన్ని మార్పులను తీసుకురావడం వల్ల దానికి కొంత సౌలభ్యం కల్పించింది.

ఇటువంటి పరిస్థితులలో అది కొంత ఊరట కల్పిస్తుందే తప్ప ఇది తుది పరిష్కారం కాదని తమకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఆర్టికల్ 280 ప్రకారం, 13వ ఆర్థిక సంఘం మన రాష్ట్రాన్ని జూలై 19, 20వ తేదీలలో సందర్శించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నేను వారిని కలిసి, మా పార్టీ ఆలోచనా సరళిని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ రాష్ట్రం అనేక సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. ఒక ప్రక్క జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, స్వయం సహాయక సంఘాలకు డబ్బు ఖర్చు పెడుతున్న తరుణంలో ఈ రాష్ట్రానికి కొన్ని ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన పన్నుల వాటాను పెంచాలని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఇందాక మిత్రులు చెప్పారు, అటవీ హక్కుల చట్టం గురించి. 12 లక్షల ఎకరాలను ఈ రాష్ట్రంలో పంపిణీ చేయాలనే ఆలోచనతో మా ప్రియతమ ముఖ్యమంత్రి గారు ముందుకు వెళుతూ, 3 లక్షల ఎకరాలను పంపిణీ చేయడం జరిగింది. చిరకాలంగా, దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆ మూగ జీవులకు ఈ రోజు కొంత ఊరట కలిగిందని చెప్పక తప్పదు. ఇన్ని లక్షల ఎకరాలను అభివృద్ధి చేసుకోడానికి వారికి డబ్బు కూడా కావాలనే ఉద్దేశ్యంతోనే 13వ ఆర్థిక సంఘానికి కేంద్రం నుంచి మరిన్ని నిధులనుకూడా కేటాయించాలని చెప్పడం జరిగింది.

అదే విధంగా జలయజ్ఞం కార్యక్రమం మా పార్టీకి కాని, మా ప్రభుత్వానికి కాని ఎప్పుడూ ఒక ప్రధానమైన అంశం . It is a very big programme to the Government. ఈనాడు 81 ప్రాజక్టుల నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 1.76 లక్షల కోట్లను వెచ్చించి సుమారు 21.75 లక్షల ఎకరాలను స్థిరీకరణ కోసమైతేనేమి, 1.38 కోట్ల ఎకరాలకు సాగునీరు కాని, త్రాగు నీరు కాని అందించాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. అటువంటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము కాబట్టి, అదే విధంగా నదుల అనుసంధానం ద్వారా అనేకమైన ప్రాజక్టుల నిర్మాణం చేస్తున్నాము కాబట్టి, ఆ ప్రాజక్టుల నిర్మాణానికి మీరు కూడా అధిక నిధులను ఇవ్వడం ద్వారా, ఈ పన్నులలో అధిక వాటాను ఇవ్వాలని మా పార్టీ తరపున వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రాజక్టుల నిర్మాణానికి సంబంధించి, 12 ప్రాజక్టుల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసాము, మరొక 13 ప్రాజక్టుల నిర్మాణం దరిదాపు పూర్తయ్యే పరిస్థితి వుంది.

ఇన్ని చక్కటి కార్యక్రమాలను చేస్తూ, అటు అభివృద్ధితోపాటుగా ఇటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యాన్నిస్తున్న ఈ ప్రభుత్వానికి కేంద్రం కూడా బాసటగా నిలిస్తేనే ఇవన్ని జరుగుతాయని మనవి చేస్తున్నాను. నదులను అనుసంధానం చేసి, ఇన్ని ప్రాజక్టులను చేస్తున్నాము. పోలవరం కాని, దుమ్ముగూడెం కాని, ప్రాణహిత చేవెళ్ల లాంటి బృహత్తర ప్రాజక్టులకు కేంద్రం నుంచి ప్రత్యేకమైన నిధులను తీసుకురావడానికి మా ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తున్నారు. దీనికి ప్రతిపక్షాలుగా మీ సహకారాన్ని కూడా మేము అర్ధిస్తున్నాము. మనమందరమూ కలిసికట్టుగా వెళితేనే ఈ రాష్ట్రం కాని, దేశం కాని బాగుపడుతుంది తప్ప, అభివృద్ధిని కుంటు పరిచే ఏ చర్యనూ ప్రజలు హర్షించరని మనవి చేస్తున్నాను.

రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే కార్యక్రమం ఈ రాష్ట్రంలో అమలు పరచబడుతున్న మరొక వినూత్నమైన కార్యక్రమం, వినూత్నమైన, విప్లవాత్మకమైన, ప్రజా రంజకమైన కార్యక్రమం . మీకు తెలుసు, మన దేశంలోనే

ఇటువంటి చక్కటి కార్యక్రమం మునుపు ఎన్నడూ లేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి గడచిన సంవత్సరం రూ.480 కోట్లు మాత్రమే కేటాయించగా, ఈ సంవత్సరం దానికి రూ.925 కోట్లను ఖర్చు చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో సుమారుగా రూ.2.10 కోట్ల తెల్ల రేషన్ కార్డులు వున్న పేద, బడుగు బలహీన వర్గాల వారికందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించడం జరుగుతోంది. ఈ రాష్ట్రంలో వున్న పేదలు కాని, బడుగు, బలహీన వర్గాల వారు కాని, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారు కాని, బలహీన వర్గాల వారు కాని, మైనారిటీలు కాని, ఫిజికల్లీ హాండికాప్డ్ కాని, వారందరికీ కూడా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ద్వారా కాని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వడం ద్వారా కాని, రూ.1982 కోట్లను ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వం ఈ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీకు తెలియజేస్తున్నాను.

ఇక మౌలిక సదుపాయాలకు సంబంధించి, ఏప్రిల్ 1 వరకూ ఈ రాష్ట్రం 12,447 మెగా యూనిట్ల విద్యుదుత్పత్తిని చేస్తూ వుంటే, రాబోయే 5 సంవత్సరాలలో మరొక 11000 మె.యూ. తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వున్న మహిళలకు సాధికారతను కల్పించేందుకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మనం మరింత ఊతమివ్వడం ద్వారా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అందరు మంత్రులకూ సహకరించడం ద్వారా రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చేయగలమని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లి) : అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి గారు 15వ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. 26 పేజీల ప్రసంగాన్ని సుమారు అర్ధగంట సేపు చక్కగా చదివి వినిపించారు. ప్లాన్, నాన్‌ప్లాన్ కలిపి మొత్తం రూ.1,03,527 కోట్ల బడ్జెట్‌ను చూపించడం జరిగింది. దాని ప్రక్కనే రూ.1,10,092 కోట్ల అప్పులను కూడా చూపించడం జరిగింది.

అధ్యక్షా, ఏది ఏమైనా ఆర్థిక మంత్రి గారిని అందరూ పొగుడుతున్నారు. నేనైతే బాధపడుతున్నాను. ఎందుకంటే అతి క్లిష్టమైన పరిస్థితులలో ఎప్పుడూ లేని విధంగా ఆర్థిక మాంద్యం వున్న ఈ పరిస్థితులలో పాపం వారు ఏ విధంగా ఆలోచించి, కష్టపడి ఈ బడ్జెట్‌ను ప్రిపేర్ చేసారో తెలియదు కాని, ఈ బడ్జెటు మటుకు పేద ప్రజలకు వ్యతిరేకంగా వుంది. కేవలం వైట్ కాలర్ వారికి, క్యాపిటలిస్టులకు, పెట్టుబడీదారులకు, వ్యాపారస్తులకు, భూస్వాములకు, ధనవంతులకు అనుకూలంగా వుంది కాని పేద ప్రజలకు, వ్యవసాయదారులకు, విద్యార్థులకు కార్మికులకు ఇది ఏ మాత్రమూ ఉపయోగకరంగా లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌లో 40 శాతం ప్లాన్ క్రింద, 60 శాతం నాన్ ప్లాన్ క్రింద కేటాయించారు. అంటే ఒకసారి ఆలోచిస్తే 40 శాతంగా వున్న ప్లాన్ నిధులను చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాల్సి వుంది. ఆ నిధులే గ్రామాలలో వున్న అర్హులైన వారికి వెళతాయి. అందులో ప్రతి సారీ కొంత కోత వుంటుంది. కొంత ఖర్చు పెట్టకుండా వుంటారు. మా ప్రతిపక్ష నాయకులు చాలా క్లియర్‌గా వివరించారు. గతంలో ఏ విధంగా తగ్గించారు, ఏ విధంగా ఖర్చు పెట్టకుండా వున్నారో చెప్పారు. ఆ విధంగా వుండే నిధులు దాదాపుగా 15 శాతం వుంటాయి. రూ.40000 కోట్లలో సుమారు 15 శాతం వుంటుంది. ఇక బాగాఎక్కువగా వీరు కేటాయించిందేమిటంటే, 60 శాతం నిధులను వీరు చాలా గొప్పగా చెప్పుకునే నీటి పారుదల ప్రాజక్టులకు, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలకు కేటాయించుకున్నారు. ప్లాన్ క్రింద కేటాయించిన 40 శాతం నిధులలో సుమారు 20, 22 శాతం మాత్రమే ప్రజలకు చేరుతుంది.

మ.1.30

ఈ 25 శాతం రూ.1.3 వేల కోట్లు బడ్జెట్‌లో పెడితే ప్రజలకు గ్రామాల అభివృద్ధికి చారానా శాతం అంటే 25 శాతం పోతుంది. అంటే చారానా ముర్గీకో బారానా మసాలా అన్నట్లు ఇంత కోడి పిల్ల ఉంటుంది, దానికి ముప్పావలా మసాలా పెడతారా? ఏమి లాభం? మసాలా ఎక్కువ అయితే విరోచనాలు వస్తాయి. బాధ పడతారు. ముందే ఆర్థిక సంక్షోభం, ఈ బడ్జెట్‌లో స్వయంగా నేను రెండు విషయాలు తమ దృష్టికి తేదలచాను. ముఖ్యంగా వ్యవసాయం. వ్యవసాయానికి ఏ మాత్రం మద్దతు ధర ఇస్తున్నారు, ధరల స్థిరీకరణకు ఏ విధమైన చర్యలు తీసు కుంటున్నారు? ఈ రోజు ధరలు చూస్తే, 200, 300 శాతం వరకూ పెరిగాయి. గతంలో కందిపప్పు రూ.22 లకు కేజీ ఉండింది. ఇప్పుడు రూ.92కి చేరుకుంది. అంటే 300 శాతం పెరిగింది. ఇలా అయితే పేద ప్రజలు ఏ విధంగా బ్రతకాలి? ఒక వైపు అప్పు చేస్తున్నారు. కనీసం అప్పు చేసి పప్పుకూడు తినలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

ఆరోగ్యశ్రీ పథకం పెట్టాలని కలలో వచ్చిందని అన్నారు. 'కుయ్, కుయ్, కుయ్, కుయ్' అంటూ 108 వస్తుంది. నేను ఒప్పుకుంటాను. ఫోన్ చేయగానే వస్తుంది. కానీ ఏమి లాభం? ఆరోగ్యం అనేది గ్రామాల్లో, మండ లాల్లో, రాష్ట్రంలో చూసినట్లయితే తెలుస్తుంది. పిహెచ్‌సిలలో చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో, మండల ఆసుపత్రులలో, స్టాఫ్ లేదు. డాక్టర్లు లేరు, నర్సులు లేరు. నిధులు లేవు. ఈ రోజు కావలసిన డాక్టర్స్‌ని అపా యింట్ చేయడం లేదు. ఈ రోజు రాష్ట్రంలో ఫిజయోథెరపి, డెంటల్ డాక్టర్స్ లేరని మనవిచేస్తున్నాను. ఒక లక్ష రూపాయలతో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించుకొని ఏమి లాభం? అంతా నిర్వీర్యం చేశారు. ఎక్కడకు వెళ్లినా కార్పొ రేట్ ఆసుపత్రులలో డబ్బున్న వాడికే, పెట్టుబడిదారుడికే లాభం, పేద వారికి ఏమీ జరగడం లేదు.

(అంతరాయం)

అసలు వైద్యం కావలసింది పేద ప్రజలకు. గ్రామాలలో, మండలాల్లో వైద్యం కావాలి. ఈనాడు ఆరోగ్యశ్రీ పథకంలో 930 జబ్బులకు సంబంధించి వైద్యం చేస్తున్నారంటే, అందులో పేద వారికి వచ్చే జబ్బులు ఏమీ లేవు. ఆదిలాబాద్‌లో డయేరియా, మలేరియా మొదలగు రకరకాల విష వ్యాధుల వల్ల చాలా మంది మరణిస్తున్నారు. ఏమి లాభం, అక్కడ వైద్యం అందడం లేదు. ఈ ఆరోగ్యశ్రీ పథకం కేవలం ఉన్న వారికే, కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరు తుంది, పేద వారికి కాదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: ఆరోగ్యశ్రీ పథకం వద్దని అంటున్నారా?

శ్రీ పి. యాదగిరి : పిహెచ్‌సిలను బలోపేతం చేయండి. నిర్వీర్యం చేయవద్దు. ప్రజలు నేను పోను సర్కారీ దవాఖానకుఅని అంటున్నారు. అలా కాకుండా చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మందులు, నిధులు ఇవ్వమంటున్నాను. అందరికి మంచి ఆరోగ్యం ఇవ్వాలనేది నా అభిప్రాయం.

వ్యవసాయానికి గిట్టుబాటు ధర లేదు. డా. స్వామినాథన్ సిఫారసులు అందచేశారు. ఇంతవరకూ గిట్టుబాటు ధరలు లేవు. కౌన్సిల్, అసెంబ్లీ నుండి రెజల్యూషన్ పాస్ చేశారు. రూ.1,000 వరకి గిట్టుబాటు ధర

ఇస్తామన్నారు. మిగతా 13 పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామన్నారు. ఇంతవరకూ ఇవ్వలేదు. ఈ వరికి సంబంధించి అఖిలపక్ష సంఘాల తరఫున పోరాటం చేశాము. కేసులు కూడా పెట్టారు. ఇప్పటికి రూ.930 ఇస్తున్నారు. అసలు రూ.1,000 ఇస్తామని అష్యూరెన్స్ ఇచ్చారు. ఇంతవరకూ ఏమీ లేదు. ఈ విధంగా ఈనాడు రైతులను బాధపెడుతున్నారు.

చివరగా విద్య, ఇది చాలా ముఖ్యమైనది. విద్యకి సంబంధించి ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్నారు. సాంఘిక సంక్షేమానికి ఎంత కేటాయించారు? హాస్టల్స్‌లో చూస్తే తెలుస్తుంది, పిల్లలకు తినడానికి తిండి లేదు. పప్పుచారు లేదు. కోడిగుడ్డు రెండు, మూడు రోజులకు ఒకసారి ఇస్తామన్నారు. అది కూడా లేదు. పౌష్టికాహారం లేదు. సాంఘిక సంక్షేమం ఎలా చేస్తారు? ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉంటే, ఏదో పొగడాలని వారు పొగిడారు. ముఖ్యమంత్రిగారు ఉంటే పొగడతారా? మదనపల్లిలో ఒక పాఠశాలలో 25 మంది టీచర్స్ ఉన్నారని అంటే నాకు ఆశ్చర్యమైంది. స్వయంగా ఈ ముఖ్యమంత్రిగారి జిల్లాలో చూస్తే తెలుస్తుంది....

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః వారిని వెళ్లి చూసి రమ్మనమనండి....

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి ః అలా ఉంటే హర్షిస్తాను.

శ్రీ కె. రోశయ్యః చాలా ఫ్లూయంట్‌గా మాట్లాడుతున్నారు, నిజమే. నేను వారిని అప్రిషియేట్ చేస్తాను. కాకపోతే సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. ధాన్యానికి రూ.1,000 మద్దతు ధర ఇప్పించలేకపోయారని అన్నారు. వారి పార్టీ 9 సంవత్సరాల కాలం పదవిలో ఉన్నప్పుడు దాన్యం ధర ఇప్పించలేకపోయారే?

శ్రీ పి. యాదగిరిః వెనకకు పోకండి.

(అంతరాయం)

మేము ఇప్పించలేదు. ఓడిపోయాము. వారు అధికారంలోకి వచ్చారు. చేయమంటున్నాను.

శ్రీ కె. రోశయ్యః రెండు నిమిషాలు వారు ఆగితే రెస్ట్ కూడా తీసుకున్నట్లు అవుతుంది. వెనుకకు వద్దుఅని వారన్నారు. ప్రతి మనిషిలో ఫ్రంట్, బ్యాంక్ లేకుండా ఎలా ఉంటుంది? వదిలేద్దాము. ఒక చిన్న ఇన్సిడెంట్ నాకు జ్ఞాపకం ఉంది. బాగా కేకలు పెడుతున్న రోజులవి, ధాన్యం ధర లేదన్నప్పుడు ఆ రోజులలో పీఠాపురం నుండి సామాన్య రైతు ఒకరు వచ్చారు. వారి అబ్బాయి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నారనీ, కలవడానికి వచ్చానంటే, కూర్చొమన్నాను. పెద్ద వారు కూర్చోమన్నాను. మిమ్మలను టి.విలో చూస్తూ ఉంటాను, ఈ ఊళ్లో మా అబ్బాయి ఉంటే వచ్చాను కాబట్టి ఇక్కడ మీరు ఉంటారని తెలిసి వచ్చానని వారన్నారు. చాలా సంతోషం, ఏమైనా ఉంటే చెప్పమని అన్నాను. నేను చెప్పడానికి రాలేదు. కానీ తమరిని అడగాడానికి వచ్చానని అన్నారు. ఏమిటో అడగండిని నేను అంటే, చంద్రబాబునాయుడు, టి.వి. రాఘవులు అంటే టి.వి. రాఘవులు కాదు, బి.వి. రాఘవులు అన్నాను. ఏదో ఒక రాఘవులండీ, వీరిద్దరూ క్వింటాల్ వెయ్యి, క్వింటాల్ వెయ్యి అంటున్నారు నాకు అర్థం కావడం లేదు, నేను

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నుండి వస్తున్నాను. నిన్నటి రోజున 75 కేజీల బస్తాకి రూ.1,100 అమ్ముకున్నానని చెప్పారు. క్వింటాల్ ఎక్కువ, 75 కేజీలు ఎక్కువఅనేది నాకు తెలియదని వారన్నారు. కాబట్టి తమ ద్వారా వారికి నేను తెలిపేదేమంటే కొంచెం నెమ్మది, స్పీడ్ వద్దని చెప్పండి. బహుశా వారికి గుర్తు ఉందో లేదో, ఎవరయినా హిస్టారియన్స్‌ని ఎం.వి. రావుగారినయినా అడిగి తెలుసుకోమనండి. వారంటే అందరికి గౌరవం. వెనక సంగతి ఎందుకని అన్నారు. అది అనడం లేదు. గతంలో ధాన్యానికి మద్ధతు ధర ఖరీదు చేయడానికి దిక్కులేకుండా పోయిన రోజులున్నాయి. ఈ రోజు ధాన్యానికి మద్ధతు ధరకన్నా అధిక ధరలు ఇచ్చి బజార్లో ఖరీదు చేస్తున్నారు. రూ.939 ప్యాడికి మద్ధతు ధర దానికి మించి వస్తుంది. మొక్కజొన్న మద్ధతుధరకన్నా మించి వస్తుంది. పత్తి మద్ధతుధరకన్నా మించి వస్తుంది. మిర్చి మద్ధతు ధరకన్నా చాలా హెచ్చుగా వస్తుంది. మిగిలిన అనేక ఉత్పత్తులకు మద్ధతుధర లేకున్నా కూడా ధరలు బాగా ఉన్నాయి. ఇంకా పెంచాలని డిమాండ్, రూ.930కి, రూ.1,000కి తేడా ఉంది. వారు అధికారంలోకి వస్తే రూ.1,000 చేద్దామనుకున్నారు. జనం అంతా చాలు, మేము రూ.930తో ఉంటాము, మీరు అక్కడే ఉండండిఅని వారిని అన్నారు. దేశం మొత్తం మీద, రాష్ట్రాలవారి పరిస్థితిని చూసి మద్ధతు ధర పెంచారు. మద్ధతుధర వెనుకటి రోజుల్లో 1966-67 సంవత్సరానికి రివిషన్ వస్తే 45 పైసలు, 80 పైసలు ఉండేది. ఒక్క రూపాయి వస్తే బాగా వచ్చినట్లు అనేవారు.

ము.1.40

అధ్యక్షా, ఇటీవల కాలంలో ప్రతి రెవిజిన్‌కు క్వింటాలుకు రూ. 40 లు, రూ.50 లు, రూ.100లు కూడా వస్తుంది. మద్దతు ధరలు నిర్ణయించేది కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్వయంప్రతిపత్తి గల ధరల స్థిరీకరణ కమీషన్. వారు చేసే సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలను ప్రకటించడం జరుగుతోంది. ఈ సారి ధరల స్థిరీకరణ కమీషన్‌కు ఛైర్మన్‌గా మన రాష్ట్రం నుండి చదువుకున్న యువకులు నియమింపబడ్డారు కాబట్టి మంచి రోజు కోసం ఎదురు చూద్దాం. Let us hope for a better day. మద్దతు ధరను సాధించేందుకు అందరం ప్రయత్నం చేస్తున్నాం. అందరూ కోరుతున్న ప్రకారం వరికి మద్దతు ధర ప్రకటించకపోయినా, మద్దతు ధరకు మించిన సముచితమైన ధర రైతుకు ఈ రోజు లభ్యమవుతోంది.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. వారు గతంలో కూడా ఈ కథ చెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే, పెళ్ళి జరిగినప్పుడు తాళి కడితేనే భార్యా భర్తలవుతారు. పెళ్ళి కాకపోయినా కలసి ఉంటే వారిద్దరిని భార్యాభర్తలుగా సంఘం గుర్తించదు. ఇది చాలా కష్టం.

(నవ్వులు)

ఎవరో వరికి క్వింటాలుకు రూ.1000లు, రూ.1100లు ఇస్తున్నారంటే అది లెక్కలోకి రాదు. అధికారికంగా మద్దతు ధర రూ.1000లు ప్రకటించాలనేదే నా కోరిక, నా ఉద్యమంలో భాగం. ఇకపోతే, ధరల స్థిరీకరణకు ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈ మధ్యనే ఎం.ఎస్.స్వామినాథన్ గారు ఈ సంవత్సరం వర్షా భావ పరిస్థితుల దృష్ట్యా పంట దిగుబడులు 15 నుండి 20 శాతం వరకు తగ్గవచ్చని ఒక ఆర్టికల్ ద్వారా తెలియచేశారు. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాల్సిందా కోరుతున్నాను. అదనంగా నిధులు ఎంత కేటాయించారో కూడా చెప్పాలి ఇంతకు ముందు గౌ. మంత్రి రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 274.7 మి.మి వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 147.2 మి.మి వర్షంపాతం మాత్రమే నమోదయిందని తెలియచేశారు. దీనిని బట్టి ఇప్పటి వరకు

గతంతో పోల్చుకుంటే 49 శాతం వర్షపాతం తగ్గింది. ఈ రోజున ఉన్నటువంటి  వర్షాభావ పరిస్థితిని చూస్తే, వర్షంలో కూడా కోత జరిగింది.  వరుణ దేవుడు కూడా వర్షంలో కోత విధించాడు. రోశయ్య గారు బడ్జెట్‌లో కోతలు, వాతలు పెడుతున్నారు. అందువల్ల 'ఊపర్ షెర్వాని అందర్ పరెషాని' అన్నట్లు ఈ బడ్జెట్ ఉంది.

(నవ్వులు)

షెర్వాని పైకి చూడటానికి చాలా బ్రహ్మాండంగా ఉంటుంది. లోపల చూస్తే అన్నీ బొక్కలే. మాంసం ఉండదు. జబ్బులు, మోతలు, వాతలతో రాష్ట్ర ప్రజలందరూ బాధ పడుతున్నారు.

విద్యా విషయానికి వస్తే, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉండే పిల్లలు సరైన తిండి లేక చాలా బాధ పడుతున్నారు. పిల్లలకు బట్టలు లేవు.  పప్పు లేదు. గుడ్డు లేదు. ఏమీ లేదు. ఇకపోతే, రాష్ట్రంలో 6500 సక్సెస్ స్కూళ్లను  ప్రారంభించారు. కడప కార్పోరేషన్ పరిధిలో 6 సక్సెస్ స్కూళ్ల ప్రారంభిస్తే వాటిల్లో ఒక్క తెలుగు పండిట్ కాని, హిందీ పండిట్ కాని, పీటీ టీచర్ కాని లేరు. అలాగే, అక్కడున్న మున్సిపల్ హైస్కూల్లో 950 మంది విద్యార్థులుంటే ఒక్క లెక్కల మాస్టర్ కూడా లేని పరిస్థితి ఉంది.  వేరే, ఎక్కడైనా 80, 90 మంది ఉపాధ్యాయులను నియమించారంటే సంతోషిస్తాను కాని ఈ వ్యత్యాసం ఏమిటి అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. స్వయంగా ముఖ్యమంత్రి గారి జిల్లాలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే, మిగతా జిల్లాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.  ఇదేమి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ఇదేమి వ్యవస్థ అని ప్రశ్నిస్తున్నాను.

(ట్రెజరీ బెంచస్ నుండి అంతరాయం)

సక్సెస్ స్కూల్స్ ఫెయిల్యూర్ అయిపోయాయి.

(ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు)

మరొక ముఖ్య అంశం, పాలక పార్టీ గొప్పగా చెప్పుకునే ఇందిరమ్మ ఇళ్ల విషయానికి వస్తే, వారికి ఎవరో కలలోకి వచ్చి చెపితే ఆరోగ్యశ్రీని, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని చెపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఏమైంది అధ్యక్షా?  మూడు దఫాలుగా 60 నుండి 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు.  మొదటి ఫేజ్‌లో 20 లక్షలు, రెండవ ఫేజ్‌లో 20 లక్షలు, మూడవ ఫేజ్‌లో మరో 20 లక్షలు ఈ విధంగా 60 నుండి 80 లక్షల వరకు ఇళ్లు కట్టిస్తామని చెప్పినప్పటికినీ, ఇప్పటి వరకు 20 లక్షల ఇళ్లు కూడా కట్టించలేకపోయారు.

(ట్రెజరీ బెంచస్ నుండి అంతరాయం)

ఏమైనా అదనంగా నిధులు ఈ పథకానికి బడ్జెట్‌లో కేటాయించారంటే అదీ లేదు. అదనంగా కేటాయించకపోగా రూ.4000 కోట్లు గత బడ్జెట్ కంటె కోత పెట్టారు.  పరిస్థితి ఇలా ఉంటే, ఇందిరమ్మ ఇళ్లకు డబ్బు  ఎక్కడ నుండి తీసుకువచ్చి  కడతారు? అసలే రోశయ్య గారు ముందుగానే పరేషాన్‌లో ఉన్నారు. ఎంతసేపు కేంద్రం మీద ఆధారపడటమో, భూములు అమ్మడం ద్వారానో లేక ఎవరో ఇస్తారని ఎదురు చూడడమో జరుగుతోంది.  అదే విధంగా రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ కూడా ఉంది. ఆ లోటు బడ్జెట్‌ను ఎలా పూరిస్తారో చెప్పలేదు. పరిస్థితి చాలా

కష్టంగా ఉంది కాబట్టి ప్రభుత్వాన్ని ఏ విధంగా నడుపుతారో, ఏ విధంగా పరిపాలిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఈ సంవత్సరమే ఇలా ఉంటే ఆర్థిక మాంద్యం దృష్ట్యా వచ్చే ఆర్థిక సంవత్సరం ఇంకా క్లిష్టతరంగా ఉండే పరిస్థితి కనబడుతుంది కాబట్టి ఆర్థిక శాఖ మంత్రి గారికి పరేషాన్ కలుగచేస్తుంది. ఇది లక్ష కోట్ల బడ్జెట్ అయినా "ఖేల్ ఖతం పైసా అజం" అన్న సామెతగా తయారువుతోంది. మనం ఎంత సేపు చర్చించుకున్నా, ఈ సమావేశాలు పూర్తయిన తరువాత అందరూ దీని గురించి మర్చిపోతారు. పరిపాలన సంబంధమైన అంశాలలో ఎంత దుబారా అవుతుందో ఎవరూ చూడడం లేదు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎంత అవినీతి జరుగుతుంది?

(ట్రెజరీ బెంచస్ నుండి అంతరాయం)

ఉదాహరణకు మా జిల్లాలోని ఒక్క ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలోనే రూ.350 కోట్ల రూపాయలు అక్రమాలు జరిగాయని ప్రాజెక్టు నివేదికలు, హైకోర్టు నివేదిక, లోకాయుక్త నివేదిక చూస్తే తెలుస్తోంది. ఇంత అవినీతా అధ్యక్షా. ప్రభుత్వం జలయజ్ఞానికి కేటాయించింది రూ.17800 కోట్లు మాత్రమే. దీనిలో మరల అవినీతి. కంట్రాక్టర్ల కోసం, ధనవంతుల కోసం, వారికి కావలసిన వారి కోసం చేస్తుంది ఈ ప్రభుత్వం. అదే పేదవాళ్లకు కావలసిన ఇందిరమ్మ ఇళ్లకు వచ్చే సరికి రూ. 4 వేల కోట్లు బడ్జెట్‌లో కోత పెట్టారు. బడ్జెట్ ఈ విధంగా ఉంది కాబట్టి ఇది ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ కాదని, పేదలకు వ్యతిరేక బడ్జెట్ అని పదే పదే మనవి చేస్తూ నా గురువు గారికి కూడా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 1984 వ సంవత్సరంలో ఎం.ఎల్.సీ గా ఉన్నప్పుడు సమావేశాలు జరిగే రోజుల్లో ప్రతిరోజు సభకు తప్పకుండా హాజరు కావాలని, సభ్యులు మాట్లాడేవన్నీ వినాలి, రాసుకోవాలని పాఠాలు చెప్పేవారు. వారికి జ్ఞాపకం ఉందో లేదో కాని వారు మా గురువు గారే. రోశయ్య గారు భవిష్యతులో చాలా కష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది కాబట్టి ప్రభుత్వాన్ని సక్రమంగా నడపలేరు. రోజు, రోజుకు చాలా విపరీతమైన పరిణామాలు సంభవిస్తున్నాయి. బడ్జెట్‌పై చర్చించడానికి నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు తమకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటూ ఇంతటితో ముగిస్తున్నాను.

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 A.M. on Monday, the 3rd August, 2009.

(Then the House adjourned at 1.48 P.M. to meet again at 10.00 A.M. on Monday the 3rd August 2009)